# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 30 మే 2024 | సంపుటి: 17 | సంచిక: 78 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:43 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కవితపై ఈడి ఛార్జిషీట్‌ను పరిగణించిన కోర్టు

**చార్జిషీట్ నిందితులంతా 3న కోర్టుకు హాజరు కావాల్సిందే**



న్యూఢిల్లీ,మే29: ఎక్సైజ్ పాలసీతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు కీలక నిర్ణయం మిగతా 2లో..

## మరోమారు రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్

**చంపేస్తామంటూ వరుస ఫోన్ బెదిరింపులు**

**ఫోన్‌కాల్స్‌పై మరోమారు పోలీసులకు ఫిర్యాదు**



హైదరాబాద్,మే29: తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ కు మరోసారి టెర్రరిస్టుల నుంచి బెదిరింపులు వచ్చాయి. పాకిస్తాన్ నెంబర్ల నుంచి పదేపదే మిగతా 2లో..

## బిజెపిని ఓడించేందుకే కాంగ్రెస్‌తో పొత్తు

**మోడీ కొనసాగితే రష్యాలో పుతిన్‌లాగే నియంతృత్వం**

**ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయం**

**మీడియా ఇంటర్వ్యూలో కేజ్రీవాల్ వ్యాఖ్యలు**



న్యూఢిల్లీమే29: ఈ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. అందుకే కాంగ్రెస్‌తో జతకట్టామని, ఇది శాశ్వతం కాదని స్పష్టంచేశారు. ప్రస్తుతం దేశంలో నియంత పాలన, గుండాగిరి నడుస్తుంది.. మిగతా 12లో..





## దశాబ్ది ఉత్సవాలపై ముమ్మర కసరత్తు

**తెలంగాణ గీతం, రాజముద్రపై చర్చలు**

**సిఎం రేవంత్ నివాసంలో భట్టి తదితరుల సమాలోచన**

హైదరాబాద్,మే29: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు దగ్గర పడుతున్న వేళ ఉత్సవాల నిర్వహణపై ప్రభుత్వం ఏర్పాట్లు ముమ్మరం చేసింది. అలాగే ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా సోనియాను సిఎం రేవంత్ ఆహ్వానించారు. మరోవైపు ముద్రను మార్చాలన్న నిర్ణయంతో పాటు, జజాతీయ గీతం కూడా రూపుదిద్దు కుంటోంది. ఈ క్రమంలో పనులు వేగవంతం చేశారు. తెలంగాణ గీతం, రాజముద్ర ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలో.. ముఖ్యమంత్రి నివాసానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. తెలంగాణా గీతం, తెలంగాణ లోగో ఎంపికపై వారిద్దరూ చర్చించారు. . మరోవైపు.. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన తుది దశకు చేరుకుంది. ఈ క్రమంలో.. గీతం రూపకల్పనపై కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణితో ఉపముఖ్యమంత్రి మిగతా 2లో..

## ప్లాస్టిక్ రహిత జోన్‌గా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్

**ప్లాస్టిక్‌ఫ్రీ జోన్‌గా మార్చేందుకు కార్యాచరణ**

**అధికారులతో సీమక్షలో సిఎస్ శాంతికుమారి ఆదేశాలు**

హైదరాబాద్,మే29: జూలై నెలాఖరులోగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ను పూర్తిగా ప్లాస్టిక్ రహిత జోన్‌గా మార్చేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ను ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై బుదవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో అటవీ, పంచాయతీ రాజ్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సీఎస్ సమావేశమై చర్చించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై నిషేధం అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. కాగితపు సంచులు, గుడ్డ/జనపనార సంచులు, విస్తరాకులు మొదలైన పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నివారించేలా చర్యలు మిగతా 2లో..



## 31న కామారెడ్డి వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక

**ఈసీ ఆదేశాలతో ప్రత్యేక సమావేశం**

కామారెడ్డి,మే29: కామారెడ్డి మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ ఎన్నికన

## సుమారు 1200 మంది ఫోన్లుట్యాప్

**ప్రధానంగా ప్రతిపక్ష నేతలపైనే దృష్టి**

**నేతుల, జడ్జిలు, స్థిరాస్థి వ్యాపారుల ఫోన్లట్యాప్**

**వాంగ్మూలంలో పేర్కొన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు**



హైదరాబాద్,మే29: సుమారు 1200 మంది ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు అంగీకరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ఆయన వాంగ్మూలంలో పేర్కొన్న కీలక విషయాలు బయటకు వచ్చాయి. ప్రధానంగా ప్రతిపక్ష నేతలపై నిఘా పెట్టామని, వారికి వెళ్లే డబ్బును అడ్డగించి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నేతలు, జడ్జిలు, స్థిరాస్తి వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు అంగీకరించారు. కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్ సాఫ్ట్‌వేర్ సాయంతో ట్యాపింగ్‌కు మిగతా 12లో..

## తిరిగి జైలుకే..

**కేజ్రీవాల్‌కు సుప్రీంలో చుక్కెదురు**

**మధ్యంతర బెయిల్ పొడిగింపునకు నో**

**2న యధావిధిగా లొంగిపోవాలని ఆదేశం**

న్యూఢిల్లీ,ఢిల్లీ,మే29: ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు నుంచి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని పిటిషన్ దాఖలు చేయగా దానిని కోర్టు తిరస్కరించింది. కేజ్రీవాల్ దరఖాస్తును స్వీకరించేందుకు కోర్టు రిజిస్ట్రీ నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లే స్వేచ్ఛ కేజ్రీవాల్‌కు ఇచ్చింది. కేజ్రీవాల్ దరఖాస్తు విచారణకు మిగతా 12లో..

## జూన్1న తెలంగాణ ఉద్యమ కవాతు

**గన్‌పార్క్ నుంచి అమరవీరుల స్థూపంవరకు ర్యాలీ**

**బీఆర్ఎస్ నేత కర్నె ప్రభాకర్ వెల్లడి**

**తెలంగాణ చిహ్నాల మార్పుతగదన్న దాసోజు**



హైదరాబాద్,మే29: తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన కవాతు గుర్తుకు వచ్చేలా ర్యాలీ జరుపుతామని బీఆర్ఎస్ నేత కర్నె ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ర్యాలీ జూన్ 1వ తేదీన సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ పబ్లిక్ మిగతా స్టేట్ రౌండప్ లో

## సరిహద్దు వెంబడి చైనా కుటిలయత్నాలు

**పుట్టగొడుగుల్లా వెలిసిన సైనిక గ్రామాలు!**



అక్సాయ్ చిన్,మే29: డ్రాగన్ కంట్రీ కంత్రి పనులకు అడ్డుకట్ట పడటంలేదు. ఎప్పుడూ ఏదో ఒక రూపంలో ప్రపంచవ్యాప్తంగా ఆందోళన క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే ప్రపంచంలోని అనేక దేశాలు చైనాపై గూఢచర్యం, హ్యాకింగ్ ఆరోపణలు చేస్తూనే ఉన్నాయి. మరోవైపు అరుణాచల్‌పై అడపాదడపా వాతం పట్టుకుని, మూర్ఛరోగిలా గిలాగిలా కొట్టుకోవడం చైనాకు అలవాటే పోయింది. నైన్టీన్ ఫిఫ్టీస్ తర్వాత హిందీ–చీనీ భాయీభాయీ అంటూ చాచానెహ్రూ ఇచ్చిన నినాదం.. ఆ తర్వాత వన్‌సైడ్ లవ్వుగా మిగిలిపోయింది. రెండు దేశాల మధ్య 3500 కిలోమీటర్ల సరిహద్దు వివాదం కారణంగా 1962లో చైనాతో నేరుగా యుద్ధమే మిగతా 2లో..

## ఫోన్‌ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ

**కేసీఆర్ నీచరాజకీయాలకు పరాకాష్ట**

**వెంటనే రేవంత్ చర్యలకు ఉపక్రమించాలి**

**బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్**



హైదరాబాద్,మే29: కేసీఆర్ ప్రభుత్వం ద్రోహానికి పాల్పడిందని.. నీచమైన స్థాయికి దిగజారిందంటూ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. రేవంత్‌పై ఢిల్లీ పెద్దల ఒత్తిడి లేదంటే వెంటనే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు, పాత్రదారులపై చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. అంతేకాదు.. ఈ కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ జరిగితేనే న్యాయం జరుగుతుందన్నారు. కేసీఆర్.. దిగజారుడు రాజకీయాలు చేశారని.. వ్యక్తిగత స్వేచ్ఛను హరించారంటూ ఫైర్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన కామెంట్స్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తులో అనేక మిగతా 12లో..

**వికసిత భారత్.. వికసిత బెంగాల్ కూడా**

## ముఖ్యమే బెంగాల్లో బిజెపి అనూహ్యస్పందన లభిస్తోంది

**మళ్లీ కేంద్రంలో మోడీ ప్రభుత్వమే వస్తోంది**

**చివరి ఎన్నికల ప్రచారంలో ప్రధానిమోడీ వెల్లడి**

కోల్‌కతా,మే29: పశ్చిమబెంగాల్ వ్యాప్తంగా ఈసారి కనీవినీ ఎరుగనంతగా బీజేపీకి ప్రజల మద్దతు కనిపిస్తోందని, ప్రజల ఆదరణ అనూహ్యంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మరోసారి మోదీ సర్కార్ వస్తుంది' అనే స్పష్టమైన సందేశాన్ని ప్రజలు ఇచ్చారని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మధురాపూర్ బుధవారంనాడు జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, కోల్‌కతాలో జరిపిన రోడ్‌షోలో ప్రజలు చూపిన ఆదరణ ఎన్నటికీ మరిచిపోనని చెప్పారు. "2024 ఎన్నికల్లో కోల్‌కతాలో మీతో పాల్గొంటున్న చివరి సమావేశం ఇది. ఇక్కడి నుంచి మిగతా 12లో..

## నేటితో ముగియనున్న చివరిదశ ఎన్నికల ప్రచారం

**సాయంత్రం కన్యాకుమారి చేరుకోనున్న ప్రధాని**

**వివేకానంద రాక్‌పై ధ్యానముద్ర వహించనున్న మోడీ**

**ప్రధాని రాకతో భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం**

కన్యాకుమారి,మే29: దేశవ్యాప్తంగా గురువారంతో ఎన్నికల ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఏడోదశ ఎన్నికలు జూన్ 1న జరుగనున్నాయి. ఇందులో ప్రధాని మోడీ పోటీ చేస్తున్న మిగతా 12లో..

## మోడీ లాంటి ప్రధాని మనకు అవసరం లేదు

**కావాలంటే ఓ గుడికట్టిస్తాం పూజించుకోండి**

**కోల్‌కతా ర్యాలీలో మమతా బెనర్జీ విమర్శలు**

కోల్‌కతా,మే29: భారతదేశానికి నరేంద్ర మోదీ లాంటి ప్రధానమంత్రి అవసరం లేదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. తాను ఎంతోమంది ప్రధానమంత్రులతో కలిసి పని చేశానని, కానీ మోదీ మిగతా 2లో..

## దేశ సంపద ఆ బిలియనీర్ల చేతుల్లోనే..

**కోటీశ్వరులను బలోపేతం చేయడమమే బీజేపీ లక్ష్యం**

**కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ**

కులు,మే29: ప్రధాని మోదీ తన పాలనలో ఉపాధి కల్పనను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా హిమాచల్ ప్రదేశ్‌లోని కులులో జరిగిన మిగతా 2లో..

## ఢిల్లీలో భానుడి ఉగ్రరూపం



**52.3 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**

**ఠారెత్తిస్తున్న ఎండలను తోడూ నీటి ఎద్దడి**

**ఢిల్లీకి తాగునీటి కష్టాలు**

**నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా**

**ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం**

న్యూఢిల్లీ,మే29: ఈశాన్య భారతదేశంలో భానుడి ఉగ్రరూపం కొనసాగుతోంది. సూర్యతాపానికి దేశ రాజధాని నగరం ఢిల్లీ వాసులు అల్లాడిపోతున్నారు. ఢిల్లీలో బుధవారం రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఢిల్లీలో గతంలో ఎన్నడూలేనంతగా మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ముంగేష్‌పుర్‌లో 52.3 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇప్పటివరకు నమోదైన ఉష్ణోగ్రతల్లో ఇదే అత్యధికమని తెలిపారు. మంగళవారం నార్త్ వెస్ట్ ఢిల్లీ ప్రాంతంలో 49.9 డిగ్రీలుగా నమోదు కాగా.. ఆ మరుసటిరోజే ఉష్ణోగ్రతలు మరింతగా పెరగడంతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. ఇదిలాఉండగా.. ఎండల తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు ఎక్కువగా ఏసీలు మిగతా 2లో..

## మేడిగడ్డలో కొనసాగుతున్న మరమ్మతులు

మహదేవపూర్,మే29: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ లక్ష్మి బరాజ్‌లో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను బుధవారం భారీ నీటిపారుదల శాఖ ఈఈ తిరుపతిరావు పర్యవేక్షించారు. పనుల తీరుపై అధికారులతో చర్చించారు. బరాజ్‌లోని ఏడో బ్లాక్‌లో కుంగిన మిగతా 2లో..

**కరసేవకులపై**


## తూటాలు దింపినవారితోనే పోటీ

**యూపిలో 75 ఎంపి స్థానాలు గెలువబోతున్నాం**

**మోడీ లాంటి నాయకుడే దేశానికి రక్ష**

**ఫలితాల తరువాత ఇవిఎంలపై దుమ్మెత్తి పోయడం ఖాయం**

**యూపి ప్రచారంలో అమిత్‌షా ఘాటు విమర్శలు**



లక్నో,మే29: ఈ లోక్‌సభ ఎన్నికలు అయోధ్య రామభక్తులకు, వారిపై తూటాలకు దింపిన వారికి మధ్య పోటీగా మారాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారదశల్లో అత్యంత జాగ్రత్తగా మాట్లాడాలని ఎన్నికల సంఘం హెచ్చరికలు వెలువరించిన తరువాత హోం మంత్రి ఉత్తరప్రదేశ్‌లో బుధవారం నాటి ఎన్నికల సభలలో ఘాటుగా మాట్లాడారు. ఇవి మామూలు ఎన్నికలు కావని, అయోధ్యలో రామాలయనిర్మాణానికి పాటుపడ్డ వారు ఒక వైపు, వారిపై కాల్పులకు ప్రేరేపించిన వారొక్కరు బరిలో నిలిచారని చెప్పారు. డియోరియాలో బిజెపి అభ్యర్థి శశాంత్ మణి త్రిపాఠీ విజయానికి అమిత్ షా బిజెపి తరఫున ప్రచారం సాగించారు. విపక్షాలు అయోధ్యలో మిగతా 2లో..

# సంపాదకీయం


## ప్రజా సమస్యలపై పెదవి విప్పాల్సిన సమయమిదే !

ఎన్నికల అంకం పూర్తి కావస్తున్న తరుణంలో ప్రజల సమస్యలను ప్రస్తావించి పరిష్కరించే దిశగా అన్ని పార్టీలు ఆలోచించాలి. ఓ రెండేళ్లపాటు రాజకీయాలను పక్కన పెట్టి వళ్లు వంచి పనిచేయాలి. అన్ని పార్టీలు ఇది అలవాటు చేసుకోవాలి. అప్పుడే దేశానికి మేలు చేసినవారు అవుతారు. అలాకాకుండా ఇంకా తమ రాజకీయాలను ప్రయోగిస్తూ పోతే ప్రజలు కూడా సమయం కోసం వేచిచూస్తారు. ముఖ్యంగా అధికారంలో ఉన్న బిజెపి, అధికారంలోకి రావాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీలు ప్రజల సమస్యలే ఎజెండాగా పనిచేయాలి. ఈ క్రమంలో ఎవరు ఏ పార్టీలోకి మారినా ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజలు కేవలం పాలనా తీరును మాత్రమే చూస్తున్నారు. తాయిలాలకు కూడా లొంగడం లేదు.తాయిలాలు ఇచ్చి..అభివృద్దిని పక్కన పెట్టిన నేతలను దూరం పెడుతున్నారు. అలాగే ప్రజల సమస్యలు, ధరలు, పన్నులు తదితర అంశాలు కూడా ఎన్నికల్లో ప్రధాన ప్రచారంగా మారాయి. పరస్పర విమర్శలు ఎన్ని చేసుకున్నా..ప్రజల్లో ఉన్న ఆలోచనలకు అనుగుణంగానే ఓట్లు పడివుంటాయి. జూన్1తో ఏడోదశ పోలింగ్ ముగుస్తుంది. అనంతరం 4న ఓట్ల లెక్కింపు జరిగి..మధ్యాహ్నానికి ఎవరు విజేతలో తేలనుంది. అయితే ప్రధానంగా అధికార బిజెపి ఎక్కడా తన ప్రచారంలో పెరుగుతున్న ధరలు,నిరుద్యోగం వంటి సమస్యలను ప్రసతావించలేదు. రాముడిని సెంటిమెంటుగా వాడుకుంది. పాక్‌ను వాడుకుంది. పుస్తెమట్టెలను వాడుకుంది. కాంగ్రెస కూటమి బలహీనతలను ప్రచారంలో పెద్దవిగా చేసి చూపింది. కాంగ్రెస్ మాత్రం నిరుద్యోగం, ధరలు, రాజ్యాంగం, ఆదానీ అంబానీలకు దేశ సంపద దోచిపెట్టడం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించింది. అయితే ఈ అంశాల ప్రభావం ఎలా ఉ ందన్నది ఇప్పుడే చెప్పలేం. అందుకే రాజకీయ నేతలు అటుఇటుగా మారినా ప్రజలు పట్టించుకోలేదు. పరస్పరం తిట్టిపోసుకున్నా పట్టించుకోలేదరే చెప్పాలి. అలాగే ప్రధానంగా ప్రజల సమస్యలను ఏ పార్టీ కూడా పెద్దగా ప్రచారం చేయలేదు. అందుకే రాజకీయాల్లో బంధాలు శాశ్వతంగా నిలబడడం లేదు.. అటువారు ఇటు ఇటువారు అటు మారుతున్నారు. అధికారం ఉన్న పార్టీల్లోకి వలసలు పెరిగాయి. ఎవరిపై రాజకీయ ప్రేమలు శాశ్వతంగా ఉండవని మాత్రం గుర్తించాలి. ఇక తెలంగాణను తీసుకుంటే ..కాంగ్రెస్‌కు అధికారం రావడంతో పలువురు అధికార పార్టీలో చేరుతున్నారు. ఓట్లు కొల్లగొట్టేం దుకు ఎవరు పార్టీలు మారినా పట్టించుకోలేదు. ఎన్నికలను చూస్తుంటే ప్రజలపట్ల అన్ని పార్టీలు ప్రేమలు ఒలకబోస్తున్నాయి. ఎన్నికల ముందున్న ప్రేమలు ఎన్నికలయ్యాక నిలబడడం లేదు. కులాల వారీగా రాజకీయ ప్రేమలను ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో కాంగ్రెస్ మెల్లగా పైచేయి సాధిస్తోంది. అధికారంలో ఉండగా బిఆర్ఎస్ ఇలాగే వ్యవహరించింది. ప్రజలను పట్టించుకోలేదు. కేవలం కుటుంబ సంక్షేమమే పాలనగా చూసింది. ఇప్పుడు గగ్గోలు పెట్టినా ఆ పార్టీ గురించి ప్రజలు పట్టించు కోవడం లేదు. ఆదిలాబాద్‌లో పత్తిరైతులపై లాఠీఛార్జిని ఖండించిన బిఆర్ఎస్ నేతలు..గతంలో అసలు నడ్డీనే విరిచారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల పేరుతో రైతుల ఉసురు తీసారు. భూములను గుంజుకున్నారు. లాఠీ ఛార్జీలు చేశారు. కోర్టుల చుట్టూ తిప్పారు. జైళ్లలో పడేశారు. ఖమ్మం జిల్లాలో కాల్పులు జరిపారు. మద్దతు ధరలు ఇవ్వలేదు. సకాలంలో గింజలు కొనలేదు. ఇవన్నీ మరచిన బిఆర్ఎస్ నేతలు చిలకపలుకులు పలుకుతున్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం ప్రజలపై కపటప్రేమను ఒలకబోసారు. ఇవన్నీ అనుభవించిన ప్రజలు బిఆర్ఎస్ అనే పార్టీని, కెసిఆర్ అనే నాయకుడిని ఇంకా నమ్ముతారని అనుకుంటే పొరపాటే. అలాగే తెలంగాణ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ మెల్లగా సైడ్ ట్రాక్ పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. బిఆర్ఎస్ బాటలోనే బిజెపి కూడా విమర్శలు చేస్తోంది. అంతే తప్ప న ఇర్మానాత్మక సహకారం ఇవ్వడం లేదు. విపక్షం అంటే విమర్శించడమే ఇక్కడి బిజెపి నేతలు నేర్చుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అన్ని అస్త్రాలను ప్రయోగించింది. తెలంగాణ అంటే కెసిఆర్..కెసిఆర్ అంటే తెలంగాణ అని బిల్డప్ ఇచ్చారు. అందుకే బిఆర్ఎస్, బిజెపిలకు గట్టి కౌంటర్ ఇచ్చేందుకు అధికార పార్టీ అదే దూకుడు ప్రయోగిస్తోంది. కృష్ణా ప్రాజెక్టులు, కాళేశ్వరం విషయంలో బీజేపీ తన వాదనను సమర్థంగా వినిపించడం లేదు. కేంద్రం నుంచి అందాల్సిన సాయం అందించడం లేదు. బిజెపి విమర్శల వెనక రాజకీయం ఉందా..రాష్ట్ర ప్రయోజనాలు ఉన్నాయా అన్నది ప్రజలు బాగా ఆలోచిస్తూనే ఉంటారు. కృష్ణా ప్రాజెక్టులు అప్పగించడం లేదా కేంద్రం ఆధీనంలో ఉంచుకోవడం విషయంలో బిజెపి ఆడుతున్న రాజకీయాలు అంతాఇంతాకాదు. ఇక్కడున్న బిజెపి నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బండి సంజయ్‌లకు రాజకీయం తప్ప తెలంగాణ ప్రయోజనాలు పట్టడం లేదు. వివిధ సమస్యలపై దాటవేత ధోరణి ప్రదర్శించిన బీజేపీకి పార్లమెంట్ ఎన్నికలకు ముందు తీర్చలేని సమస్యగా మారిందని గుర్తించలేక పోయారు. ఇకపోతే బిజెపి నేలవిడిచి సాము చేస్తోంది. బిఆర్ఎస్ అలా చేసే చతికిల పడింది. 'కాంగ్రెస్ ముక్త భారత్' అన్న నినాదం తరవాత కాంగ్రెస్ బాగానే పుంజుకుంది. కర్నాటక, తెలంగాణల్లో అధికారం సాధించింది. కాంగ్రెస్ ముక్త భారత్ అన్నది ప్రజల్లోంచిరావాలి. ప్రజలు మూకుమ్మడిగా బిజెపి మాత్రమే దేశానికి అవసరమని గుర్తించాలి. అలా జరగనప్పుడు బీజేపీ కలలు కంటున్న కాంగ్రెస్ ముక్త భారత్ సాధ్యం కాకపోవచ్చు. గత పదేళ్ల బీజేపీ నిర్వాకంలో ఏ రంగం ఎంత అధ్వాన్నస్థితిలో ఉన్నదో మోడీ ద్వయం కావచ్చు..రాష్ట్రాల్లో ఉన్న నేతలు కావచ్చు..ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రజల ఆకాంక్షల ను నెరవేర్చామా లేదా అన్నది చెప్పాలి. ప్రత్యక్షంగా అనుభవిస్తున్న ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలను రాష్ట్రాల నాయకులు కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లాలి. మరోమారు అధికారంలోకి వస్తే ఈ సమస్యలను పరిష్కరించాలని సూచించాలి. ఎదురుపడి మాట్లాడే ధైర్యం లేకుంటా వినతిపత్రం రూపంలో అందచేయాలి. అలా చేయలేని నాడు నేతలుగా ఉండడం తగదు.

## మోడీ లాంటి ప్రధాని మనకు అవసరం లేదు

మొదటిపేజీ తరువాయి..

లాంటి వ్యక్తిని ఎప్పుడూ చూడలేదని దుయ్యబట్టారు. దేవుళ్లు రాజకీయాలు చేయకూడదని, అల్లర్లను ప్రేరేపించకూడదని విమర్శించారు. తాను బయోలాజికల్‌గా జన్మించలేదని, ఒక లక్ష్యం కోసం ఆ దేవుడే తనని ఈ భూమి మీదకు పంపించాడని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఆమె ఈ విధంగా స్పందించారు. కోల్‌కతాలో నిర్వహించిన ఓ ర్యాలీలో మమతా బెనర్జీ మాట్లాడుతూ.. 'ఒకరేమో ప్రధాని మోదీ దేవుళ్లకే దేవుడు అంటారు. ఒక నాయకుడేమో సాక్షాత్తు ఆ జగన్నాథుడే మోదీకి భక్తుడని చెప్తాడు. ఒకవేళ మోదీ దేవుడే అయితే, ఆయన రాజకీయాలు చేయకూడదు. దేవుడు అల్లర్లను ప్రేరేపించకూడదు. కావాలంటే ఆయన కోసం ఒక గుడి నిర్మించి, తరచూ పూజలు నిర్వహిద్దాం. పువ్వులు, ప్రసాదాలు సమర్పిద్దాం. ఒకవేళ ఆయన కోరుకుంటే ధోక్లా కూడా అందజేద్దాం' అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇంకా ఆమె మాట్లాడుతూ.. 'నేను అటల్ బిహారీ వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్, రాజీవ్ గాంధీ, నర్సింహారావు వంటి ప్రధానమంత్రులతో కలిసి పని చేశాను. కానీ.. మోదీ లాంటి వ్యక్తిని చూడలేదు. అలాంటి ప్రధాని దేశానికి అవసరం లేదు' అని తీవ్ర స్థాయిలో మమతా బెనర్జీ విరుచుకుపడ్డారు. ఓ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'నన్ను విమర్శించే వ్యక్తులున్నారు, నాపై అభిమానం కురిపించే వ్యక్తులూ ఉన్నారు. ఎవరేమనుకున్నా.. విశ్వాసం వ్యక్తం చేసే వారిని బాధపెట్టకుండా చూడటమే నా కర్తవ్యం. ఆ దేవుడు నన్ను ఓ లక్ష్యం కోసం ఎంపిక చేసుకున్నాడని నేను నమ్ముతాను. ఆ లక్ష్యం నెరవేరిన తర్వాత నా పని పూర్తవుతుంది. అందుకే నేను ఆ భగవంతుడికి పూర్తిగా అంకితం చేసుకున్నాను' అని అన్నారు. ఆ దేవుడు తన పనులు చేయించుకుంటున్నాడని ఆయన చెప్పారు. ఈ వ్యాఖ్యలకు కౌంటర్‌గానే.. మమతా బెనర్జీ పైవిధంగా సెటైర్లు వేశారు.



# దశాబ్ది ఉత్సవాలపై ముమ్మర కసరత్తు



మొదటిపేజీ తరువాయి..

భట్టి విక్రమార్కతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష చేపట్టారు. సాయంత్రం వరకు పాటకు సంబంధించి పూర్తిస్థాయిలో కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. మరోవైపు.. తెలంగాణ రాజముద్రకు సంబంధించి ఒకట్రెండు రోజుల్లో అధికారికంగా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లోగో, గీతాన్ని ప్రభుత్వం అధికారికంగా విడుదల చేయనుంది. రాజముద్రకు సంబంధించి గతంలో ఉన్న రంగులే ఉండనున్నాయి. కాకపోతే.. గతంలో ఉ న్న రాజముద్రకు సంబంధించి అందులో రాచరిక పోకడలు ఉన్నాయని.. తెలంగాణ అనేది ఉ ద్యమం, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను పొందుపరిచేలా రాజముద్ర ఉంటే బాగుటుందనే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉ న్నారు. అందుకు అనుగుణంగా చిహ్నాలను పొందుపరిచే అవకాశం ఉంది. కాగా.. రాష్ట్ర గీతాన్ని రూపొందించేందుకు అందెశ్రీకి బాధ్యత లు అప్పగించగా.. మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణితో కలిసి జయ జయహే తెలంగాణ పాటను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, రఘు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాంచంద్రు నాయక్, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే సంపత్, ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్, తదితరులు హాజరయ్యారు.

## దేశ సంపద ఆ బిలియనీర్ల చేతుల్లోనే..

మొదటిపేజీ తరువాయి..

బహిరంగ సభలో పాల్గొన్న ఆమె ప్రసంగించారు. విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి రాగానే చిన్న తరహా పరిశ్రమలను పోత్సహిస్తామని తెలిపారు. చిన్న తరహా పరిశ్రమల రంగంలో ఉ ద్యోగాలను కల్పిస్తామని అన్నారు. ప్రధాని మోదీ తన పాలనలో ఉపాధి కల్పనను పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బీజేపీ విధానాలను మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీజేపీ విధానాలకు చిన్న పరిశ్రమలు చితికిపోయేలా ఉన్నాయని తెలిపారు. కాషాయ పాలకుల విధానాలతో చిన్న పరిశ్రమలు చిన్నాభిన్నం అవుతుంటే..మరో వైపు బిలియనీర్లు సంపద పోగేసుకుంటున్నారని దుయ్యబట్టారు. చిన్న, మధ్యతరగతి వ్యాపారాలను బలోపేతం చేయాలని అన్నారు. చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తే వాటి ద్వారా చాలా మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. కోటీశ్వరులను బలోపేతం చేయడమమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తుందని విమర్శించారు. దేశంలోని సంపద అంతా బిలియనీర్లకు నెమ్మదిగా అందజేస్తున్నారని ఆరోపించారు.మోదీ పాలనలో ఉపాధి కల్పన పనులు నిలిచిపోయాయని విమర్శించారు. గత 45 ఏళ్లలో అత్యధిక నిరుద్యోగాన్ని దేశం ఎదుర్కొంటోంది తెలిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం కోట్ల మంది యువత నిరుద్యోగులుగా ఉన్నారు. దీన్ని తొలగించాలంటే ప్రభుత్వాల తీరు మారాలి. నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల పర్యాటక రంగానికి నష్టం వాటిల్లిందని ప్రియాంక గాంధీ అన్నారు.

# ప్లాస్టిక్ రహిత జోన్‌గా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్

మొదటిపేజీ తరువాయి..

తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎ÷–లాస్టిక్ వినియోగాన్ని నివారించి ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడానికి అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో అదనపు చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రచారంతో పాటు పంచాయతీలు, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. టైగర్ రిజర్వ్ ఏరియాలో ఎ÷–లాస్టిక్ వాడకంపై నిషేధం గురించి హైవే వెంట ఉన్న స్థానిక వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు.

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని నాలుగు ఆవాసాల్లో నివాసముంటున్న ప్రజలను తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. హరితనిధి కింద ఉన్న నిధులను సంబందిత వార్షక సంవత్సరంలోనే వినియోగించు కోవాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మైసమ్మ దేవాలయంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని ఎండోమెంట్ శాఖ అధికారులను సీఎస్ సూచించారు.

ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి వాణీ ప్రసాద్, పంచాతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఖఅఅఈ ఆర్.యం. డోబ్రియాల్, టీఎస్‌పీసీబీ సభ్య కార్యదర్శి బుద్ద ప్రకాష్ జ్యోతి, కమిషనర్ ఎండోమెంట్స్ హనుమంత రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సరిహద్దు వెంబడి చైనా కుటిలయత్నాలు

మొదటిపేజీ తరువాయి..

చెయ్యాల్సి వచ్చింది. టిబెట్‌తోపాటు అరుణాచల్ కూడా తమదే అంటూ తమ ఇంటర్నేషనల్ మ్యాపుల్ని చూపించేది. ఇక్కడ భారత దేశంలోనే అతిపెద్ద బౌద్ధ మందిరం ఉన్న తవాంగ్ ఉత్తర భాగం కూడా తమదేనని చెప్పుకునేది చైనా. 1962 యుద్ధంలో గెలిచినా తవాంగ్ నుంచి వెనక్కు వెళ్లిపోయింది చైనా. ఆ తర్వాత భారత్ ఈ ప్రాంతంపై పూర్తిగా పట్టు సాధించింది. అయితే తాజాగా భారత్‌తో సరిహద్దుకు సమీపంలో డ్యూయల్ యూజ్ గ్రామాలను నిర్మించడంలో చైనా బిజీగా ఉంది. ఇది కాకుండా, సైనిక సౌకర్యాల నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది కంత్రీ కంత్రీ. నిర్జనమైన, ఎవరు చేరుకోలేని హిమాలయాలలో, చైనా భారతదేశంతో తీవ్ర వివాదాస్పద సరిహద్దులో వందలాది గ్రామాలను నిర్మిస్తోందని వాషింగ్టన్ థింక్ ట్యాంక్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ (%జూ×ూ%) మే 16న ఒక కొత్త నివేదిక పేర్కొంది. జియోస్పేషియల్ డేటా ప్రొవైడర్ సెంటినెల్ హబ్ నుండి వచ్చిన ఉపగ్రహ చిత్రాలు 2022 %–% 2024 మధ్య దాని విస్తరణను చూపుతున్నాయి న్యూస్‌వీక్ పేర్కొంది.



భారత్ విషయంలో చైనా తన దమననీతిని ప్రదర్శిస్తునే ఉంది. ఇటీవల విడుదల చేసిన 2023 ప్రామాణిక మ్యాప్‌లో మొత్తం అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం, అక్సాయ్ చిన్ ప్రాంతమంతా తమ భూభాగమని చైనా ప్రకటించుకుంది. ఆగస్టు 28న విడుదల చేసిన ఈ మ్యాప్‌లో అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని దక్షిణ టిబెట్‌గా పేర్కొంది. 1962 యుద్ధంలో ఆక్రమించుకున్న అక్సాయ్ చిన్ ప్రాంతం తమదని చైనా పేర్కొంది. అంతే కాదు తైవాన్, వివాదాస్పద దక్షిణ చైనా సముద్రాన్ని కూడా తమ భూభాగమేనని మ్యాప్ ద్వారా చైనా చూపింది. చైనా సర్వేయింగ్, మ్యాపింగ్ పబ్లిసిటీ డే వేడుకల్లో భాగంగా చైనా ఈ మ్యాప్ విడుదల చేసింది. మరో వైపు అరుణాచల్ ప్రదేశ్ ఎప్పుడూ తమ భూభాగమేనని, అది ఎప్పటికీ అలాగే ఉంటుందని అనేక సందర్భాల్లో భారత్ స్పష్టం చేసింది. కానీ తాజాగా %జూ×ూ% నివేదిక ప్రకారం అరుణాచల్ ప్రదేశ్ సమీపంలోని నాలుగు వేర్వేరు ప్రదేశాలలో సైనిక, ద్వంద్వ వినియోగ గ్రామ మౌలిక సదుపాయాల విస్తరణను చేపట్టినట్లు వెల్లడించింది. ఇది యారోతో పాటు జువాంగ్నాన్, మజిదున్‌కున్, కుయికియోంగ్‌మెన్‌లలో సైనిక సౌకర్యాలను విస్తరించినట్లు వెల్లడించింది. అరుణాచల్ భారతదేశంలో అంతర్భాగమైన ప్రాంతం. అయితే చైనా దానిని తమ భూభాగంగా పేర్కొంటోంది. గ్రేజోన్ వ్యూహంతో సరిహద్దులో చైనా గ్రామాలను నిర్మిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు రహస్యంగా దూకుడు సైనిక దళాలను ఈ ప్రాంతంలో మోహరించవచ్చని హెచ్చరించారు. సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ 2018 %–% 2022 మధ్య, చైనా 624 'జియోకాంగ్' గ్రామాలను నిర్మించిందని, ఇక పనులు కొనసాగుతున్నాయని తెలిపింది. భారత సరిహద్దులో సైనికుల మధ్య ఘర్షణ జరగడంతో ఉద్రిక్తత కొనసాగుతోంది. డిసెంబర్ 2020లో చైనా, భారత్ సైనికుల మధ్య యుద్ధం జరిగింది. 1962లో సరిహద్దు విషయంలో ఇరు దేశాల మధ్య యుద్ధం జరిగింది. గత మూడేళ ్లగా ఘర్షణలు కూడా పెరుగుతున్నాయి. సరిహద్దు వివాదానికి స్పష్టమైన పరిష్కారం లభించలేదని నిపుణులు చెబుతున్నారు. పెరుగుతున్న సైనికీకరణ కారణంగా రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకుంటోంది. సరిహద్దు దగ్గర వేగంగా అభివృద్ధి చెందడం చైనా మౌలిక సదుపాయాల కల్పనకు నిదర్శనం. గతేడాది యారావో సమీపంలో కొత్త రోడ్డు, రెండు హెలిప్యాడ్‌లు కూడా నిర్మించారు. 3,900 మీటర్ల ఎత్తులో ఉన్న యారావోలో కఠినమైన వాతావరణ పరిస్థితులు ఉన్నందున, చైనా 2022 డిసెంబర్ నాటికి కొత్త భవనాలను నిర్మించగలిగిందని నివేదిక పేర్కొంది. టిబెటన్, హాన్ జనాభా కలయికతో చైనా సరిహద్దు ప్రాంతాలలో జనాభాను కూడా మారుస్తోందని నిపుణులు అంటున్నారు.

# ఢిల్లీలో భానుడి ఉగ్రరూపం

మొదటిపేజీ తరువాయి..

వినియోగించడంతో దిల్లీలో విద్యుత్ డిమాండు 8,302 మెగా వాట్‌లకు చేరినట్లు అధికారులు వెల్లడించారు. ఇంత భారీ డిమాండ్ ఉండటం కూడా ఇదే అత్యధికమని పేర్కొన్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇదిలావుంటే ఢిల్లీలోని మధు విహార్ ప్రాంతంలోని పార్కింగ్ స్థలంలో అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. మంటలు చెలరేగడంతో పార్కింగ్‌లో పార్క్ చేసిన 17 వాహనాలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే తొమ్మిది అగ్నిమాపక శకటాలు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది శ్రమించి గంట వ్యవధిలో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రస్తుతం కేసు దర్యాప్తు చేస్తున్నారు. తూర్పు ఢిల్లీలోని మండవాలి పోలీస్ స్టేషన్ పరిధిలో అగ్ని ప్రమాదం జరిగింది. మంగళవారం రాత్రి 1 గంట ప్రాంతంలో వాహనాల పార్కింగ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పార్కింగ్‌లో పార్కింగ్ చేసిన వాహనాలు మంటల్లో చిక్కుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటల కారణంగా ఆ ప్రాంతంలో గందరగోళం నెలకొంది.

ఘటనపై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అయితే మండు వేసవి కారణంగానే ఇలా జరిగివుంటుందని అనుమానిస్తున్నారు. ఇదొక పెద్ద సమస్యగా ఉంటే.. తాజాగా మరో కొత్త సమస్య హస్తినను వెంటాడుతోంది. తాగునీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మొన్నటి దాకా బెంగళూరు నీటి సమస్యతో చాలా ఇక్కట్లు పడింది. ఇప్పుడు ఢిల్లీ వంతు వచ్చింది. ప్రజలు కనీస అవసరాలకు నీళ్లు లభించక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎవరైనా నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా విధించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొద్ది రోజులుగా నీటికొరత వేధిస్తుండటంతో ప్రభుత్వం ఈ చర్యలకు ఉపక్రమించింది.నీటి పైపులతో కార్లను కడగడం, వాటర్ ట్యాంకర్లు ఓవర్ ఫ్లో కావడం, వాడుక నీటిని నిర్మాణ, వాణిజ్యపరమైన అవసరాల కోసం వినియోగించడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు మంత్రి అతిషి ఆదేశించారు. ఇందుకోసం ఢిల్లీ వ్యాప్తంగా 200 బృందాలను తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరైనా నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా విధించనున్నట్లు మంత్రి అతిశీ తెలిపారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి బృందాలను రంగంలోకి దించేలా చర్యలు చేపట్టాలని ఢిల్లీ జల్‌బోర్డు సీఈవోకు రాసిన లేఖలో అతిశీ పేర్కొన్నారు. నిర్మాణ స్థలాలు, వాణిజ్య సంస్థల్లో ఏవైనా అక్రమ నీటి కనెక్షన్లు ఉంటే తొలగించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వ కుట్రతో తాగునీటి కష్టాలు వచ్చాయని ఢిల్లీ పోలింగ్‌కు ముందు మంత్రి అతిషి ఆరోపించారు. హర్యానా సర్కార్‌తో కుట్ర పన్ని తాగునీటి కష్టాలు కేంద్రం రప్పించిందని ఆమె పేర్కొన్నారు. ఇక హర్యానా నుంచి తమకు రావాల్సిన నీటి వాటా కోసం ఆప్ సర్కార్ పోట్లాడుతుందని మంత్రి తాజాగా వెల్లడించారు.

## కరసేవకులపై తూటాలు దింపినవారితోనే పోటీ

మొదటిపేజీ తరువాయి..

రామాలయ నిర్మాణానికి 70 ఏండ్ల పాటు అడ్డుగా మారారని తెలిపారు. ప్రధాని మోడీ ప్రమేయంతోనే అయోధ్యలో రామాలయం ఉనికిలోకి వచ్చిందన్నారు. 1990లో ములాయం సింగ్ యాదవ్ సిఎంగా ఉన్నప్పుడు కరసేవకులపై కాల్పుల విషయాన్ని ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించిన అమిత్ షా సమాజ్‌వాది పార్టీ ప్రమాదకరమైనదని తెలిపారు. కాంగ్రెస్‌కు , సమాజ్‌వాది పార్టీ నేతలకు వారిపై వారికే నమ్మకం లేదని , ఎన్నికలలో ఓటమి పాలయినప్పుడల్లా వారు ఇవిఎంలపై నిందలు మోపడం జరుగుతుందని విమర్శించారు. ఇప్పుడు జూన్ 4వ తేదీన కూడా ఇదే జరుగుందన్నారు. ఆ రోజు ఇద్దరు యువరాజులు రాహుల్, అఖిలేష్ యాదవ్ కూడబలుక్కుని విలేకరుల సమావేశం పెడుతారు. తమ ఓటమికి కారణం ఎవిఎంలే అని మరోసారి నిందిస్తారని, ఆ రోజు జరిగేది ఇదే అని అంతకు ముందు మహారాజ్‌గంజ్‌లో పార్టీ అభ్యర్థి పంకజ్ చౌదరి విజయానికి జరిగిన సభలో చమత్కరించారు. ప్రతిపక్షాలకు ప్రధాని అభ్యర్థి లేరని, వారికి ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు ఉంటారని వ్యాఖ్యానించారు. ఇదేమన్నా కిరాణాకొట్టా? 130 కోట్ల మందితో కూడిన దేశం, బహుళ ప్రధానుల పద్ధతి చెల్లనేరుతుందా? వారి పరాజయం తప్పదు, ఇవిఎంలపై నిందలూ తప్పవని స్పష్టం చేశారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో 70 లోక్‌సభ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. 2014 నాటి ఎన్నికల రికార్డును తమ పార్టీ బద్దలు కొడతుందని తెలిపారు. ఈ సారి ప్రధాని మోదీని అనుకూల పవనాలు చాలా బలంగా వీస్తున్నాయన్నారు. బుధవారం ఉత్తరప్రదేశ్‌లో మీడియాకు ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడారు. యూపీలో శాంతి భద్రతలు చాలా బాగున్నాయంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. గతంలో యూపీలో అఖిల్ యాదవ్ ప్రభుత్వ హయాంలో ఉన్న పరిస్థితులు, ప్రస్తుతం యోగి ఆదిత్యనాథ్ హయాంలో ఉన్న పరిస్థితులను ఈ సందర్భంగా అమిత్ షా సోదాహరణగా వివరించారు. 1960 అనంతరం.. మళ్లీ రాష్ట్రంలో శాంతి భద్రతలతోపాటు పరిస్థితులు బాగున్నాయని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ఇక బుందేల్ ఖండ్ ప్రాంత వాసుల కోసం మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు తీసుకు వచ్చిందని వివరించారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన అనేక సంక్షేమ పథకాల వల్ల రాష్ట్ర ప్రజలు లబ్ది పొందారని గుర్తు చేశారు. ఆ క్రమంలో వారంతా మోదీకి బాసటగా నిలుస్తారని చెప్పారు. త ఎన్నికల వేళ రాష్ట్రంలో బీఎస్పీ, ఎస్పీ, ఆర్‌ఎల్‌డీ, కాంగ్రెస్ పార్టీలకు 43 శాతమే ఓట్ షేర్ ఉండేదన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు పూర్తిగా మారాయని తెలిపారు. నేడు కాంగ్రెస్, ఎస్పీ ఓట్ షేర్ 26 శాతమే ఉందన్నారు. ఇప్పటి వరకు జరిగిన 5 దశల పోలింగ్‌తో బీజేపీకి 310 స్థానాలు వస్తాయని అమిత్ షా జోస్యం చెప్పారు. ఇక ఈ ఎన్నికల్లో రాహుల్ గాంధీ పార్టీ 40 స్థానాలు కూడా గెలుచుకోలేదని.. అలాగే అఖిలేష్ యాదవ్ సారథ్యంలోని సమాజవాదీ పార్టీ 4 స్థానాలు గెలుచుకుంటుందని అమిత్ షా వ్యంగ్యంగా అన్నారు. జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే.. రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ ప్రెస్‌మీట్ పెట్టి.. తమ ఓటమికి ఈవీఎంలే కారణమంటూ పేర్కొంటారని అమిత్ షా ఎద్దేవా చేశారు.

## మరోమారు రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్

మొదటిపేజీ తరువాయి..

బెదిరింపులు రావడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అన్ని నెంబర్లు పాకిస్తాన్ నుంచి వచ్చినట్లుగా తెలుస్తోంది. ఓ ఫోన్ నెంబర్‌కు టెర్రరిస్టు ఫోటో కూడా ఉంది. రాజాసింగ్‌కు బెదిరింపులు రావడం ఇదే మొదటిసారి కాదు. ఇప్పటికే అనేక సార్లు వచ్చాయి. రాజాసింగ్‌కు .. ఉ




గ్రవాదుల నుంచి తరచూ బెదిరింపులు వస్తూంటాయి. గతంలో కూడా ఇలా బెదిరింపులు రావడంతో పోలీసులు ఆరా తీశారు. పాతబస్తీకి చెందిన ఓ యువకుడు గల్ఫ్ దేశాల్లో ఉపాది పొందుతూ అక్కడ నుంచి రాజాసింగ్ కు బెదిరింపు కాల్స్ చేశారని గుర్తించారు. రాజాసింగ్‌కు టెర్రరిస్టుల నుంచి ముప్పు ఉండటంతో గతంలో భద్రత కల్పించారు. ఎమ్మెల్యేగా ఆయనకు భద్రత ఉంటుంది. అయితే ఆయనకు ఉన్న ముప్పు కారణంగా ఇంకా ఎక్కువ భద్రత కల్పించాలని కోరుకుంటున్నారు. కానీ పోలీసులు మాత్రం పెద్దగా పట్టించుకోవం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తనకు ఓ పాత వాహనాన్ని కేటాయించారని.. అది ఎక్కడ పడితే అక్కడ ఆగిపోతుందని.. రాజాసింగ్ చెబుతూ ఉంటారు. ఆ వాహనం వల్ల రోడ్డుపై చతాలా సార్లు నిలిచిపోయి .. నడుచుకుంటూ పోవాల్సి వచ్చిందని కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బెదిరింపు కాల్స్ వస్తున్నాయంటూ రాజాసింగ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తనకు వచ్చిన బెదిరింపు కాల్స్ నెంబర్లను ఆయన ట్వీట్ చేశారు. బెదిరింపు కాల్స్ తనకు కొత్త కాదని.. గతంలో ఎన్నో ఫిర్యాదులు చేసినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఒక బాధ్యతగల పౌరుడిగా తనకు వస్తున్న బెదిరింపు కాల్స్ గురించి పోలీసుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. తాజాగా ఏయే నెంబర్ల నుంచి తనకు ఫోన్లు వస్తున్నాయనే విషయాన్ని రాజాసింగ్ తెలిపారు. బెదిరింపు కాల్స్‌పై ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా ఫలితం లేదని రాజాసింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బెదిరింపు కాల్స్‌పై చర్యలు తీసుకుంటారా.. లేదా అనేది చూడాలన్నారు. ఈరోజు తనకు వరుసగా బెదిరింపు కాల్స్ వచ్చాయని.. పాలస్తీనాకు చెందిన వ్యక్తిగా తెలుస్తోందని రాజాసింగ్ వెల్లడించారు. ధర్మం కోసం నువ్వు పనిచేస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. తన ఫ్యామిలీని కూడా చంపేస్తామని బెదిరించారన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటివి ఎన్నో కాల్స్ వచ్చాయన్నారు. వాటిపై.. ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సీఎంగా ఉ న్నారని.. ఆయన ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాలన్నారు.

## కవితపై ఈడి ఛార్జిషీట్‌ను పరిగణించిన కోర్టు

మొదటిపేజీ తరువాయి..

తీసుకుంది. కవితపై దాఖలైన చార్జి షీట్ ను రౌస్ అవెన్యూ కోర్టు పరిగణలోకి తీసుంది. అలాగే జూన్ 3న చార్జిషీట్ లో పేర్కొన్న నిందితులందరూ కోర్టు ఎందటు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. దీంతో వచ్చే నెల 3న కవితను జైలు అధికారులు కోర్టులో



ప్రవేశపెటట్నున్నారు. కాగా ఈడీ, సీబీఐ కేర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా తన వద్ద విచారణకు తగిన సాక్ష్యాలు ఉన్నాయని ఈడీ చేసిన వాదనను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఉత్తర్వులను రిజర్వ్ చేశారు. తాజాగా నిన్న ఈడీ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మరో వైపు కవిత బెయిల్ పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్డు జడ్జి స్వర్ణకాంత శర్మ తీర్పును రిజర్వు చేశారు. ఈ క్రమంలో రౌస్ అవెన్యూ కోర్టు మాత్రం ఈడీ దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుని ఇందులో నిందితులుగా ఉన్న వారందరిని విచారణకు పిలవడం హాట్ టాపిక్ గా మారింది.

## మేడిగడ్డలో కొనసాగుతున్న మరమ్మతులు

మొదటిపేజీ తరువాయి..

పియర్ ఖాళీ ప్రదేశాలతో గ్రౌటింగ్ చేసేందుకు ప్రారంభించిన బోర్ హోల్ పనులు, 20, 21 గేట్ కట్టింగ్, బరాజ్ దిగువన వరద ఉ ధృతితో ఎలాంటి ప్రభావం లేకుండా ఉండేందుకు ఇసుకలో కాపర్ షీట్ ÷ల్స్‌లను యంత్రాల సాయంతో అమర్చుతున్నారు. వరద నీటితో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు బరాజ్ ఎనిమిదో బ్లాక్ వరకు వరద నీటి ప్రవాహం రాకుండా మట్టి కరకట్ట పనులు జరుగుతున్నాయి. బరాజ్ దిగువన సీసీ బ్లాక్ అమర్చుతున్నారు. అప్‌స్టీమ్, డౌన్ స్టీమ్‌లో వరద నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఇసుక, రాళ్లను తొలగిస్తున్నారు.

# విద్యుత్ నిర్వహణ అస్తవ్యస్తం!

## మోరాయిస్తున్న ట్రాన్స్ఫార్మర్లు
## కాలం చెల్లిన కరెంటు తీగలు తెగిపోతున్న వైర్లు
## నేల కొరుగుతున్న విద్యుత్ స్తంభాలు
## ప్రమాదాల బారిన ప్రజలు, మూగజీవాలు
## పట్టించుకోని సంబంధిత అధికారులు

నేరడిగొండ మే 29(ప్రజా జ్యోతి): విద్యుత్ అవసరం రోజురోజుకు పెరుగుతుండడం వల్ల అవసరాలకు తగ్గట్టు మెరుగైన సరఫరా లేక వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.



మండల వ్యాప్తంగా గట్టిగా గాలి వీస్తే తెగిపడే విద్యుత్తీగలు నేలకు దగ్గరగా వంగిపోయి ప్రమాదకరంగా మారిన స్తంభాలు, తెగిపడిన హై టెన్షన్ తీగలు కంచలేని ట్రాన్స్ఫార్మర్ వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎటు చూసినా నేలకొరిగిన స్తంభాలు అతుకుల తీగలు విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా మారింది. ముందున్నది వడ గాల్పుల వానాకాలం ఈదురు గాలులకు అకాల వర్షాలతో ఎండాకాలంలోనూ ప్రమాదాలు అనివార్యంగా మారుతున్నాయి. అయినప్పటికీ విద్యుత్ శాఖ అధికారుల్లో చలనం రావడం లేదని విద్యుత్ వినియోగదారులు పేర్కొంటున్నారు. విద్యుత్ సరఫర నిర్వహణ లోపాలు ప్రజల పాలిట శాపంగా మారుతున్నాయని ప్రజలు అంటున్నారు.

**మచ్చుకు కొన్ని ప్రమాదాలు.**

మండల వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా విద్యుత్ శాఖ తీరు వల్ల జరిగిన కొన్ని సంఘటనలు విద్యుత్ తీగలు తెగి పడడంతో లక్ష్మి పూర్ లో తొమ్మిది మేకలు, వడూర్ లో ఒక గేదే, కుమారి లో మూడు గేదెలు, లకంపూర్ లో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం, రాజుల తండాలో చేతికి అందుతున్న విద్యుత్ తీగలు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని

**మండల పరిధిలోని విద్యుత్ నిర్వాహన అస్తవ్యస్తంగా తయారైంది, చాలా నియంత్రికలు ప్రమాదకరంగా తయారయ్యాయి పలుచోట్ల కొమ్మలు తగులుతూ నిప్పురవ్వలు ఎగిసిపడుతున్నాయి దీంతో సరఫరాలో అంతరాయం కలుగుతుంది. మండలంలోని జనాభా అవసరాలకు గృహ సంబంధిత కనెక్షన్లు, వాణిజ్య, చిన్న మధ్యతరగతి పరిశ్రమల కనెక్షన్లు ఉండగా,వేల యూనిట్లకు పైగా విద్యుత్ వినియోగం అవుతుంది.**



పరిస్థితి గ్రామాలలో మోరాయిస్తున్న ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తులు చేయకుండా కాలయాపన చేయడం కంచే లేకుండా ప్రమాదపుటంచును ఉన్న ట్రాన్స్ఫార్మర్లతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితిలో ఇప్పటికే లక్షల రూపాయల నష్టం జరిగిపోయిందని బాధితులు పేర్కొన్నారు. అయినా విద్యుత్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం వారి పనితీరుకు నిదర్శనం అని అన్నారు.

**మోరయిస్తున్న ట్రాన్స్ పార్మార్లు.**

మండల వ్యాప్తంగా ట్రాన్స్ఫార్మర్లు వినియోగదారుల అవసరాలకు తగ్గట్టు బిగించకుండా కొన్ని సంవత్సరాల తరబడి సంబంధిత శాఖ నెట్టుకొస్తూనే ఉంది డిమాండ్కు తగ్గ ట్రాన్స్ఫర్లను బిగించకుండా





తాత్సారం చేస్తున్నారు. వినియోగదారుల సరిపడ లేక తరచూ మొరాయిస్తున్నాయి. మోరాయించిన వాటిని నిర్వహణలో సిబ్బంది తాత్సారం చేస్తున్నారని పట్టించుకోవడం లేదనే అపవాదు సిబ్బందిపై ఉంది. దీనిపై పై అధికారులు తక్షణమే స్పందించి సిబ్బందిపై



చర్యలు తీసుకోవాలని వినియోగదారులు పేర్కొంటున్నారు. హాయ్ వోల్టేజ్, లో వోల్టేజ్, ల వల్ల గృహ ఉపకరణాలు కాలిపోతున్నాయని దరిమిల లక్షల రూపాయల నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ లోపం.**

ఎప్పుడో వేసిన విద్యుత్తు లైన్లు తుప్పు పట్టడం ఉన్న వాటిని గుర్తించి కొత్త లైన్లు వేయాల్సిన అధికారులు లోపాలను గుర్తించకుండా, పక్కాగా పర్యవేక్షించకుండా నిబంధనలను పట్టించుకోకుండా వినియోగదారుల అవసరాల మేరకు పనులు చేయించాలని ఎక్కడైనా నియంత్రికలు స్తంభాలు కింద పడ్డట్టు అయితే వెంటనే తొలగించాలని గ్రామీణ ప్రాంతాలలో వేలాడుతున్న వైర్లను సాధ్యమైనంత



త్వరగా పనులు పూర్తి చేయాలని చేయించాలని అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టి సిబ్బందిని అప్రమత్తం చేస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని, కానీ మండలంలోని అధికారులు అలసత్వం కొట్టొచ్చినట్టు కనబడుతుంది.

**సిబ్బంది కొరత.**

వాస్తవానికి మండలంలో సిబ్బంది కొరత కారణంగా సకాలంలో పనులు చేయలేకపోతున్నామని ఉన్న సిబ్బందితోనే నెట్టుకు రావడం జరుగుతుందని. మండలంలో 70 కి మించి గ్రామాలు ఉంటాయి, కొంత సిబ్బంది కొత్త విద్యుత్ కనెక్షన్ల కోసం మొండి బకాయిల వసూలు కోసం విద్యుత్ మరమ్మత్తుల పనుల ను నిర్వహించడం వల్ల పనిభారం ఎదుర్కొంటున్నారు.

**ఏఈ వివరణ.**

పై సమస్యలపై మండల విద్యుత్ శాఖ అధికారి నాగేంద్ర ప్రసాద్ ను సంప్రదించగా తన విధుల పట్ల ఏమాత్రం పట్టింపు లేకుండా మాట్లాడుతూ సమస్యలు ఉన్న మాట వాస్తవమే వీలైనంత త్వరలో పై అధికారులకు నివేదించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. చిన్న చిన్న పనులను స్థానిక సిబ్బందితో ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని కొంత మేజర్ సమస్యలు ఉంటే ఆలస్యం అవుతున్నాయని, వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

# ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో బీడీ కార్మికుల సంబరాలు, విజయయోత్సవ సభ

నిర్మల్ మే 29 ( ప్రజా జ్యోతి ) బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న వివిధ కేటగిరీలకు చెందిన బీడీలు చుట్టే కార్మికు లు బీడీ ప్యాకర్స్ కు



నెలసరి ఉద్యోగులు గంప,బట్టి వారికి వేతనాలు పెరగడంతో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్( ఐ ఎఫ్ టి యు)ఆధ్వర్యంలో బుధవారం రోజున సోన్ మండల్ బొప్పారం , కడ్తాల్ గ్రామాల్లో గల, బీడీ ఫ్యాక్టరీ ల లో మిఠాయిలు పంచుకుంటూ,సంబరాలు జరుపుకున్నారు, అనంతరం,విజయోత్సవ సభ జరిగింది, ముందుగా చర్చ లో ప్రతినిధిగా పాల్గొన్న, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న కు సాల్వతో సన్మాన ,కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా కే రాజన్న మాట్లాడుతూ కార్మికుల వేతనాల పెరుగుదల




కార్మికుల సమిష్టి కృషి ఫలితంగా జరిగిందని కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధినిచ్చే బీడీ పరిశ్రమ రోజు రోజు నిర్వీర్యమైపోతుందని బీడీ కార్మికులకు పని లేక అతి తక్కువ వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని వారిని ప్రభుత్వాలే ఆదుకోవాలని డిమాండ్ చేశారు బీడీ పరిశ్రమపై 28 శాతం జీఎస్టీ , పుర్రె గుర్తు ఫిక్టోరియల్ వార్నింగ్, పెట్టడంతో బీడీ పరిశ్రమ తగ్గిపోయి ఉపాధి దొరకక కార్మికులు అర్థాకలితోబాధపడుతున్నారని ప్రభుత్వం ప్రత్యమ్యాయ ఉపాధిని చూపాలని డిమాండ్ చేశారు. బీడీ పరిశ్రమలో జీవన భృతి రాని కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జీవన భృతి ఆంక్షలు లేకుండా ఇవ్వాలని లేని ఎడలో త్వరలో ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు. పెరిగిన వేతనాలు మే నెల నుంచి అమలు జరుపబడతాయని 1000 బీడీకి రూ4-25పైసలు ,బీడీ ప్యాకర్లకు నెలకు,రూ.3650, రూపాయలు నెలసరి ఉద్యోగులకు రూ 1700 రూపాయలు పెరిగినట్లు పెరిగిన వేతనాలు తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మందికి అమలు జరుగుతాయని , ఈ అగ్రిమెంటు 2026 సంవత్సరం వరకు అమల్లో ఉ ంటుందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు కే లక్ష్మి , జనార్ధన్, కే గంగాధర్ , ముత్తవ్వ , రజియా , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

నిర్మల్ మే 29( ప్రజా జ్యోతి ) నిర్మల్ జిల్లా కేంద్రంలోని నిర్మల్ బుద్ధ విహారు లో గౌతమ బుద్ధుని 2568 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గౌతమ




బుద్ధుని విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి పంచశీల నీలి జెండాలను ఎగుర వేసి ఘన నివాళు లు అర్పించారు.

పంచశీల ప్రార్థన చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా త్రీ పీటిక గ్రంథ తెలుగు అనువాదకులు దమ్మ రక్షిత బంతే, ప్రజాకవి జయరాజు లు విచ్చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దమ్మ రక్షిత బంతే మాట్లాడుతూ బౌద్ధ ఉపాసిక ఉపాసకులు ప్రజలు దమ్మ సేవకులు అంబేద్కర్ వాదులు బౌద్ధ దమ్మ మార్గంలో నడవాలని అన్నారు త్రీచరణ పంచశీల అష్టంగా మార్గాలను అనుసరించాలని అన్నారు గౌతమ బుద్ధుడు చూపిన శాంతి మార్గంలో నడవాలని అన్నారు. ప్రజా కవి జయరాజ్ మాట్లాడుతూ దేశానికి శాంతి సమానత్వం సోదర భావం ఆనందం ఆప్యాయతలు బౌద్ధ ధర్మంతోనే సాధ్యమని అన్నారు.


నేను రాసిన పుస్తక గ్రంథాలను శ్రద్ధగా చదివి ఇతరులకు తెలియజేయాలని తెలిపారు. జయరాజు రాసిన పుస్తకాలను



కార్యక్రమానికి వచ్చిన వారందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి , ప్రధాన కార్యదర్శి మధుకర్ మునేశ్వర్, ఉపాధ్యక్షులు రావుల గంగన్న, జాడే సంజీవ్, భగత్ నారాయణ, కోశాధికారి ఏనుగు రాజన్న, కార్యవర్గ సభ్యులు అరుణ రాణి, స్వరూప రాణి, రేఖ, సలహాదారులు జాడే శాంతారామ్, డాక్టర్ జి రమేష్, ప్రజా సంఘాల నాయకులు కొంత మురళీ దర్, డి రాములు సామెర్ల రాజన్న, జె లక్ష్మణ్, వెలుమల ప్రభాకర్, తాళ్ల చిన్నయ్య, మగ్గిడి దిగంబర్, మల్లాయి సాయిలు, చందూరి స్వామి, కోలాగాని రాజ్, జి. మధుకర్ లు తదితరులు పాల్గొన్నారు, కార్యక్రమం అనంతరం దరువు భోజన్న కళాబృందం చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, వచ్చిన వారందరికీ భోజన సౌకర్యాలు కల్పించారు.

# ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఆదిలాబాద్ బ్యూరో మే 29, (ప్రజా జ్యోతి) ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా కాంగ్రెస్ ప్రభు త్వం వ్యవహరిస్తుందని అదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. బుధవారం హైద రాబాదులోని బిజెపి రాష్ట్ర కా ర్యాలయంలో ఆయన మీడి యాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో విఫలమైందన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు సరిపడా విత్త నాలు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వ్యవసాయ శాఖ సరైన ప్రణా ళిక లేదని మండిపడ్డారు. విత్త నాల కోసం రైతులు కుటుంబ సభ్యులతో సహా క్యూలైన్ లో నిలబడితే కానీ విత్తనాలు దొరి కే పరిస్థితి లేదన్నారు. సిఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ



చేస్తాన ని చెప్పి మాట తప్పారని అ న్నారు. రైతులకు పంట రుణా లు ఇవ్వండి అని బ్యాంకర్లతో ఎందుకు సమావేశం నిర్వహిం చడం లేదని ప్రశ్నించారు. రా ష్ట్రంలో నకిలీ విత్తనాలు అమ్మి తే పిడి చట్టాలను ఉపయోగి స్తాం దాని ద్వారా నేరాలను అ దుపు చేస్తాం అని గొప్పగా చె ప్పుకోవడమే తప్ప చేసింది ఏం లేదని అన్నారు. బిజేపి రాష్ట్ర నాయకులు తదితరులు ఉ న్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టవద్దు

## మున్సిపల్ చైర్మన్ జోగు ప్రే మేందర్
## కలేక్టరేట్ ఎదుట బిఆర్ఎస్ నిరసన

ఆదిలాబాద్ బ్యూరో మే 29, (ప్రజా జ్యోతి) రైతులకు అవసరమైన పత్తి వి త్తనాలను అందుబాటులో ఉం చడంలో ప్రభుత్వం పూర్తిగా వి ఫలమయిందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నా రు. పత్తి విత్తనాల కోసం రైతు లు పడుతున్న తీవ్ర ఇబ్బందు లను పడుతున్న నేపథ్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. బీ.ఆర్.ఎస్ శ్రేణులతో కలిసి నిరసన చేపట్టి న అనంతరం జాయింట్ కలెక్టర్ శ్యామల దేవికి వినతిపత్రం సమర్పించారు. రైతులను ఎటు వంటి ఇబ్బందికి గురి చేయ కుండా అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరారు.



ఈ సందర్భంగా నా యకులు రోకండ్ల రమేష్ మా ట్లాడుతూ గత పదేండ్ల బీ ఆర్ ఎస్ పాలనలో రైతుల సంక్షేమ మే పరమావధిగా ప్రభుత్వం పని చేసిందన్నారు. అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అన్నదాతలకు అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొ న్నారు. విత్తనాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని, వా రికి అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమ యిందని ఆక్షేపించారు. రైతుల కు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచి ఎటువం టి ఇబ్బంది లేకుండా విత్తనా ల ను అందించని పక్షంలో బిఆర్ ఎస్ తరపున పెద్ద ఎత్తున ఉద్య మాలు చేపడతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ర్పడిన ఐదు నెలల్లోనే ప్రజలు నీటి కష్టాలు , కరెంట్ కష్టాలు, రైతులు ఎనలేని ఇబ్బందులను ఎదురు చూడాల్సి వస్తుందని అన్నారు. అన్నదాతలకు బీ ఆర్ఎస్ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి గంద్రత్ రమేష్, నాయకులూ రోకండ్ల రమేష్, మెట్టు ప్రహ్లాద్, ఇజ్జగిరి నారాయణ,లింగ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అజేయ్.ధమ్మపాల్, ఆడప తిరుపతి, పండ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఒగ్గు కళాకారుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మందమర్రి , మే 29(ప్రజాజ్యోతి) : ఒగ్గు కళాకారుడి కుటుంబానికి మంచిర్యాల జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు గుంట శ్రీశైలం ఆధ్వర్యంలో చెందొలి కురుమ కులస్తుల చేతుల మీదుగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.



శనివారం జగిత్యాల జిల్లా చెందొలి గ్రామంలో బీరయ్య దేవుడి పెద్దపండుగా సందర్భంగా బావిలో లింగాలు తీసే కార్యక్రమంలో బీర్న కళాకారుడు నిట్టూ వేంకటేష్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మరణించడం జరిగింది. బుధవారం తన స్వగ్రామం నర్లపూర్ లో దశదినఖర్మ కార్యక్రమం సందర్భంగా చెందొలి కురుమ కులస్తులు మానవతాదృక్పదంతో వెంకటేష్ కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలను జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం చేతుల మీదుగా వేంకటేష్ తండ్రి నిట్టూ(బీర్న) రాజయ్య కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెందొలి కురుమ కుల పెద్ద దామరకొండ రాయమల్లు, చిర్రం గోవర్ధన్, ఎత్తిని సత్యయ్య, ఎత్తిని చిన్నయ్య, మరియు నర్లపూర్ కులస్తులు గుంట కొమురయ్య బండి శంకర్ కోరే సాగర్ వివిధ గ్రామాల నుండి వచ్చిన కుల పెద్దలు కొమ్ము సమ్మయ్య, అరె కుమార్, ఉ మ్మళ్ల రాజయ్య, అరె ఆనంద్, కులస్తులు బంధువులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు యుద్ధ ప్రాతిపదికన విత్తనాలు సరఫరా చెయ్యాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని కలిసిన బోథ్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే లు

ఆదిలాబాద్ బ్యూరో మే 29, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లాలో పత్తిని సా గు చేసే రైతులు అధికంగా ఉ న్నారని వారు ప్రధానంగా విత్త నాల కొరత ను ఎదుర్కొంటు న్నారని తక్షణమే పత్తి రైతుల కు సరిపడా విత్తనాలు సరఫరా చేయాలని బోథ్ అదిలాబాద్ ఎమ్మెల్యేలు



కోరారు.జిల్లాలోని పత్తి రైతుల సమస్య లపై సచి వాలయం లో బుధవారం ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదిలాబాద్ ఎమ్మె ల్యే పాయల్ శంకర్, బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ లు కలిసి వి నతిపత్రం సమర్పించారు. బు ధవారం ఉదయం సచివాల యంలో చీఫ్ సెక్రెటరీ ని వ్యక్తి గ తంగా కలిసి ఆదిలాబాద్ జిల్లా లో 4.50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు అవుతుందని, దీనికి గా ను 11 లక్షల పై చీలుకు పత్తి విత్తన సంచులు ఆదిలాబాద్ జిల్లాకు అవసరమవుతాయని అందులో ప్రధానంగా రాసి కంపె నీకి చెందిన ఆర్సిహెచ్ 659 ర కాన్ని విత్తడానికి ఇక్కడ రైతు లు అధికంగా మొగ్గు చూపుతు న్నారని ఆయన తెలిపారు. ఆ దిలాబాద్ నేల స్వభావానికి ఈ వంగడం అనుకూలంగా ఉం టుందని, అతివృష్టి, అనావృష్టి పరిస్థితులను సైతం తట్టుకొని రైతులకు అధిక దిగుబడి వ స్తుందని, కాబట్టి రైతులంతా ఈ రకం ఎక్కువగా వాడుతారు అ ని, ఈ కారణంగ ఆర్ సి హెచ్ 659 కు లింక్ చేస్తూ రాసి సీడ్స్ కంపెనీ వేరే రైతులు అంట గట్ట డానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు, ఈ పరిస్థితి రైతుల్లో గందరగోళాన్ని సృష్టిస్తుందని, ఇది అదునుగా భావించి ఆది లాబాద్ లోని డీలర్లు రైతులు ఇష్టపడని వంగడాలని అంట గట్టడానికి సిండికేట్ గా మారి రైతులను ఇబ్బంది పెడుతున్నా రు అని ఆయన అన్నారు. వ్య వసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారు ల సమక్షంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పరిచి డీల ర్లకు అవగాహన కల్పించిన కా నీ వారు అధికారుల ఆదేశాల ను బేఖాతరు చేస్తూ రైతులను మోసం చేయడానికి సిండికేట్ గా ఏర్పడ్డారని ఆయన చీఫ్ సెక్రటరీకి వివరించారు. ఈ విషయంలో సచివాలయం చొరవ తీసుకొని రాసి సీడ్స్ కంపెనీ తో మాట్లాడి ఏకకాలం లో రెండున్నర లక్షల పత్తి బ్యా గులను యుద్ధ ప్రాతిపదికన ఆదిలాబాద్ జిల్లాకు సరఫరా అయ్యేలా చూడాలని చీఫ్ సెక్రటరీ ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు, లేని పక్షంలో రై తులు ఆందోళనకు దిగేఅవ కాశం ఉందని అన్నారు. చీఫ్ సెక్రటరీ కలిసిన వారిలో బోద్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కూడా ఉన్నారు.

# కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలి

## బిఆర్ఎస్ 10 ఏళ్ళు అధికారం లో ఉండి రైతులకు ఎం చేసిం ది ?
## నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోండి :
## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఆదిలాబాద్ బ్యూరో మే 29, (ప్రజా జ్యోతి) గతంలో 10 ఏళ్ళ పాటు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి రైతుల సంక్షేమానికి ఎం చేసిందో కేటీఆర్ సమాధానం చెప్పాలని ఖానాపూర్ నియో జకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశం లో మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. ఆదిలా బాద్ లో రైతుల పై లాఠీ ఛార్జి జరిగిందంటూ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లే ప్రయ త్నం చేస్తున్నారని, ఆ తప్పుడు ప్రచారాన్ని మాను కోవాలన్నా రు. రైతులను నమ్మించి మోసం చేసి జైలుకు పంపింది మీ ప్రభు త్వం కాదా అని ప్రశ్నించారు. గ తంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల కు ఎరువులను అందజేస్తామని మోసం చేసిందని, రైతుల గురిం చి మాట్లాడే అర్హత మీకు లేద న్నారు. కేటీఆర్ ప్రభుత్వంపై చే స్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతుల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నా రు. ఆగస్టు 15 లోపు రైతుల రుణాన్ని మాఫీ చేస్తామన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే వా రిపై పోలీసు, వ్యవసాయ అధి కారులు కఠిన చర్యలు తీసుకో వాలన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైన నకిలీ విత్తనాలు అ మ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, మండల కాం గ్రెస్ పార్టీ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.



# అడ్డాకుల గ్రామపంచాయతీలో కోట్లలో అవినీతి?



**2 కోట్లని కొంతమంది.. 3 కోట్లని మరి.కొంతమంది..**


**ఓకే ఎం.బి నెంబర్ పై రెండు బిల్లులు .. కిలో బెల్లం 13 వందల 50 రూపాయలు**

**లీటర్ పెట్రోల్ ధర 125 రూపాయలు.. అసలు జరిగిన అవినీతి ఎంత?**


దేవరకద్ర, మే 29 (ప్రజా జ్యోతి)
2019-20 సంవత్సరంలో గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులు 1 కోటి 56 లక్షల 18 వేల 823 రూపాయలు, అయితే దీనికి ఖర్చు చేసిన మొత్తం లెక్కలలో చూపలేదు. 2020-21 సంవత్సరంలో గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులు 1 కోటి 61 లక్షల 70 వేల 756 రూపాయలు, దీనికి ఖర్చు చేసిన మొత్తం 1 కోటి 60 లక్షల 27 వేల 241 రూపాయలు, 2021- 22 సంవత్సరంలో గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు 1 కోటి 57 లక్షల 1 వెయ్యి 061 రూపాయలు, దీనికి ఖర్చు చేసిన మొత్తం 1 కోటి 60 లక్షల 27 వేల 241 రూపాయలు, 2022 - 23 సంవత్సరంలో గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులు 1 కోటి 22 లక్షల 15 వేల 219 రూపాయలు, దీనికి ఖర్చు చేసిన మొత్తం 1 కోటి 6 లక్షల 25 వేల 584 రూపాయలు చూపించారు. 4 సంవత్సరాలలో గ్రామపంచాయతీకి వచ్చిన మొత్తం నిధులు 5 కోట్ల 97 లక్షల 05 వేల 859 రూపాయలు కాగా దీనికి ఖర్చు చేసిన మొత్తం 2 కోట్ల 90 లక్షల 80 వేల 114 రూపాయలు చూపించారు. 3 కోట్ల 6 లక్షల 25 వేల 745 రూపాయలకు లెక్కలు లేవని సమాచార హక్కు ప్రచార వేదిక కన్వీనర్ కోయిని వెంకన్న గత సంవత్సరం వాట్సాప్ గ్రూపులలో పెట్టి హల్ చల్ చేశారు. సమాచారం తప్పని నిరూపిస్తే జైలుకు వెళ్లడానికి సిద్ధమని సవాల్ చేశారు. అప్పట్లో అడ్డాకుల గ్రామంలోని ప్రజలు ఎవరు నమ్మలేదు. గత నెల రోజుల క్రితం అడ్డాకుల గ్రామానికి చెందిన ఒక వ్యక్తి సమాచార హక్కు చట్టం ద్వారా గ్రామ పంచాయతీకి చెందిన పూర్తి సమాచారాన్ని తీసుకుని రెండు కోట్ల పైన అవినీతి జరిగిందని కొంత సమాచారాన్ని మాత్రమే వాట్సప్ గ్రూపులలో పెట్టారు. అయితే అడ్డాకుల గ్రామపంచాయతీలో ఎన్ని కోట్ల అవినీతి జరిగిందో పూర్తి సమాచారం అందలేదు. 01-01-2019 నుండి 01-01-2022 వరకు పారిశుధ్యం కొరకు ఖర్చు చేసిన నిధులు 1 కోటి 39 లక్షల 59 వేల 275 రూపాయలు చూపించారు. దీంట్లో అవినీతి జరిగిందని

> **అంతా బాపనోళ్ళమే.. మరి కోడి ఎక్కడ పోయింది...అన్న చందంగా అడ్డాకుల గ్రామపంచాయతీ అవినీతి ఒక్కొక్కటిగా బయటికి వస్తుంది. అడ్డాకుల గ్రామపంచాయతీలో రెండు కోట్ల అవినీతి జరిగిందని కొందరు, మూడు కోట్ల అవినీతి జరిగిందని మరికొందరు వాట్సాప్ గ్రూపులలో సమాచారాన్ని పెట్టడంతో గ్రామంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పార్లమెంట్ ఎన్నికలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బిజీగా ఉండడంతో గ్రామంలోని సాధారణ పౌరులు ప్రతినిత్యం ఈ విషయాల గురించి మాట్లాడుకుంటున్నారు.**

ప్రజలు ఆరోపిస్తున్నారు. పల్లె ప్రగతి కార్యక్రమాలలో గ్రామంలోని పాడుబడిన గుంతలు, బావులు, పూల్చడంతో పాటు సొంత పాట్లలో మొలిచిన కంప చెట్లు తొలగించడానికి గ్రామపంచాయతీ నుండి నిధులు ఖర్చు చేసినట్టు లెక్కలు చూపించారు. అయితే చాలామంది లబ్ధిదారులతో డబ్బులు తీసుకుని పాడుబడిన బావులు, గుంతలు, పూడ్చడంతో పాటు స్వంత ప్లాట్లలో కంప చెట్లు తొలగించారని ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామపంచాయతీ మెయిన్టెనెన్స్ కొరకు లక్షల రూపాయలు ఖర్చుచేసినట్టు రికార్డులలో నమోదు చేశారు. కిలో బెల్లం 13 వందల రూపాయలు, లీటర్




పెట్రోల్ 125 రూపాయలు, ఖర్చు చేసినట్టు లెక్కలు చూపించారు. నిజానికి 13 వందల రూపాయలకు కిలో బెల్లం, 125 రూపాయలకు లీటర్ పెట్రోల్ ఎప్పుడైనా అమ్మారా..... అని ప్రజలు విమర్శిస్తున్నారు. యూత్ క్లబ్, జిమ్ము మెటీరియల్, చిన్నపిల్లల పార్క్ కొరకు 6 లక్షల 60 వేల రూపాయలు, గ్రామపంచాయతీలో ఇంటర్నెట్ సౌకర్యం కొరకు లక్ష రూపాయలు, ఖర్చు చేశారు. నిజానికి అడ్డాకుల గ్రామంలో యూత్ క్లబ్, జిమ్ మెటీరియల్, చిన్నపిల్లల పార్క్ ఎక్కడ కనిపించదు. ఓకే నంబర్ ఎం. బి. పై వాటర్ ట్యాంక్ రిపేరు కొరకు



1 లక్ష 72 వేలు, 1 లక్ష 57 వేలు డ్రా చేశారు. అడ్డాకుల బస్టాండ్ ఆవరణలో దాతలు తమ సొంత డబ్బులతో సిమెంట్ బెంచీలు వేశారు. వాటిని గ్రామపంచాయతీ నిండి వేసినట్లు రెండు లక్షల రూపాయలు డ్రా చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. స్మశాన వాటికి దగ్గర 3 లక్షల రూపాయలతో సోలార్ పవర్ ప్లేట్ లు ఏర్పాటు చేసినట్లు రికార్డులలో నమోదు చేశారని, అక్కడ చూస్తే ఎలాంటి సోలార్ ప్లాంట్లు లేవని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికీ అడ్డాకుల గ్రామ పంచాయతీలో ఎన్ని కోట్ల రూపాయల అవినీతి జరిగిందో అధికారులు ఎంక్వయిరీ చేస్తే తప్ప అసలు విషయాలు బయటికి వస్తాయని, దీనిపై అదికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలి

– సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి

వనపర్తి టౌన్, మే 29(ప్రజా జ్యోతి):
తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు భారాస శ్రేణులు ఘనంగా నిర్వహించాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన నివాసంలో బుధవారం తెలంగాణ ఆవిర్భావ



దినోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 14 ఏండ్ల ఉద్యమ సమయంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రం సాధించి కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపారని పేర్కొన్నారు. ఆంధ్ర పాలకుల బానిస పాలన నుండి కెసిఆర్ చావు నోట్లో తలకాయ పెట్టి స్వతంత్ర తెలంగాణ సాధించి ఎందరో అమరవీరుల త్యాగ ఫలితాలను ప్రజలకు వివరించాలని కోరారు. మూడు రోజుల పాటు ఘనంగా ఉత్సవాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసారు. ఈ సన్నాహక సమావేశంలో భారాస జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, కురుమూర్తి యాదవ్, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికబద్ధంగా చదివి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలి : జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 29 : ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ప్రణాళికతో ఇష్టంగా చదివి విజయం సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ అన్నారు.బుధవారం ఐడిఓసి లోని తన ఛాంబర్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రూప్ - 1 ప్రిలిమ్స్ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ను అందజేశారు.ఈ



సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లాలో ఇప్పటికే బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 60 మంది అభ్యర్థులకు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.ఉచితంగా పంపిణీ చేసిన మెటీరియల్ లోని అంశాలను కూడా క్షుణ్ణంగా చదివి ప్రిలిమ్స్ పరీక్షను అభ్యర్థులు మంచిగా రాయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిని శ్వేతా ప్రియదర్శిని,స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చనిపోయిన బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి మే 29(ప్రజాజ్యోతి):
కల్వకుర్తి మండలం జిలేళ్ళ గ్రామానికి చెందిన పెరుమాళ్ళ కృష్ణ అనారోగ్యంతో మరణించడం జరిగింది . వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృశ్య వారి



కుటుంబానికి కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, ఆధ్వర్యంలో 10,000రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్, ముత్యాల రమేష్, గుమ్మకొండ ఆనంద్,గుమ్మ కొండా విష్ణు,గుమ్మకొండ లవ కుమార్, కొప్పుల శివ, నాప శివ సేన, గుమ్మకొండ వినయ్, గుమ్మకొండ లక్ష్మయ్య, గుమ్మ కొండా చిన్న రాములు,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి టౌన్, మే 29 (ప్రజా జ్యోతి):
పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో పదవ తరగతి అడ్వాన్స్



సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్, 3 నుండి ప్రారంభమయ్యే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ భద్రత, బందోబస్తు ఏర్పాట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర ఏర్పాట్లు పక్కగా ఉండాలన్నారు. పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు 964 మంది విద్యార్థులు హాజరు కేవలం వన్ సమయానికి కానున్నందున వనపర్తి లో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్టిసి బస్సులు సమయానికి నడపాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మౌలిక వసతుల తో పాటు ప్రథమ చికిత్స కిట్ల తో ఏ ఎన్.యం. , ఆశా వర్కర్లను నియమించాలని వైద్య అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరుగనున్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేయాలని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచె విధంగా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో సి.సి టి.వి కెమెరాలు ఉండేవిధంగా చూడాలని తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ప్రత్యక్షంగా హాజరు కాగా అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఇతర శాఖల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చుదాం : జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 29 :
జోగులాంబ గద్వాల జిల్లాను గంజాయి,మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం ఐ డి ఓ సి లోని తన ఛాంబర్ లో మాదక ద్రవ్యాల నిర్మూలనకు నార్కోటెక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో సంబంధిత అధికారులతో మాట్లాడారు. జిల్లాలో నిషేధించబడిన మత్తు పదార్థాల సరఫరా లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాలలు, కళాశాలల వద్ద డ్రగ్స్ ను విక్రయించకుండా పూర్తి నిఘా పెట్టాలన్నారు.జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు.మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే నష్టాలపై జూన్ చివరి వారంలో ప్రతి మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మత్తు పదార్థాలను ప్రజలు వినియోగించకుండా,యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో ఆర్.డి.ఓ రామ్ చందర్,డి.ఎస్.పి సత్య



నారాయణ,ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్, డీ.డబ్ల్యు.ఓ సుధారాణి, ఎఫ్.ఆర్.ఓ.దేవరాజు,డి.సి.పి.ఓ నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

– ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అత్యధికంగా చేరేలా చర్యలు

– జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి టౌన్, మే 29 (ప్రజా జ్యోతి):
జూన్ 3 నుండి 19 వరకు జరిగే బడిబాట కార్యక్రమం ద్వారా అత్యధిక విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఐ.డి ఒ.సి కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాటశాల, మన ఊరు మనబడి కింద చేపడుతున్న మరమ్మతు పనులు, ఏకరూప దుస్తులు, పుస్తకాల పంపిణీ, బడిబాట కార్యక్రమం పై విద్యాశాఖ అధికారులతో పాటు ఇంజనీరింగ్, జడ్పి సి. ఈ. ఒ, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 3 నుండి బడిబాట కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతున్నందున విద్యార్థుల నమోదు భారీగా జరగాలని ఆదేశించారు. బడి బయట పిల్లలు ఉండకుండా చూడాలన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు పూర్తి చేయడం తో పాటు బడిబాట కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో



విద్యార్థులను అత్యధికంగా చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలల్లో సైతం విద్యార్థులను చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యేసరికి ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాటశాల, మన ఊరు మన బడి ద్వారా చేపడుతున్న పాటశాల మరమ్మతు పనులపై అధికారులతో క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. పనుల నాణ్యత విషయంలో ఎట్టిపరిస్థితుల్లో రాజీ పడేది లేదన్నారు. కే.జి.బి.వి లు, సంక్షేమ పాఠశాలల్లో సైతం అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మరమ్మతు పనులు, మౌలిక సదుపాయాలు, పుస్తకాల పంపిణీ, ఏకరూప దుస్తుల పంపిణీ, బడిబాట కార్యక్రమం పై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, జడ్పి సి. ఈ. ఒ యాదయ్య, డి.ఆర్డీఓ నాగేంద్ర, డి. ఈ లు, ఏ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేయాలి

-ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నాగర్కర్నూల్(ప్రజాజ్యోతి ప్రతినిధి) మే29:
కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల



సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగడం జరుగుతుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సింగిల్ విండోలు, రైతు సంక్షేమానికి అనుగుణంగా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని తాడూరు సింగిల్ విండో చైర్మన్ గా రాంచంద్రారెడ్డిని నియమిస్తూ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే





రాజేష్ రెడ్డి ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తే ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు రైతు సంక్షేమానికి అనేక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. రైతుల పక్షపాతిగా నూతన చైర్మన్ పనిచేసే రైతుల ప్రయోజనాలను కాపాడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రోహిణి గోవర్ధన్ రెడ్డి ఎంపీటీసీ రేణుక ముఖ్య నాయకులు భగవంతు రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## పలు గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్

– మరమ్మతు, మౌలిక సదుపాయాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశం

వనపర్తి టౌన్, మే 29 (ప్రజా జ్యోతి):
పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేనాటికి పాఠశాలల్లో మౌలిక వసతులు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం పానగల్ మండల పరిధిలోని దావాజీ పల్లి, దొండాయి పల్లి, రాయిని పల్లి గ్రామాల్లో సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను





పరిశిలిలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన మరమ్మతు పనులు, మౌలిక సదుపాయాలు వేగవంతంగా పూర్తి చేయడమే కాకుండ నాణ్యతతో కూడిన పనులు జరగాలని ఆదేశించారు. తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్లు సహా చిన్న చిన్న మరమ్మతు పనులు పూర్తి చేయాలని సూచించారు. దావాజీ పల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ రికార్డులను పరిశీలించారు. గుడ్లు, పాలు తదితర సామాగ్రి నిల్వలను పరిశీలించారు.
జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిబాయి, ఎంపీడిఓ కోటేశ్వర్, ఎంపీఓ రఘురామ్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, పంచాయతి కార్యదర్శి శ్రీకాంత్, ఏపీఓ కురుమయ్య, ఇంజనీరింగ్ అధికారుల్లీ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డిని సన్మానించిన బ్రహ్మకుమారిస్

నాగర్ కర్నూల్ జిల్లా( ప్రజా జ్యోతి ప్రతినిధి) మే 29:
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో బుధవారం ప్రజాపిత బ్రహ్మకుమారి ఐశ్వర్య విశ్వవిద్యాలయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డికి ఘనంగా శాలువా కప్పి మెమొంటో ఇచ్చి బ్రహ్మకుమారీస్ సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని బ్రహ్మకుమారీస్ కి ఆయన భరోసా కల్పించారు. సమాజంలో బ్రహ్మకుమారి చేస్తున్న సేవలు వేల కట్టలేవని తద్వారా బ్రహ్మరిస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు



## ఆర్థిక సహాయం అందజేసిన చల్లా సుధీర్ రెడ్డి



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి ( ప్రజాజ్యోతి ) :** తాటికొండ గ్రామంలోని 6వ వార్డు లో ఇటీవల మారపాక రాజయ్య మరణించగా బుధవారం స్టేషన్ ఘనపూర్ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారిని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మారపాక రాములు, కాంగ్రెస్ ఉప అధ్యక్షులు మారపాక యాదగిరి, మాజీ వార్డు మెంబర్ మారపాక రేణుక ఎల్లస్వామి, గ్రామ పెద్దలు మారపాక శ్రీనివాస్, మారపాక ప్రభదాసు, మారపాక ప్రభాకర్, మారపాక రమేష, యూత్ నాయకులు మారపాక శ్రీధర్, మారపాక సంపత్, మారపాక యాకయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం, వడ్ల అక్రమ రవాణా చేస్తే చర్యలు

**విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సివిల్ సప్లై స్పెషల్ ఆఫీసర్**



**కాళేశ్వరం మే29.(ప్రజాజ్యోతి)** కాళేశ్వరం అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద విజిలెన్స్ అండ్ ఇన్ఫోర్స్మెంట్ సివిల్ సప్లై స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు .తెలంగాణ నుంచి మహారాష్ట్రకు పిడిఎస్ బియ్యం, మహారాష్ట్ర నుంచి తెలంగాణకు వడ్ల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సివిల్ సప్లై స్పెషల్ ఆఫీసర్ లక్ష్మిరెడ్డి తెలిపారు. ఆయన బుధవారం చెక్ పోస్ట్ వద్ద రిజిస్టర్ లను పరిశీలించారు. వాహనాల రాకపోకలపై అప్రమత్తంగా వ్యవహరించాలని అక్కడి ఉద్యోగులకు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓఎస్డీ ప్రభాకర్ ఆదేశాలతో తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ నుంచి మహారాష్ట్రకు పిడిఎస్ బియ్యం రవాణా చేసిన వారిపై కేసు నమోదు చేస్తామని అలాగే అక్రమ రవాణాలకు పాల్పడిన వారిపై కూడా కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు బార్డర్ పైన అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు పేర్కోన్నారు ఆయన వెంట ఎస్సై జంగయ్య ఉన్నారు.

## రావులపల్లిలో మంచినీటి కరువు

**మండల కేంద్రంలో ఉన్న పట్టించు కోని అధికారులు**



**రేగొండ (ప్రజాజ్యోతి )** రేగొండ మండల కేంద్రం రావులపల్లి గ్రామం హరిజన వాడలో ఉన్న చేతి పంపు గత కొన్నిరోజులుగా పనిచేయక పోవడం వల్ల మంచినీటికి ఇబ్బంది పడుతున్నామని, అధికారులకు తెలిపిన ఎవరు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా పై అధికారులు స్పందించి చేతి పంపు మరమ్మతులు చేపించి దాహార్తిని తీర్చాగలరని కాలనీ వాసులు కోరారు.

## కొండగట్టుకు హనుమాన్ దీక్ష దారులు



**కేసముద్రం, మే 29(ప్రజా జ్యోతి):** మండలంలోని క్యాంపు తండ గ్రామ పంచాయతీ పరిధి వనాలకుంట తండాకు చెందిన హనుమాన్ దీక్ష దారులు శివాలయం లో బుధవారం నారాయణపురం గ్రామానికి చెందిన వాస్తు జ్యోతిష్య పురోహితులు తాడూరిఉమేష్ శర్మ దివ్య హస్తములచే ఇరుముడి ధరించి కొండగట్టు కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు. ఈ మేరకు ఉమేష్ శర్మ శివాలయంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు చేశారు.ఈ కార్యక్రమంలో జాటోత్ గణేష్, నునవత్ పంతులు, యోహాన్, బానోత్ వెంకన్న ఉన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో చదవాలి

**సంగెం, మే 29,(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో మార్గం స్వచ్ఛంద సేవ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వేసవి వ్యక్తిత్వ వికాస శిక్షణ శిబిరంలో సెర్ఫ్ సిసి, ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ బొజ్జ సురేశ్ జ్యోతి దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా.బొజ్జ సురేశ్ జ్యోతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అనాధ బాల, బాలిక పిల్లలకు, నిరుపేద, పేద పిల్లలకు, వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, లాంగ్ నోట్ బుక్స్, స్టేషనరీ, పెన్నులు, స్వీట్స్, బిస్కెట్లు, కూల్ వాటర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొజ్జ సురేశ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని అన్నారు. విద్యార్థి దశలోనే మంచి అలవాట్లు నేర్చుకోవాలన్నరు.

# పెండింగ్ బిల్లులు చెల్లించడానికి సీతక్క పెద్దక్క పాత్ర పోషించాలి

**- సర్పంచులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ అక్క సీతక్క సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి మీ తమ్ములమైన(మాజీ సర్పంచులను)మమ్మల్ని ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసి అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సర్పంచులు తమ సేవల ద్వారా ప్రతి పల్లెను పట్టణాలుగా తీర్చిదిద్దుతామని,రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా,టార్గెట్ లు పెట్టి మరీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు సర్పంచులు స్వంత నిధులతో చేపించారని ఆవేదన వ్యక్తం చేశారు. వైకుంఠదామాలు,పల్లె ప్రకృతి వనాలు,బృహత్ వనాలు,రైతు వేదికలు,క్రీడా ప్రాంగణాలు,హరితహారం మొక్కల నర్సరీ,సెగ్రిగేషన్ షెడ్లు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రగతి,కంటి వెలుగు, గ్రామపంచాయతీ భవనాలు, స్కూల్,ఆసుపత్రి మరమ్మతులు, అంగన్వాడీలో సౌకర్యాలు, రీడింగ్ రూంలు ఇలా ఒక్కటేమిటి అన్ని పనులు చేశాం,తమ పనితీరు వలన దేశంలో 20 అవార్డుల్లో 19 అవార్డులు తెలంగాణ గ్రామ పంచాయతీలకు వచ్చాయని తెలిపారు.పెండింగ్ బిల్లులు రాక,తెచ్చిన అప్పులు తీర్చ లేక కొంతమంది సర్పంచులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు.కుటుంబాలు చిన్నాభిన్నమై అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు.గత ప్రభుత్వంలో మండలానికి ఒక ప్రభుత్వ అధికారాన్ని నియమిస్తే తాను సర్పంచ్లపై చలామణి చేసి అనేక రకాలుగా అభివృద్ధి పనులను చేపించిన ఖర్చులను ప్రభుత్వానికి తెలియనీయకుండా అధికారులు ప్రభుత్వాన్ని పక్కదారి పట్టించారని ఆవేదన చెందారు.అసెంబ్లీ ఎన్నికల ముందు ఇప్పటి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాదయాత్ర చేసినప్పుడు సర్పంచుల బాధలు చెబితే మా ప్రభుత్వం వచ్చాక తప్పకుండా పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని అన్నారని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు దాటినప్పటికీ మమ్మల్ని ఆదుకున్న పాపాన పోలేదని,పలుసార్లు సచివాలయంకు వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కోవిడ్ సమయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారు.మా సర్పంచుల కాలాన్ని ఒక సంవత్సరం పొడిగించండి, అదేవిధంగా పెండింగ్ బిల్లులను ఇప్పించండని మొరపెట్టుకున్నాం..అయినా స్పందించకుండా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించారని తెలిపారు. హైదరాబాదులోని తెలంగాణ అమరవీరుల గన్ పార్క్ వద్ద సర్పంచులు ప్రాణ త్యాగాలను చేయకుండా పోరాటాలు చేసి పెండింగ్ బిల్లులను తెప్పించుకుందామని ప్రమాణం చేశామన్నారు. అదేవిధంగా మొట్టమొదటి సారిగా ములుగు జిల్లాలో మొదలు పెట్టామని,అందుకు ములుగు ప్రాంతం ఆదివాసీ బిడ్డ మాఅక్క మంత్రి సీతక్క అన్నదమ్ములమైన సర్పంచులను ఆదుకుంటుందన్న నమ్మకంతో ఇక్కడి నుండే ఈ పోరాటాన్ని ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం తమ బిల్లులు చెల్లించకుండా స్థానిక సంస్థల ఎన్నికలను జరపాలని చూస్తే మాత్రం, మా సర్పంచులు ప్రాణ త్యాగాలకు కూడా సిద్ధంగా ఉంటామని,పెండింగ్ బిల్లును చెల్లించే వరకు ప్రభుత్వంపై తిరుగుబాటు పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాప పవన్, కార్యదర్శి దాసరి రమేష్, సర్పంచులు మద్దవేని రాములు,లత - నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టాలి




ఏఐకేఎఫ్ మండల అధ్యక్షులు గోనె రామచందర్

**సంగెం,29,(ప్రజా జ్యోతి):** నకిలీ విత్తనాలు ఎరువులు రైతులకు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపించాలని అఖిల భారత కిసాన్ ఫ్రెడరేషన్ మండల అధ్యక్షులు కామ్రేడ్ గోనే రామచందర్ అన్నారు. మండలంలోని కుంటపల్లి గ్రామంలో అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ రైతు సంఘం మండల కమిటీ రౌతు శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షులు గోనే రామచందర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులు రైతులకు అమ్మిన వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపించాలని అన్నారు. కల్తీ విత్తనాలను, మందులను ప్రభుత్వం అరికట్టాలని రైతులకు అందించే విత్తనాలు, ఎరువులు సకాలంలో నాణ్యమైనవి అందించి రైతులను నకిలీ విత్తనాల నుండి కాపాడాలని అన్నారు. ప్రధాన పంటగా ఉన్న పత్తి కంది మొక్కజొన్న వంటి విత్తనాలను సబ్సిడీతో సరఫరా చేయడం వల్ల రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. పత్తి విత్తన కంపెనీలు నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టి మోసం చేసే అవకాశం ఉంది. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తమై విత్తనాల షాపుల షాపులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే నకిలీ విత్తనాలు డీలర్ల దగ్గరికి చేరడం జరిగిందని వాటిని గుర్తించి ప్రభుత్వ యంత్రాంగం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, జక్క అశోక్, మల్లయ్య, కొమురయ్య, జక్క సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ అనంతరాములుకు ఆర్థిక సహాయం

*** రూ. లక్ష అందజేసి మానవత్వం చాటుకున్న గ్రామస్తులు**



**కేసముద్రం, మే 29(ప్రజా జ్యోతి):** కల్వల గ్రామానికి చెందిన కేసముద్రం మాజీ వైస్ ఎంపీపీ మూరగుండ్ల అనంతరాములు అనారోగ్యంతో రెండు రోజుల క్రితం హన్మకొండలోని పినాకిల్ హాస్పిటల్ లో చేరి చికిత్స పొందుతుండగా బుధవారం గ్రామ మాజీ సర్పంచ్ గంట సంజీవ రెడ్డితో గ్రామానికి చెందిన నాయకులు అనంతరాములును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వైద్యాఖర్చుల నిమిత్తం సంజీవ రెడ్డి 10 వేల రూపాయలు, గ్రామస్తులు సేకరించిన విరాళాలు లక్ష రూపాయలను అనంత రాములు కుటుంబసభ్యులకు అందించి మానవత్వం చాటుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో గండి శ్రీనివాస్, మోడెం వెంకటేశ్వర్లు, నాయకులు చింతనూరి చిన్న వెంకన్న, సుంకరి వెంకన్న, పొడేటి దినేష్, కొంతం శరత్ పటేల్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో కాంగ్రెస్ మండల నాయకులు కోఆర్డినేటర్లు



**రాయపర్తి మండలం మే 29 (ప్రజా జ్యోతి):** స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండలం, కేశవపురం గ్రామంలో బుదవారం కేశవపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ చిలుముల రాజశేఖర్ చెల్లెలు విజయ-రాజు ల వివాహం పద్మావతి కాన్వెన్షన్ హాల్ (స్టేషన్ ఘనపూర్)లో జరుగగా, వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు-ఈదులకంటి రవీందర్ రెడ్డి కేశవపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ఘాజే సుధాకర్ మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్ రాయపర్తి సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉబ్బనీ నవీన్ కాట్రపల్లి గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కందుకూరీ నరేందర్ జగన్నధపల్లి గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ -కందుకూరి రవి భూరహన్ పల్లి గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కప్పల అనిల్ కుమార్ నాయకులు ఉల్లేగుల నర్సయ్య, గాజుల నరేందర్, మద్దేలా కొమ్ములయ్య, గర్వెందుల భాస్కర్, ముక్కెరా సంతోష్, భూక్యా రవి,డీజే శ్రీను, పీరాని ప్రవీణ్, కోలా అనిల్ తదితరులు పాల్గొన్నరు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

**- మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్**



**ఎల్కతుర్తి, మే29(ప్రజా జ్యోతి):** కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జయపాల్ రెడ్డి ప్రమాదవశాత్తూ మరణించగా పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా మంజూరైన 2 లక్షల చెక్కును అయన నామిని ఆయన భార్య లక్ష్మి కి కుటుంబసభ్యుల సమక్షంలో సతీష్ కుమార్ అందించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవడంతో పాటు వారు ప్రమాదవశత్తు మరణిస్తే వారి కుటుంబానికి అండగా ఉండేందుకు పార్టీ ద్వారా రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు మహేందర్, ఎంపీటీసీ కడారి రాజు, హుజురాబాద్ మార్కె ట్ కమిటీ డైరెక్టర్ మహేందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషు తదితరులు పాల్గొన్నారు.

## సోమారపు వంశీయుల వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం




**కేసముద్రం, మే 29(ప్రజా జ్యోతి):** సోమారపు వంశీయుల వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం బుధవారం జరుగగా వ్యవస్థాపక అధ్యక్షుడు సోమారపు వీరస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో వరంగల్, మహబూబాబాద్, జనగాం కమిటీలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమారపు శ్రీరాములు మాట్లాడుతూ మన యొక్క వంశం జనగామ జిల్లా ఏడున్నతల గ్రామం నుండి పురుడు పూసుకుని రంగాపురం, దంతాలపల్లి, వివిధ మండలాల్లో వ్యాప్తి చెంది ఉంది. వీరందరిని ఒక వేదికపై ఏకం చేయుటకు నడుము బిగించి ముందడుగు వేసిన సోమారపు వీరస్వామికి కృతజ్ఞత తెలిపారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఒక వేదికపై కలబోతున్న గొప్ప పండుగ అన్నారు. మనిషి పుట్టడం గిట్టడం సహజం కానీ వంశీలను ఒక వేదికపై నిలపడం గొప్పతనం అని కొనియాడారు. సోమార్పు వంశీయుల గెట్ టుగెదర్ ప్రోగ్రామను వంశీలంతా ఏకమై విజయవంతం చేయాలనిఅన్నారు. ఈ సందర్భంగా వీరంతా కేసముద్రం అంబేద్కర్ సెంటర్లో గల రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సమావేశం అయ్యారు. ఇట్టి సమావేశ కమిటీలకు అమీనాపురం. ఇంటికన్నె. తాళ్లపూస పల్లి, కేసముద్రం టౌన్ గ్రామాల సోమారపు వంశీయులు శ్రీరాములు హైదర్, ఈశ్వర్, యాకన్న, ఎల్లయ్య, మదర్, వెంకటయ్య పాల్గొన్నారు..

## రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు



జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి .ఉష. కల్తీ విత్తనాలు అమ్మినచో ఎరువులు విత్తనాల విక్రయించే షాపులపై, యాజమాన్యంపై కఠిన చర్యలు.రైతులు ప్రాంతానికి తగినట్లు విత్తనాలను ఎంచుకోవాలి. వరి కంటే ముందు పచ్చి రొట్ట పైరును వేసుకోవాలి. రాయపర్తి మండలం లోని రాయపర్తి, కొండూరు, మైలారం, మహబూబునగర్, పెరి కెడు గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారి బుదవారం సందర్శించి వివిధ పంటలలో రైతులు మన ప్రాంతానికి అనువైన విత్తనాలను ఎంచుకోవాలని సూచించారు. ఆలాగే విత్తనాలు, ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి నాణ్యత లేని, కల్తీ విత్తనాలు అమ్మినచో సంబంధిత డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.ఈ సందర్శనకు డి.ఉష, జిల్లా వ్యవసాయ అధికారి,పి. సారంగం, కన్సల్టెంట్ జాతీయ ఆహార భద్రత మిషన్, ఉమ్మడి వరంగల్ జిల్లా, సి. హెచ్. కృష్ణా రెడ్డి, వ్యవసాయ అధికారి టెక్నికల్, జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం, వరంగల్, వీర భద్రం , మండల వ్యవసాయ అధికారి, రాయపర్తి , వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు విత్తన ఎంపిక, కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. విత్తన ఎంపిక, కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు: వరి కంటే ముందు పచ్చి రొట్టె పైరు తప్పనిసరిగా వేసుకోవాలి. వరి ని వీలైనంతవరకు నేరుగా నారు మడి లేకుండా వెద జల్లే పద్ధతిలో సాగు చేయాలి. రకాల ఎంపిక కన్నా కూడా పంటల యాజమాన్యం చాలా ముఖ్యం. రైతులెవరు తొందరపడి విత్తుకోకూడదు 65-70 ఎం ఎం వర్షం కురిసిన తర్వాతనే విత్తనం వేయాలి. . ప్రతిలో కందిని అంతర పంటగా సాగు చేయాలి.

ఫేక్ కాగితాలు సృష్టించి భూమి కబ్జా,

## బాధితురాలు న్యాయం చేయాలంటూ ఆవేదన

**శాయంపేట మే 29 ప్రజా జ్యోతి :** ఫేక్ కాగితాలు సృష్టించి కబ్జా చేసిన సంఘటన మండలంలోని కాట్రపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాలైన సంఘాల చంద్రమ్మ తెలిపిన వివరాల ప్రకారం కాట్రపల్లి గ్రామంలో ఆమెకు ఉన్నటువంటి ఎకరం 20 గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన రేణిగుంట్ల శంకర్ అనే వ్యక్తికి గత నాలుగు సంవత్సరాల నుండి కౌలుకు ఇచ్చినట్లు తెలిపారు.రెండు సంవత్సరాల కౌలు డబ్బులు యథావిధిగా ఇచ్చాడు, కానీ మిగతా రెండు సంవత్సరాల కౌలు డబ్బులు ఇవ్వకుండా నన్ను తిప్పించుకుంటూ తిరుగుతున్నాడు, దీంతో ఆమె మాజీ గ్రామ సర్పంచిని ఆశ్రయించగా, శంకర అనే వ్యక్తిని పెద్దమనిషి సమక్షంలో పిలిపించి అడగడంతో అట్టి భూమి నాదంటూ ఫేక్ డాక్యుమెంట్స్ చూపించి అసలైన సర్వే నంబరు 32 ఉంటే 31 గా కాగితాలను సృష్టించుకుని భూమి తన పేరు మీద ఉన్నది అంటూ మీరు ఎవరితోటి చెప్పుకుంటారో చెప్పుకోండి మీరు ఏం చేయలేరు అంటూ భయభ్రాంతులకు గురి చేశాడు, ఈ క్రమంలో ఈ నెల 27న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్థానిక ఎస్సై ప్రమోద్ కుమార్ 28 సాయంత్రం కాట్రపెల్లి గ్రామానికి వచ్చి భూమిని పరిశీలించి, ఇరువురి కాగితాలు తీసుకొని పోలీస్ స్టేషన్ కి రమ్మని చెప్పి వెళ్ళాడు, ఎస్సై తిరిగి వెళ్లిన అనంతరం చంద్రమ్మకు ఉన్నటువంటి ఇల్లుని శంకర్ తన అనుచరులతో కలిసి తగలబెట్టారు. దీంతో మళ్లీ ఫిర్యాదు చేయడానికి 29న పోలీస్ స్టేషన్ను ఆశ్రయించారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే ప్రజాప్రతిధులు న్యాయం చేయాలంటూ బాధితురాలు వేడుకుంది.

## గుర్తుతెలియని వ్యక్తి ఉరివేసుకొని మృతి

నిడమనూరు ,మే 29(ప్రజాజ్యోతి ): గుర్తుతెలియని వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన నిడమనూరు మండలం వెంగన్నగూడెం గ్రామశివారులోని పాత ఆయిల్ మిల్ వద్ద పాత గోదాంలో బుధవారం చోటుచేసుకుంది.నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందాడు.ఆ వ్యక్తి





సుమారు (30-35) ఏళ్లు,సుమారు '5' అడుగుల ఎత్తు,నలుపు రంగు, కుడి చేతికి స్టీల్ కలిగిన వ్యక్తి గత రెండు -మూడు రోజుల క్రితం గోదాంలో గల పత్తి తూకంకు వాడే స్టాండ్ కి తాడుతో ఉరివేసుకొని వేలడుతూ చనిపోయినట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. అక్కడ పని చేసే గురా□కుల్ బహుదూర్ మూడు, నాలుగు రోజులకు ఒకసారి గేదెలకు గోదాంలోని గడ్డిని తేవడానికి బుధవారం ఉదయం 7గంటల సమయంలో వెళ్లగా దుర్వాసన రావడంతో అతను గమనించిస్థానిక ప్రజలకు, పోలీసులకు, సమాచారం అందించారు.వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి హాలియ సీఐ జనార్ధన్ గౌడ్,నిడమానూరు ఎస్ఐ గోపాల్ రావు చేరుకుని పూర్తి స్థాయిలో వివరాలు సేకరించి అనంతరం వెంగన్నగూడెం పంచాయతీ సెక్రెటరీ శోభారాణి ఫిర్యాదు మేరకు నిడమానూరు ఎస్ఐ గోపాల్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వ్యక్తి గురించి ఆచూకీ తెలిసిన వారు నిడమనూరు-ఎస్ఐ గోపాల్ రావు( 8712670195), హాలియ సీఐ జనార్ధన్ గౌడ్(8712670152) నెంబర్ లకు తెలియజేయాలని కోరారు .

## ధాన్యం కొనుగోళ్లు వెంటనే పూర్తి చెయ్యాలి

- యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జండగే

భూదాన్ పోచంపల్లి, మే 29 (ప్రజాజ్యోతి)

ఈనెల 31 లోగా ధాన్యం కొనుగోళ్లు వెంటనే పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జండగే అధికారులను ఆదేశించారు. బుధవారం రోజున భూదాన్ పోచంపల్లి మండలంలోని శివారెడ్డిగూడెం రేవణపల్లిలోని



ధాన్యం కొనుగోలు కేంద్రలను సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు పూర్తి కావస్తున్నందున ఈరోజు కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యాప్తంగా ఈనెల 31 లోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రామలింగాలపల్లి గ్రామంలోని కన్యకాపరమేశ్వరి రైస్ మిల్లులో ధాన్యం అన్ లోడింగ్ పనులను పరిశీలించారు. త్వరగా ధాన్యం అన్లోడ్ చేసుకొని తిరిగి లారీలను పంపాలని, ట్రక్ షీట్లను వెంటనే నమోదు చేయాలని, రైతుల ఖాతాలలో డబ్బులు త్వరగా జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపికృష్ణ, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి ఆర్ఐ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ధాన్యం కొనుగోలు చెయ్యాలి

-జాయింట్ కలెక్టర్ బెన్ షాలోమ్

భూదాన్ పోచంపల్లి, మే 29 (ప్రజాజ్యోతి)

వర్షాకాలం ముంచుకొస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు త్వరితగతిన పూర్తిచేసి కళ్ళల్లో ఒక్క గింజ లేకుండా బస్తాలు జోకే విధంగా చర్యలు



తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ బెన్ షాలోమ్ అధికారులను ఆదేశించారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని గౌస్ కొండ, భీమనపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ బెన్ షాలోమ్. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే లారీల కొరత లేకుండా త్వరగా దిగుమతి చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని ధాన్యాన్ని వీలైనంత త్వరగా తూకం వేసి బస్తాల్లో మార్చాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి ఆర్ఐ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరగా పూర్తి చేయాలి

తుర్కపల్లి మండలం,మే 29 (ప్రజా జ్యోతి)

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం లోని గోపాల్పూర్, నాగాయపల్లి, నాగయ్య పల్లి తండా, మాదాపూర్ గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు



.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యతగా చేయాలని, నీటి వసతి, విద్యుదీకరణ వంటి పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, మండల పంచాయతీ అధికారి డి వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సాగుకు సన్నద్ధం..

- -రైతులపై సాగు భారం...
- -దుక్కులు దున్నుతున్న రైతులు
- -అయినా ఊసేలేని పంట రుణాలు
- -విత్తనాలు, ఎరువులపై ఆందోళన
- - కష్టాలు తీర్చాలని అన్నదాతల వేడుకోలు
- -రోజురోజుకు రెట్టింపు అవుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు
- -పెట్టుబడి వ్యయంతో రైతుల ఆందోళన

నిడమనూరు,మే29(ప్రజాజ్యోతి): జిల్లాలో వానకాలం (ఖరీఫ్)పంటల సాగుకు చేలను సిద్ధం చేసే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. ప్రస్తుతం వేసవి (ఖరీఫ్)దుక్కుల పనులు జోరుగా సాగుతున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సన్న రైతుపై మరింత సాగుభారం పడుతోంది. ఒక్కో గ్రామంలో 30నుంచి40ట్రాక్టర్లు కనిపిస్తున్నాయి. పెరిగిన ఇంధన ధరలతో పంటల సాగు చేయడం కష్టమవుతోందన్న అభిప్రాయలు వక్తమవుతున్నాయి. ఏటేటా పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతున్నా దానికి అనుగుణంగా మద్దతు ధరలు పెరగకపోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలో ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధర రూ.107.16ఉండగా, లీటర్ డీజిల్ ధర రూ.95.39లుగా ఉంది. ప్రస్తుతం వేసవిదుక్కుల పనులు ఊపందుకోవడంతో గ్రామాల్లో ట్రాక్టర్లు కూడా బిజీగా మారిపోయాయి.

**-పెరుగుతున్న ట్రాక్టర్ కిరాయిలు**

డీజిల్ ధరలకు అనుగుణంగానే ట్రాక్టర్ యజమానులు అద్దెలను పెంచేయడంతో అన్నదాతలపై భారం పడుతుంది. యేటా గంటకు రూ.200నుంచి రూ.300వరకు అద్దెలను పెంచేస్తున్నారు. డీజిల్ ధరలు పెరుగడంతో తమకేమీ గిట్టుబాటు కావడం లేదని ట్రాక్టర్ యజమానులు పేర్కొంటున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ పనులు చేసే

**రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలకు అనుకూల పరిస్థితులు ఉన్నట్టు వాతావరణ నిపుణులు చెబుతుండటంతో కోటి ఆశలతో రైతులు వానాకాలం సాగుకు సిద్ధమవుతున్నారు. ముందస్తుగా వర్షాలు కురుస్తుండటంతో పంటల దుక్కులు సిద్ధం చేసుకుంటున్నారు. వ్యవసాయమే ప్రధాన జీవనధారమైన జిల్లాలో పంటలపై రోజురోజుకు సాగుభారం ఎక్కువవుతోంది. యేటా పెరిగిపోతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు.**

విధంగా రైతులు సాగు పనుల్లో యంత్రాలను వినియోగిస్తున్నారు. ప్రతి పనిని యంత్రాల సహాయంతోనే చేపడుతున్నారు. ప్రస్తుతం యంత్రాలతో వేసవి దుక్కులు దున్నడం, పంటచేలను చదును చేయడం, చెరువులు, కుంటల నుంచి నల్ల మట్టి, సేంద్రియ ఎరువులను తరలించడం, పత్తి కర్రలను తొలగించడం లాంటి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇలాంటి సమయంలో గత్యంతరం లేక రైతులు ట్రాక్టర్ యజమానులు అడిగినంత చెల్లించి పనులు చేయించుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

**-యేటా రూ.కోట్ల భారం..**

ఇందన ధరలు పెరిగిపోవడంతో జిల్లా



రైతాంగంపై యేటా కోట్ల రూపాయల భారం పడుతోంది. జిల్లాలో మొత్తం 5లక్షల80వేల140 మంది రైతులు ఉండగా 13లక్ష 50,000ఎకరాల్లో ప్రతియేటా వివిధ పంటలను సాగు చేస్తున్నారు. దుక్కి దున్నినప్పటి నుంచి పంట చేతికొచ్చే వరకు పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగిపోతున్నాయి. నాలుగైదు



సంవత్సరాల క్రితం వరకు ఎకరానికి రూ.10వేల నుంచి రూ.15వేల వరకు ఖర్చయ్యేది. కానీ ప్రస్తుతం రూ.25వేలనుంచి రూ.35వేల వరకుపెట్టుబడి వ్యయం అవుతోందని రైతులు వాపోతున్నారు. దీనికి తోడు కూలీల కొరతతో యంత్రాల వినియోగం విపరీతంగా పెరిగిపోతోందంటున్నారు. దీంతో యేటా రూ.కోట్ల భారం రైతులపై పడుతున్నది.

-పెట్టుబడి ఖర్చులు పెరిగాయి-చల్లా శ్రీనివాస్ రెడ్డి, రైతు, లక్ష్మీపురం ,నిడమనూరు మండలం

పంటల సాగుకు పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. డీజిల్ ధరలతో పాటు ఎరువులు, విత్తనాల ధరలు పెరగడంతో పెట్టుబడి వ్యయం పెరుగుతోంది. రైతులు పండించిన ధాన్యానికేమో ధరలు పెరగడం లేదు. ఒకవైపు వర్షాల భయం మరోవైపు గిట్టుబాటు ధర రాని స్థితి శాపంగా పరిణమిస్తోంది.

# వీదంతా... మురుగు నీరే

**కాల్వలు లేకపోవవడమే కారణం**

**9 వ వార్డును పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు మారుతున్న బాగుపడని వీధి**

**కంపు, దోమలతో ఇబ్బంది పడుతున్న 9వ వార్డు వీధివాసులు**

తుంగతుర్తి మే 29(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని వెంపటి గ్రామ 9వ వార్డు లోని ఓ వీధి నిత్యం మురికి కోపంతో దయనీయంగా తయారైంది.ఆ వీధికి మురికి కాలువ లేకపోవడంతో గత 15 సంవత్సరాలకు పైగా ఇళ్లలోని మురుగునీరు వీధిలో ప్రవహిస్తూ అటుగా వెళ్లే ప్రజలకు నిత్యం నరకం చూపిస్తుంది.ఆ మార్గంలో ప్రతి ఇంటి నుంచి మురుగు నీరు వీధిలోకి రావడంతో పాటు చిన్నపాటి వర్షం వచ్చిన చెరువును తలపిస్తుంది.గతంలో ఆ మార్గంలో సిసి రోడ్డు వేసిన డ్రైనేజీ కాలువ తీయకపోవడంతో మురుగునీరు అలానే నిల్వ ఉండిపోతుంది. గత సంవత్సరం చివరి మాసంలో నాటి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నూతన డ్రైనేజీ కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయగా స్థానిక ప్రజా ప్రతినిధులు మాత్రం వేరే ఒక చోట డ్రైనేజీ నిర్మాణం చేపట్టారని వీధి కాలనీవాసులు విమర్శలు కురిపిస్తున్నారు. మురుగు నీరు ఉండడం ఒకవైపు అటువైపు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతుల వాహనాల రాకపోకల వల్ల వీధి చిద్రమై శిథిలావస్థకు చేరుకుంటున్న గ్రామపంచాయతీ అధికారులు మురుగు నీరు దిగువకు వెళ్లేందుకు చర్యలు తీసుకొని దాఖలాలు లేవు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపడుతున్నామంటూ పంచాయతీ అధికారులు ఓ వీధిలో ఫొటో తీసి ఉన్నతాధికారులకు పంపుతూ మమా అని పిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.







మురుగు నీటి నిల్వలపై దోమలు ఆవాసాలు ఏర్పాటు చేసుకుంటున్నాయి. వాటి దాడితో వ్యాధులకు కారణమవుతున్నాయని వీధి వాసులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించి 9వ వార్డులో నూతన డ్రైనేజీ ఏర్పాటు చేసి మురుగు నీరు దిగువకు ప్రవహించేలా చర్యలు తీసుకోని ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

## అర్ధరాత్రి ఓ పాడుబడిన ఇంట్లో క్షుద్రపూజలు

అనంతగిరి మే29 ( ప్రజా జ్యోతి)

అర్ధరాత్రి ఓ పాడుబడిన ఇంట్లో క్షుద్ర పూజలు చేస్తూ గ్రామస్తులకు పట్టుబడిన ఘటన మండల పరిధిలోని అమీనాబాద్



గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. అమీనాబాద్ గ్రామానికి చెందిన పద్మ అనే మహిళ నరసరావుపేట నుంచి పూజలు చేసే మంత్రగాళ్లను తీసుకొచ్చి ఓ పాడుబడిన ఇంటి స్థలంలో నిమ్మకాయలు, పసుపు, కుంకుమ, తాయత్తులు, అరటిపళ్లతో పాటు ఇతర పూజా సామాగ్రిలతో పూజలు చేస్తూ పెద్ద గా శబ్దాలు వస్తుండడంతో పక్కన ఉన్న ఇండ్లలో వ్యక్తులు బయటకు వచ్చి పాడుబడిన ఇంట్లో పూజలు చేస్తుండగా అంతర్జాల చరవాణి ద్వారా చిత్రీకరణ చేసి వారిని బయటకు రప్పించినట్లు తెలిపారు. ఏమి చేస్తున్నారని పద్మాన్ని ప్రశ్నించగా నవ్వుతూ సమాధానం బదులిచ్చిందన్నారు. వెంటనే గ్రామస్తులు పోలీస్ స్టేషన్ లకు శరవాణి ద్వారా ఫిర్యాదు చేయగా వచ్చిన పోలీసులు పూజలు చేస్తున్న ఐదుగురిని పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లినట్లు తెలిపారు.అక్కడి వాతావరణాన్ని చూసి గ్రామస్తులు భయాందోళన గురవుతున్నట్లు తెలిపారు.

## కామ్రేడ్ చుక్క ముత్తయ్యకు ఘన నివాళులు

అడ్డగూడూరు మే 29 ప్రజా జ్యోతి న్యూస్ ః:

అడ్డ గూడూరు మండలకేంద్రంలో సిపిఐ టౌన్ కార్యదర్శి చుక్క ముత్తయ్య బుధవారం మరణించారు విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు చుక్క ముత్తయ్య పార్థీవ దేహానికి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చారుఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చుక్క ముత్తయ్య సిపిఐ పార్టీలో ప్రజానాట్య మండలి కళాజాతలో చేసిన సేవలు గుర్తు చేసారు ఈకార్య



క్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య ఉప్పుల ముత్యాలు మోత్కూర్ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ ,టౌన్ కార్యదర్శి మల్లేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, ఎఐవైఎఫ్ మోత్కూర్ మండలకార్యదర్శి శేఖర్ రెడ్డి, సిపిఐ మండల నాయకులు నాగిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి బుర్ర అనిల్ కుమార్,పాల్గొన్నారు అలాగే కాంగ్రెస్, బిజెపి నాయకులు నివాళులు అర్పించారు.

## రోడ్డు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేయాలి

తుర్కపల్లి మండలం, మే 29 (ప్రజా జ్యోతి )



రోడ్డు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలంలోని వేల్పుపల్లి గ్రామ పరిధిలోని ఉజ్జవాని కుంట, తండా జగ్గారెడ్డి తండా లో వేస్తున్న బీటీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్లు ఆదేశించారు. జగ్గారెడ్డి తండా లోని అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ధూప్ సింగ్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు

## కంటైనర్‌లో అక్రమంగా గోవులను తరలిస్తున్న ముఠా

### మట్టపల్లి చెక్ పోస్ట్ వద్ద ముఠాను పట్టుకున్న పోలీసులు

మఠంపల్లి మే 29 ప్రజాజ్యోతి

మఠంపల్లి మండలం మట్టపల్లి చెక్ పోస్ట్ వద్ద మంగళవారం సాయంత్రం సమయంలో సూర్యాపేట నుండి సత్య సాయి జిల్లా





కదిరికి, తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులు కెఏ 01 ఏఎన్ 8550 కంటైనర్ లో అక్రమంగా 26 ఎద్దులను తరలిస్తుండగా మట్టపల్లి చెకపోస్ట్ వద్ద పట్టుకొని పంచనామా నిర్వహించగా అందులో 15 ఎద్దులు ఊపిరి ఆడక అప్పటికే చనిపోయి ఉన్నవి, మరో రెండు కాళ్ళు విరిగి ఉన్నవి.బతికి ఉన్న మిగతా 9 ఎద్దులను నల్గొండ గోశాలకి తరలించి,చనిపోయిన ఎద్దులకు పశువుల డాక్టర్ ద్వారా పోస్టుమార్టం చేపించి,గాయపడిన వాటికి చికిత్స అందిస్తున్నాము. ఇద్దరు నిందితులను అదుపులో కి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని స్థానిక ఎస్సై రామాంజనేయులు తెలిపారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి




కోదాడ టౌన్ మే 29 ( ప్రజాజ్యోతి)

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మండవ హుస్సేన్ గౌడ్, కేపీ చారి లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆటో డ్రైవర్లకు కమ్యూనిటీ పోలీసింగ్, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించి మాట్లాడారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు గురికా వద్దని హెచ్చరించారు. అతివేగంగా నడిపిన డ్రైవింగ్లో మద్యం సేవించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు వ్యక్తిగత వివరాలు తెలపవద్దన్నారు. సైబర్ నేరాలకు గురి అయిన వారు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# 31 వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవచ్చు

**రెంజల్ ప్రజా జ్యోతి మే 29 :** మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ఈనెల 31వ తేదీ వరకు కళాశాలలోని ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ బలరాం తెలిపారు. ఆయన ప్రకటనలో తెలుపుతూ మండలంలోని విద్యార్థిని విద్యార్థులు మరియు నాన్ లోకల్ విద్యార్థులు కూడా ఈనెల 31 తేదీ వరకు తెలంగాణ ఆదర్శ కళాశాలలో ఉన్నటువంటి ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, సిఇసి గ్రూపులకు దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు సంబంధించిన ధ్రువపత్రాలను తీసుకొని కళాశాలలో మరియు ఆన్లైన్ కేంద్రాలలో నమోదు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అవార్డుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 29.** 2025 గణతంత్ర దినోత్సవం సందర్భంగా సామాజిక, సేవా రంగం, సాహిత్య రంగం, క్రీడా రంగంలో విశిష్ట సేవలందించిన అభ్యర్థుల నుండి పద్మ అవార్డుల కొరకు ప్రభుత్వానికి సిఫారసు చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా యువజన క్రీడల అధికారి దామోదర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు 800 పదాలకు మించకుండా తాము చేసిన కార్యక్రమాల గురించి వివరిస్తూ అవసరమైన డాక్యుమెంట్లను (వర్డ్ అండ్ పిడిఎఫ్) లో 4 జతల హార్డ్ కాపీలతో పాటు ఫార్మాట్ (సాఫ్ట్ కాపీ), నామినేషన్ ఫారాలను జూన్ 1 లోగా కలెక్టరేట్ లోని రెండవ అంతస్తులో గల 223 గదిలోని జిల్లా యువజన క్రీడాధికారి కార్యాలయంలో సమర్పించవలసినదిగా ఆయన పేర్కొన్నారు. పూర్తి వివరాలకు http://www.padmaawards.gov.in/ వెబ్ సైట్ నందు కానీ 9440292793 లేదా 96181 26053 నెంబర్లకు సంప్రదించవలసినదిగా దామోదర్ రెడ్డి తెలిపారు.

# నాసిరకం విత్తనాల నిర్మూలనపై రైతులకు అవగాహన సదస్సు

**సిరికొండ, మే 29 (ప్రజా జ్యోతి)** శ్రీనివాస్ మండలంలోని కుర్దుల్ పేట్ గ్రామంలో నాసిరకం విత్తనాల నిర్మూలన మరియు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో రైతులు విత్తనాలను లైసెన్సు ఉన్న డీలర్ వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని, విత్తనాలను కొనుగోలు చేసిన రశీదు మరియు ఖాళీ సంచులను పంట కాలం ముగిసేవరకు రైతులు తమ వద్ద భద్రపరచుకోవాలని తెలిపారు. వానాకాలం వరి పంటలో చేపట్టవలసిన సస్యరక్షన సాగు విధానం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కురుదుల్పెట్ గ్రామంలో ఏఈఓ సతీష్, పోత్నూర్ గ్రామంలో ఏఈఓ శ్రీకాంత్, రామడుగు గ్రామంలో ఏఈఓ కృష్ణారెడ్డి, కొండాపూర్ గ్రామంలో ఏఈవో శివాని, చిమన్పల్లి గ్రామం లో ఏఈఓ నిఖిల్, గ్రామ రైతులు యువకులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన స్నేహితులు



**సిరికొండ మే 29 (ప్రజా జ్యోతి)** శ్రీనివాస్ మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన కస్తూరి సుమన్ ప్రమాదవశాత్తు గాయపడగా అతని పదవ తరగతి స్నేహితులు 51,500 నగదును అతడి కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. కస్తూరి సుమన్ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈనెల 24వ తేదీన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురియడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా పని నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా కోనరావుపేట మండల కేంద్రంలో వర్షానికి తలదాచుకోవడం కోసం వైన్స్ వద్ద రేకుల షెడ్డు క్రింద నిలబడగా ఈదురు గాలికి రేకులు ఎగిరి వచ్చి అతనిపై పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. సుమన్ ది పేద కుటుంబం కావడంతో అతనికి తన పదవ తరగతి స్నేహితులు అండగా నిలిచారు.

# నాగిరెడ్డిపేట్ వైస్ ఎంపీపీగా వినీత ఎన్నిక



**నాగిరెడ్డిపేట్ మే 29(ప్రజా జ్యోతి):** నాగిరెడ్డిపేట మండల వైస్ ఎంపీపీగా పోచారం గ్రామా ఎంపీటీసీ వినీతదుర్గారెడ్డి ఎన్నికయ్యారు. మండల ఉపాధ్యక్షులుగా ఉన్న తాండూర్ ఎంపీటీసీ దివిటి రాజ్ దాస్ ఇంచార్జ్ ఎంపీపీగా ఏప్రిల్ 04 వరకు కొనసాగారు. గత కొంతకాలం క్రిందట ఇంచార్జ్ ఎంపీపీ అయినా రాజదాస్ పై మండల ఎంపీటీసీలు పెట్టిన అవిశ్వాస తీర్మానం ఏప్రిల్ 04 నెగ్గడంతో ఆ వైస్ ఎంపీపీ స్థానానికి బుధవారం ఎన్నికలు నిర్వహించినట్లు ఎన్నికల అధికారి వీరస్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వైస్ ఎంపీపీకి ఇద్దరు పోటీ పడడంతో ఎన్నిక అనివార్య మైనట్లు తెలిపారు. బొల్లారం ఎంపీటీసీ సభ్యురాలు ఓర లావణ్య, పోచారం ఎంపీటీసీ సభ్యురాలు టేకులపల్లి వినీత పోటీ పడడంతో ఎన్నిక నిర్వహించామని, ఈ ఎన్నికలో ఓర లావణ్య కు మూడు ఓట్లు రాగా, టేకులపల్లి వినితకు ఆరు ఓట్లు వచ్చాయని, దీంతో మండల ఉపాధ్యక్షురాలుగా వినిత ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వీరస్వామి తెలిపారు. నివేదికను సీఈఓకు పంపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పర్వన్న, ఏఎస్ఐ లచ్చిరాం, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి పోరాటమే ఏకైకమార్గం

* ప్రభుత్వం ఉపాధి కూలీలను వ్యవసాయ కార్మికులుగా గుర్తించాలి
* అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి. రామకృష్ణ పిలుపు



**సిరికొండ, మే 29 (ప్రజా జ్యోతి)** వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటమే ఏకైకమార్గం అని, సంఘటితంగా పోరాడి సమస్యలను పరిష్కరించుకోవాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్)రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.రామకృష్ణ పిలుపును ఇచ్చారు. బుధవారం మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామంలో ఉపాధి కూలీలతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నేడు అమ్మావోతే అడివి, కొనబోతే కొరివి అన్నట్టు ఉంది అని, ప్రస్తుత పరిస్థితుల్లో పేదవాళ్ళు బ్రతుకే కష్టంగా మారింది అని, పూటగడిస్తే పూట గడవని దుస్థితి ఏర్పడ్డదని అన్నారు. మోడీ ప్రతి పేదవారి ఏకౌంట్ లో 15లక్షలు వేస్తా అని మొండి చేయి చూపించదాని,సుప్రీం కోర్టు చెప్పిన సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదని అన్నారు. ఉపాధి కూలికి 600ల రూపాయల కూలీ రాకుంటే వాళ్ళు చేసేపని వృధా అని చెప్పిందని, మేము 350/- కూలీలకు వచ్చేలాగా చేస్తున్నాం అని కేంద్ర ప్రభుత్వం చెపుతున్న ఎక్కడ 200/- కు మించి కూలీ రావడం లేదని,కొలతలకు సంబంధం లేకుండా 600/- కూలీ రోజుకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం కూలీలకు తక్కువ కూలీ ఇచ్చి, కూలీల శ్రమను దోచుకుంటుందని ఆయన విమర్శించారు. కూలీలంతా సంగటితమై పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని కూలీలు మూటి అవ్వకుంటే మనుగడ సాగించడం కష్టమన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న మతతత్వ మోడీ కోటీశ్వరుల కొమ్ము కాస్తు వారి ప్రయోజనాలకే చౌకీదారునని నిరూపించుకున్నారన్నారు. బ్యాంకుల్లో ప్రజల సొమ్మును కొల్లగొట్టిన బడా బాబులకే 18 లక్షల కోట్లు మాఫీ చేశాడే గాని అన్నదాత అయిన రైతుల రుణాలు మాత్రం మాఫీ చేయలేదు అన్నారు. దేశంలో చమురు ధరలు, వంట గ్యాస్, నిత్యావసర ధరలు పెద్ద ఎత్తున పెంచి పేదల కడుపు కొడుతున్నాడు అన్నారు. పిల్లలు త్రాగే పాలను సహితం జిఎస్టీ లోకి చేర్చిన గణుడు మోడీ అన్నారు.వ్యవసాయ కూలీలు నేడు అన్నమో రామచంద్ర అనాల్సిన దుస్థితి నెలకొన్నది అన్నారు. దేశంలో 16కోట్ల మంది, రాష్టంలో 80 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఉన్నారన్నారు. భూమి లేని పేద కూలీల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుందని, మరోవైపు ఉపాధి కరువై వలసలు వెళ్లాల్సిన దయనీయమైన స్థితి నెలకొన్నది అన్నారు. వ్యవసాయ కూలీలను ఓట్ల కోసమే వాడుకోవడం తప్ప వారి సంక్షేమం పట్ల ఏనాడు పట్టించుకోలేదు అన్నారు. అంతిమంగా వ్యవసాయ కూలీలు తాము ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటమే ఏకైక మార్గం తప్ప మరొకటి లేదు అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికేఎంఎస్) నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఈ.రమేష్ ,ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. రమేష్, (ఏఐపికేఎంఎస్) జిల్లా సహాయ కార్యదర్శి డి. సాయరెడ్డి, నాయకులు బి. కిషోర్, సిపిఐ(ఎం ఎల్) ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు ఆర్. దామోదర్, మండల కమిటీ సభ్యులు ఎం. లింబాద్రి,ఎండి అనిస్,బి. గంగమల్లు,ఎండి బబ్లు, ఎస్.సంతోష్,బి. అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులలో లారీలు గంటలకొద్దీ వేచి ఉండకుండా త్వరగా ధాన్యం దించుకోవాలి



-అదనపు కలెక్టర్ చంద్రమోహన్

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 29.** రైస్ మిల్లులలో లారీలు గంటలకొద్దీ వేచి ఉండకుండా త్వరగా ధాన్యం దించుకోవాలని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ మిల్లర్లను ఆదేశించారు. బుధవారం సదాశివనగర్ మండలంలో పలు రైస్ మిల్లులను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు తో కలిసి కొనుగోళ్ల ప్రక్రియ, లోడింగ్, అన్ లోడింగ్ ను పరిశీలించి ఎట్టి పరిస్థితులలో మిల్లులకు వచ్చిన ధాన్యాన్నిఏ రోజుకా రోజు దించుకోవాలని, లారీలను వెయిటింగ్ లో పెట్టుకోరాదన్నారు. సదాశివనగర్ లోని బాలాజీ రైస్ మిల్, పద్మావతి రైస్ మిల్, భవాని పల్లిలోని శ్రీ లక్ష్మి ఆగ్రో రైస్ మిల్, అడ్లూర్ యెల్లారెడ్డి లోని శ్రీ సాయి రైస్ మిల్లులను సందర్శించి స్థలాభావాలేమి వల్ల ఆరుబయట ధాన్యం దించుకోవడాన్ని అభినందిస్తూ త్వరగా అన్ లోడింగ్ చేసుకోవాలన్నారు. అనంతరం అడ్లూర్ యెల్లారెడ్డి లోని కేంద్రాలను సందర్శించి తూకం వేసి ఉన్న సంచులను త్వరగా లోడింగ్ చేసి పంపాలని, కల్లాలలో ఉన్న ధాన్యాన్ని తూకంవేయాలని అన్నారు. కుప్రియాల్ కేంద్రం పరిధిలో రైతులు గత రాత్రి ధాన్యం తీసుకురాగా ప్రమాణాల మేరకు కొనుగోలు చేయాలన్నారు. ఇంకా ఈ కేంద్రం పరిధిలో ఆరు ఎకరాల మేర ధాన్యం కోయ వలసి ఉందని, అట్టి ధాన్యాన్ని కూడా పూర్తిగా సేకరిస్తామన్నారు.

బుధవారం 88 లారీలు సమకూర్చి 2,120 మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించామన్నారు. 327 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, ఇంకా 23 కేంద్రాలు మాత్రమే మిగిలిఉన్నాయని చంద్రమోహన్ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 53,438 మంది రైతుల నుండి రూ.679 కోట్ల విలువల 3,03,580 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ. 623 కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు.

# వడ్లకు రూ 500 బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కారు మోసం

-జిల్లా వ్యాప్తంగా నిరసనకు పిలుపునిచ్చిన ఎస్.పి.ఐ పార్టీ జిల్లా కార్యదర్శి భానోత్ రవి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 29:** బుధవారం కామారెడ్డి పట్టణంలోని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ ఆఫీసులో జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి తో పాటు జిల్లా కమిటీ సభ్యులందరూ హాజరయ్యారు. ఈ సమావేశానికి ఉద్దేశించి ఎస్.పి.ఐ పార్టీ జిల్లా కార్యదర్శి భానత్ రవి మాట్లాడుతూ పార్టీ ప్రజల్లోకి వెళ్ళే విధంగా భవిష్యత్ కార్యక్రమాలపై ఆయన మాట్లాడారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినటువంటి ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలకు ఇచ్చిన మాటను తప్పుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాల్కు రూ.500 బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. సీఎం ప్రస్తుతం సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించడం, మోసం చేయడమేనని దగా చేయడమేనని మండిపడ్డారు. రాష్ట్రంలో 90శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారు. ఈ విషయం తెలిసి రాష్ట్ర ప్రభుత్వం ఇట్లా ఎట్లా ప్రకటిస్తది?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వచించింది. ఓట్లు డబ్బాలో పడంగనే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరింది. అందుకే నాలిక మల్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారు. ఇదే సన్న వడ్లకు మాత్రమే అనే మాట ఎన్నికలకు ముందు గనుక చెప్పింటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కుతుక్కు చేసేవాళ్లు. ఇప్పటికీ ప్రజలు ఆగ్రహంతోనే ఉన్నారు. రైతుబంధు ఇయ్యక, రైతు భరోసా ఇయ్యకుండా రైతాంగాన్ని అన్నిరకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నది. అందు కారణంగానే రైతాంగ హక్కులను హామీలను సాధించేందుకే ఎస్.పి.ఐ పార్టీ జిల్లా వ్యాప్తంగ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపట్టింది' అని అన్నారు. కార్యకర్తలు రైతులపక్షాన నిలబడి కొట్లాడాలని పిలుపునిచ్చారు. ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనడానికి నిర్లక్ష్యం వహిస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏడిపిస్తూ గోస పుచ్చుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతాంగానికి భరోసా కల్పించే దిశగా నిరసన కార్యక్రమాలతో పాటు కార్యకర్తలకు రైతులకు అండగా నిలవాలని అన్నారు. రైతుల హక్కులను కాపాడేందుకు వారికి అండగా నిలిచేందుకు ఎస్.పి.ఐ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.ఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కమ్మరి సత్యం, జిల్లా కమిటీ సభ్యులు బోండ్ల రాజు, చాట్ల లింగం, రౌతు శ్రీకాంత్, నర్సాపురం విజయ, పైపావత్ సీతారాం నాయక్, పైపావత ఛందర్ నాయక్, కెలుత్ మోహన్ నాయక్, బర్కా దేవరాజు, మంగలి రాజయ్య, చాట్ల పోచయ్య, కమ్మరి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తాం



**రెంజల్ ప్రజా జ్యోతి మే 29 :** రెంజల్ మండలంలో ఉన్న సీడ్స్ లైసెన్స్ కలిగిన వారు నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే వారి యొక్క లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. రైతులు పండించే పంట విత్తనాలు మరియు మందులు కానీ నకిలివి అమ్మినట్లు రుజువైతే సీడ్స్ యజమాని మరియు ఫర్టిలైజర్ యజమాని యొక్క లైసెన్స్ లను రద్దు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతులకు నకిలీ విత్తనాలు నకిలీ మందులు అమ్మవద్దని వారికి తగిన సలహాల సూచనలను చేసి విత్తనాలను, మందులను విక్రయించుకోవాలన్నారు. మండలంలో 19 సీడ్స్ లైసెన్సులు ఉన్న వారిలో కేవలం ఏడుగురు డీలర్స్ మాత్రమే సీడ్స్ విక్రయం చేయడం జరుగుతుందని వారి వద్దనే కొనుగోలు చేసుకోవాలని అన్నారు. గుర్తుతెలియని వ్యక్తుల వద్ద రైతులు విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. మండలంలోని ఆయా గ్రామాలలో వ్యవసాయ అధికారుల తో ప్రజలకు రైతులకు అవగాహన విత్తనాలపై కల్పించారు.

# పరిశుభ్రత పాటించాలి

-జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి సునీత



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 29.**కామారెడ్డి కలెక్టరేట్ లోని శ్రీ లక్ష్మి నరసింహ జిల్లా మహిళా సమైక్య క్యాంటీన్ ను బుధవారం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని సునీత సందర్శించారు. ఆహార పదార్థాలను పరిశీలించారు. టీ పౌడర్ ను చూశారు. పరిశుభ్రత పాటించాలని సూచించారు. సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు రాజమణి, శోభ, లక్ష్మి, సులోచన, పుష్ప, లక్ష్మి డిపిఎం సుధాకర్, ఏపీఎం రాజేందర్, ప్రతినిధులు సంతోష్, రవీందర్ పాల్గొన్నారు.

# విప్ ధిక్కరించిన ఎంపీటీసీలకు చర్యలు తప్పవు

* కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్

**నాగిరెడ్డిపేట్ మే 29(ప్రజా జ్యోతి)** నాగిరెడ్డిపేట మండల వైస్ ఎంపీపీ ఎన్నికలో విప్ ధిక్కరించిన ఎంపీటీసీలకు చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ తెలిపారు.బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డిపేట మండల ఉపాధ్యక్షుడి పై గత నెల 4వ తేదీన అవిశ్వాసం పెట్టి నెగ్గడంతో బుధవారం ఎన్నిక నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందేనని . దింతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినా బొల్లారం ఎంపీటీసీ ఓర లావణ్య కు అనుకూలంగా ఓట్లు వేయాలని పార్టీ విప్ ను జారీ చేసిందని ఆ ఎంపీటీసీ లు విప్ ను ఉల్లంఘించారని వారు తెలిపారు.2019లో మండల పరిషత్ నిర్వహించిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన నలుగురు ఎంపిటిసి లకు పార్టీ విప్ జారీ చేసిందని ఈ విప్ ద్వారా ఆమెకు అనుకూలంగా ఎంపీటీసీలు ఓట్లు వేయకుండా దిక్కరించడంతో జిల్లా పార్టీ క్రమశిక్షణ సంఘం తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో గెలిచి ఇతర పార్టీలోకి వెళ్లి ఇతర పార్టీ నాయకులకు సపోర్ట్ చేసిన వారికి కాంగ్రెస్ పార్టీ తగిన బుద్ధి చెబుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ జారీ చేసిన విప్ తిరస్కరించి ఇతర పార్టీ నాయకులకు సపోర్ట్ చేసిన వారు తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన అన్నారు. విప్ ధిక్కరించి నిర్వహించిన ఎన్నిక చెల్లదని ఆయన అన్నారు.పార్టీ ఆదేశాలు ప్రభుత్వ నిర్ణయం మేరకు తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ క్రమశిక్షణ కమిటీ మెంబెర్ రామచంద్రారెడ్డి విఠల్ రెడ్డి,నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, ఎంపీటీసీలు రాజధాస్, ఓర లావణ్య, నాయకులు ఇమాం, లక్ష్మణ్ ఠాగూర్ ,పర్వతరావు, వర్జ్య నాయక్, ధర్మవీర్,గణేష్, సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాజ్యోతి రిపోర్టర్‌పై ఇసుక మాఫియా దాడికి యత్నం

-బారులు తీరిన లారీలు..
-ఈ జీరో దందా అంతా అధికారులకు తెలిసే జరుగుతుందా?
-ఇసుక క్వారీపై చర్యలకు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు ?
-మంజీర లోని మూడవ క్వారీ పై అంత ప్రేమ ఎందుకు!
-అధికారులకు భాగస్వామ్యం ఉందా?
-అనుమతులకు మించి తవ్వకాలు....
-అనుమతులు మూడవ క్వారీలో... తవ్వకాలు ఆరవ క్వారీలో
బీర్కూర్ మంజీరా లో జీరో ఇసుక దందా పై ప్రజా జ్యోతి దినపత్రిక ప్రత్యేక కథనం.....



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి క్రైమ్ మే 29.** బీర్కూర్ మంజీరా లో ని మూడవ క్వారీలో జీరో ఇసుక వ్యాపారం నడుస్తున్న విషయం ప్రజా జ్యోతి దినపత్రిక రిపోర్టర్లకు సమాచారం అందింది. ఈ సమాచారాన్ని సేకరించేందుకు అక్కడికి వెళ్లిన రిపోర్టర్ల పై ఇసుక మాఫియా దాడికి యత్నించారు. న్యూస్ కవరేజ్ కోసం అక్కడికి వెళ్లిన ప్రజాజ్యోతి రిపోర్టర్ల పై దుర్భాషలాడారు. ఈ క్వారీలో నీకేం పని, ఇది మాసామ్రాజ్యం, మా ఇష్టం ఉన్నట్లు నడిపించుకుంటాం. అడగడానికి నువ్వు ఎవరు అని గొడవకు దిగారు. అక్కడున్న రిపోర్టర్ పై దుర్భాషలాడి, వీడియోలు తీసి, రిపోర్టర్లను బెదిరిస్తున్నారు. మంజీరా లో ఇంత అక్రమ ఇసుక దందా నడుస్తుంటే అధికారులు కన్నెత్తి చూడడం లేదని, మంజీరా పరివాహక ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ ఇసుక దందా వలన, భూగర్భ జలాలు తగ్గిపోయి, మా మోటర్లు ఎక్కడ ఎత్తిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. నారుమడులు పోసుకోవడానికి రైతులు సన్నద్ధమవుతున్నారు . ఇప్పటికైనా అధికారులు స్పందించి జీరో ఇసుక దందాను అరికట్టాలని రైతులు వేడుకుంటున్నారు.



## పాఠశాల తెరిసేలోపు విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారు చేసి అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రజాజ్యోతి :** పాపన్నపేట మండలం లోని పోచంపల్లి లో మహిళ స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని బుదవారం కలెక్టరు సందర్శించరు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసే అందించాలని పాఠశాల పున ప్రారంభం అయ్యే లోపు ఏకరూప దుస్తులు తయారు చేసే పాఠశాల ప్రారంభం ఆయన తర్వాత విద్యార్థులకు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ లక్ష్మణ్ బాబు ఆర్ ఐ నాగరాజు సంబంధిత స్వశక్తి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు. మహిళా సంఘ సీసీ లు పాల్గొన్నారు.

## మృతిరాలి కుటుంబానికి బియ్యం అందజేత

**- ఏఎంసీ వైస్ మాజీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి**



**జగదేవపూర్, మే 29(ప్రజాజ్యోతి):** జగదేవపూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన ఆకారం లక్ష్మి అలియాస్ రాణి గత ఏడు రోజుల క్రితం కార్డియటిక్ యస్ యల్ ఏ వ్యాధి తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ ఏ ఎంసీ వైస్ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ వారు మృతిరాలు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మృతురాలు కుటుంబానికి 50 కెజి ల సన్న బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి మధు,మాజీ ఉప సర్పంచ్లు జూపల్లి భాస్కర్,కాదుర్ల రాజు, జూపల్లి బంగారి కేశమైన మహేందర్ యాదవ్, కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ గీత నాగరాజు జూపల్లి నర్సింలు, కేశపురం పెద్దులు,మంత్రి సత్యనారాయణ,ఇటిక్యాల రామిరెడ్డి, మస్కూరి ఎల్లం తిరుమలపురం తిరుపతి, కొలిపాక పెద్ద సత్యనారాయణ, గోల్లేనా నర్సిములు ఆకారం శ్రీనివాస్ ఆకారం కనకయ్య తదితరులు ఉన్నారు.

## స్మశాన వాటిక కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలి

*** కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి**



**జగదేవపూర్, మే 29(ప్రజాజ్యోతి):** జగదేవపూర్ మండలంలోని మునిగడప గ్రామంలో స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ కబ్జా చేసిన గొల్లపల్లి గ్రామానికి చెందిన వంటేరు వెంకట్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి అన్నారు. దాదాపు పది సంవత్సరాల క్రితం స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ మునిగడప రెవిన్యూ పరిధిలో నిర్మించారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన వంటేరు వెంకట్ రెడ్డి స్మశాన వాటిక ప్రక్కన ల్యాండ్ కొనుగోలు చేసి దానితో పాటు స్మశాన వాటిక స్థలాన్ని డంపింగ్ యార్డ్ స్థలాన్ని కబ్జా చేసి మునిగడప రెవెన్యూ పరిధిలో ఉన్న భూమిని గొల్లపల్లి గ్రామానికి చెందిన వెంకట రెడ్డి ఆక్రమించారు. అతనిపై చర్యలు తీసుకోవాలని జగదేవపూర్ మండల తహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు. తహసిల్దార్ మాట్లాడుతూ స్మశాన వాటిక కబ్జా చేసిన భూమిని ఎంక్వాయిరీ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కురాడపు దాసు, కురాడపు బాలింగం, క్షీల సాగర్ దశరథ తదితరులు పాల్గొన్నారు.

## నేడే హైదరాబాద్‌లో భారత రాజ్యాంగ పరిరక్షణ సమ్మేళనం

*** డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

**సిద్దిపేట(తోగుట)ప్రజాజ్యోతి :** నేడు హైదరాబాద్ లో డిబిఎఫ్ నాల్గవ మహసభల సందర్భంగా భారత రాజ్యాంగ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. బుధవారం నాడు లింగుపల్లి లో మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాల కు ఒకసారి డిబిఎఫ్ మహసభలు నిర్వహిస్తామని ప్రస్తుతం నాల్గవ మహసభ గురువారం నాడు హైదరాబాదు సుందరయ్య భవన్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు. మహసభలో భారత రాజ్యాంగ పరిరక్షణ,భూమి,ఉపాధి విద్య,వైద్యం తదితర అంశాల పై చర్చిస్తామన్నారు.ఈ సమ్మేళనం లో జస్టిస్ చంద్రకుమార్ మాజీ ఐఎస్ లు గోపాల్ రావు,ఆకునూరి మురళి తదితరులు హజరవుతారని తెలిపారు.ఈ సమ్మేళనం ను విజయవంతం చేయసలని కోరారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా నాయకులు భీమ్ శేఖర్,పి.కిరణ్,అమర్.తదితరులు పాల్గొన్నారు.



# విత్తనాల కొరత లేదు

- నిల్వగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు
- పంపిణీ చేస్తున్న జీలుగు విత్తనాలు
- వివరాలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్



**మెదక్ ప్రజాజ్యోతి :** ఖరీఫ్ సీజన్ సాగు కోసం జిల్లాలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు కొరత లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పి ఎస్ సి సి కేంద్రంలో పంపిణీ చేస్తున్న జీలుగు విత్తనాల వివరాలను మరియు సీడ్ అండ్ ఫెర్టిలైజర్స్ గురించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ సాగు పై ఖరీఫ్ సీజన్ సాగులో జిల్లాలో వరి 3,73, 509 ఎకరాలలో పంటలు సాగు అవుతాయిని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు.దీనిలో ముఖ్యంగా వరిపంట 327113, ప్రత్తి 40 619 ఎకరాలు, మొక్కజోన్న 2820 ఎకరాలు, కంది 1125 ఎకరాలు మరియు ఇతర పంటలు 1832 ఎకరాలు సాగుకు ప్రణాళికలు వేయడం జరిగిందని అన్నారు. ఈ మేరకు పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభు త్వం నిర్ణయించిన ప్రకారం రైతులకు ఎరువులు దుకాణాల డీలర్లు ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం 32088 ప్యాకెట్ల పత్తి విత్తనాలు డీలర్ల దుకాణాలలో అందుబాటులో ఉన్నా యని తెలిపారు.ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి డీలర్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, తమ దుకాణంలోని స్టాక్ వివరాలు బోర్డు పై ప్రదర్శించాలని, వాటి వివరాలు ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని సూచించారు. గడువు ముగిసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్మవద్దని పేర్కొన్నారు. ప్రతి అమ్మకానికి సంబంధించి రసీదు రైతులకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు కూడా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. రైతులు డీఏపీ వాడాలని పిలుపు నిచ్చారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తునట్టు సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. పోలీసులు, వ్యవసాయ అధికారులు, దుకాణాల డీలర్లు కలిసి వీటిని అరికట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు బాగుంటేనే అందరం బాగుంటామని వివరించారు. అనంతరం డీలర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.పచ్చిరొట్ట విత్తనాలు నాటుటకు జూన్ రెండవవారం వరకు సమయం ఉన్నదని రైతులు గుర్తించాలన్నారు. పచ్చిరొట్ట పంటలు మెదక్ జిల్లాలో 6400 క్వింటాల్ అవసరం అవుతాయని ప్రణాళిక వేసుకోవడం జరిగిందని. దీనికి గాను ఇప్పటి వరకు 4462 క్వింటాళ్లు పచ్చి రొట్ట విత్తనాలు రైతులకు అందించడం జరిగింది. మిగిలిన 1938 క్వింటాళ్ల విత్తనం కూడా వారం రోజులలో రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కావున రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ సరిపడా విత్తనాలను అంద చేయుటకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల మధ్య గొడవ పెడుతున్న పారిశ్రామికవేత్తలు...



*** ఇరువురికి మైనింగ్ అనుమతి ఉన్న గొడవకు దారి తీస్తున్న మట్టి దందా**

**మనోహరాబాద్,మే 29 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన 191 ఎకరాల ప్రభుత్వ భూమిని సుమారు మూడు సంవత్సరాల క్రితం రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేసింది.దీంతో ఒక పరిశ్రమ నిర్మాణం చేయాలంటే బేస్మెంట్ స్థాయి వరకు వచ్చిన తర్వాత మట్టి నింపాలసి వస్తుంది. పరిశ్రమలు కొండాపూర్ గ్రామానికి చెందినవి కావడంతో మట్టి దందా చేసేవారు అనుమతి తీసుకొని పరిశ్రమలకు మట్టి తరలిస్తున్నారు. పక్క గ్రామమైన ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొందరు మట్టి దందాదారులు అనుమతి తీసుకొని కొండాపూర్ పరిశ్రమలకు మట్టి తరలిస్తుండగా. కొందరు మట్టి దందాదారులు పక్క గ్రామమైన ముప్పిరెడ్డిపల్లి గ్రామస్తులు కొండాపూర్ పరిశ్రమలకు మట్టి తరలించవద్దని. బుధవారం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మట్టి టిప్పర్లను అడ్డుకున్నారు.దీంతో పారిశ్రామికవేత్తలు పారిశ్రామికవేత్తలు గొడవలకు దారి తీస్తున్నారు. కొండాపూర్ గ్రామస్తులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని గ్రామ ప్రజలు పారిశ్రామికవేతలపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇందులో భాగంగా ఇరు వర్గాల మధ్య గొడవకు దారి తీస్తున్నారని పారిశ్రామికవేత్తలపై కొండాపూర్ గ్రామస్తులు మండిపడుతున్నారు. కొండాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ భూములు కావటంతో గ్రామస్తులు మాకే హక్కు ఉంటుందని ఉపాధి కల్పిస్తారని పారిశ్రామికవేతలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నామని అన్నారు.ఇదిలా ఉండగా ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మట్టి దందా దారులను తీసుకువచ్చే కొండాపూర్ గ్రామ మట్టి దందాదారులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని పారిశ్రామికవేత్తలపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మైనింగ్ అనుమతులు ఉండి గొడవ చేసుకోవాల్సి వస్తుందని ఇరు వర్గాలు పారిశ్రామిక వేతలపై పలు ఆరోపణలు చేస్తున్నారు.

# చెరువు మట్టి.. చేనుకు పుష్టి

**- ఏఓ వసంతరావు**



**జగదేవపూర్, మే 29(ప్రజాజ్యోతి):** విచక్షణ రహితంగా రసాయనిక ఎరువుల వినియోగం పెరిగి భూసారం క్షీణించి భవిష్యత్తులో వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అనుకున్న దిగుబడి రాకపోగా పెట్టుబడి పెరిగి రైతులకు నష్టాలు కలుగుతాయని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలువురు రైతులు సేంద్రీయ ఎరువుల ప్రాధాన్యం గుర్తించి చెరువుల్లోని మట్టిని తమ పంట పొలాలకు తరలించుకుంటున్నారు.దీంతో చెరువుల్లోని పూడిక తొలగడంతో పాటు రైతుల పొలాలు విలువైన పోషకాలతో నిండి సారవంతమవుతున్నాయి. ఈ మట్టిని పొలాల్లో చేసుకోవడంతో సేంద్రియ ఎరువుగా పనిచేసి భూసారం పెరిగి పంటల దిగుబడి పెరుగుతుంది. రసాయనిక ఎరువుల వాడటం తగ్గి రైతుకు పెట్టుబడి వ్యయం తగ్గుతుంది. అధిక దిగుబడితో రాబడి పెరుగుతుందని ఏఓ వసంతరావు సూచించారు.

### సూక్ష్మజీవులు, వానపాముల వృద్ధి

చెరువు మట్టితో పంట పొలాల్లో పొటాషియం, జింక్, నత్రజని, భాస్వరం, బోరాన్ వంటి పోషకాలు సమృద్ధిగా పెరుగుతాయి. పంటలో తేమ శాతం పెరగడంతో నీటి వినియోగం తగ్గుతుంది. చెరువు మట్టి పోసిన పంట భూముల్లో సుమారు మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకం తగ్గుతుంది. ఎకరాకు మూడు వేల వరకు పెట్టుబడి అదా అవుతుంది. కార్బన పదార్థాలు ఎక్కువగా ఉండటంతో మొక్కలకు మేలుచేసే సహజ సూక్ష్మజీవులు ఎక్కువగా వృద్ధిచెంది పంటలకు చీడపీడల బెడద తక్కువ అవుతుంది. వానపాములు వృద్ధిచెంది వాటి విసర్జనాలతో నేల మరింత సారవంతంగా మారుతుంది. వీటితో పాటు రైతులు వేసవి దుక్కులు లోతుగా దున్నుకోవాలి. దీనివల్ల గత ఏడాది సాగు చేసిన పంటలకు వచ్చిన చీడపీడలు, తెగుళ్లకు సంబంధించిన కీటకాల లార్వాలు బయట కొచ్చి ఎండతీవ్రతకు చనిపోతాయి. వ్యర్థాలు భూమిలో కుళ్లిపోయి ఎరువుగా మారుతుంది.

### భూసారం పెరుగుతుంది.. ఏఓ వసంతరావు

చెరువు మట్టిని పొలాల్లో వేయడంతో భూమి సారవంతమై అధిక దిగుబడికి దోహదపడుతుంది. పంటలకు కావాల్సిన పోషకాలు సమృద్ధిగా పెరుగుతాయి. పొలాల్లో నీటి నిలువ సామర్థ్యం పెరిగి మట్టిలో తేమశాతం ఎక్కువగా ఉంటుంది. తొలకరి కురిసేలోగానే రైతులు తమ పంట పొలాలకు మట్టిని తరలించుకోవాలి.

# బీఆర్ఎస్ నడ్డి విరిచిన చింతల

*** అవిశ్వాసం గలమెత్తిన ఎంపీటీసీ**
*** ఎంపీపీ పదవి కాంగ్రెస్ చేజిక్కించుకోవడంలో సఫలం**
*** అభివృద్ధే ధ్యేయంగా అడుగులు**



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న కొండపాక మండలంలో ఎంపీటీసీ చింతల సాయిబాబా వేసిన వ్యూహాత్మక అడుగులతో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలిందని జోరుగా ప్రచారం సాగుతోంది. అభివృద్ధే లక్ష్యంగా నిధుల కోసం నేతల చుట్టూ ప్రదక్షిణాలు చేసినా, ఆత్మగౌరవాన్ని ఫణంగా పెట్టీ చివరకు నేతల కాళ్ళు పట్టుకుని అభివృద్ధికి సహకరించమని వేడుకున్నా నాటి పాలకులు కనికరించలేదు. నిధులు లేక, అభివృద్ధి చేయలేక, ఓట్లేసి గెలిపించిన ప్రజలకు సమాధానం చెప్పుకోలేక పోతున్నామని, ఎంపిటిసి పదవులు ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోయాయని గతంలో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశంలో నిధుల కోసం తన ఆత్మగౌరవాన్ని ఫణంగా పెట్టి ఎంపీపీ కాళ్లు మొక్కారు. అయినప్పటికీ కూడా మాజీ మంత్రితో సహా నేతలు ఎవరు పట్టించుకోలేదు. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే తిరిగి సంపాదించుకోవాలన్నా పెద్దల మాటలను గుర్తు చేసుకొని బీఆర్ఎస్ పార్టీ ఆత్మ రక్షణలో పడే విధంగా చింతల సాయి బాబా మండలంలో చక్రం తిప్పారని నేతలు అభిప్రాయ పడుతున్నారు. గతంలో బీఆర్ఎస్ ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య పై అవిశ్వాసం గలమెత్తి మిగతా ఎంపీటీసీలతో చర్చలు జరిపి, అవిశ్వాసం నెగ్గడానికి కీలక పాత్ర పోషించి, ఎంపీపీ పదవిని బిఆర్ఎస్ పార్టీకి దూరం చేసి విజయం సాధించారు. ప్రస్తుతం ఎంపీటీసీ మంచాల అనసూయ కనక రాములు ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకొని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంలో కూడా ఆయన తనదైన శైలిలో వ్యూహాత్మక అడుగులు వేశారని తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ కొండపాక ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో బీఆర్ఎస్ నేతల ఆత్మవిశ్వాసం పై దెబ్బ కొట్టినట్లు అయిందని ప్రజలు భావిస్తున్నారు. కంచుకోటలో ఎంపీపీ స్థానం కోల్పోవడంతో బీఆర్ఎస్ నేతలకు, కార్యకర్తలకు మింగుడు పడడం లేదనీ, ఇప్పటికే దాదాపుగా చాలా మంది నాయకులు, నేతలు పార్టీని వీడి హస్తం గూటికి చేరడంతో బీఆర్ఎస్ లో ఉన్న నేతలకు ఏం చేయాలో పాలు పోవడం లేదని చర్చ నడుస్తోంది. పరిస్థితి ఇలానే ఉంటే భవిష్యత్తులో కొండపాక మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయ్యే పరిస్థితి కనబడుతోందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

## కొండపాక ఎంపీపీ పీఠం...కాంగ్రెస్ కైవసం

*** మొత్తం 14 ఎంపీటీసీ స్థానాలు**
*** ఏకగ్రీవమైన కొండపాక ఎంపీపీ స్థానం**
*** ఎంపీపీగా మంచాల అనసూయ కనక రాములు ఏకగ్రీవం.**

**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** దశాబ్దం పాటు మండలంలో చక్రం తిప్పిన బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట లాంటి కొండపాకలో ఇప్పుడు ఆ పార్టీకి గడ్డుకాలం మొదలైంది. మొన్నటి వరకు గులాబీ పార్టీ వికసించిన కొండపాక మండలంలో ఇప్పుడు గులాబీ రేకులు ఒక్కొక్కటిగా రాలిపోతున్నాయనీ పరిస్థితులు చెబుతున్నాయి. తాజాగా కొండపాక బీఆర్ఎస్ ఎంపీపీ పై ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానంలో కాంగ్రెస్ పార్టీ విజయవంతం కావడంతో బుధవారం నిర్వహించిన ఎంపీపీ ఎన్నిక ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ కొండపాక ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకుంది. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మార్గదర్శకత్వంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ కొండపాకలో దూకుడుగా ముందుకు సాగుతోంది.

### * కొండపాక ఎంపీపీ స్థానం ఏకగ్రీవం

బుధవారం ఐఓసి బిల్డింగ్ లో నిర్వహించిన ఎంపీపీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కొండపాక ఎంపిపి స్థానం బీసీ మహిళకు రిజర్వ్ అయింది. బుధవారం అడిషనల్ డిఆర్డీఏ బాలకృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్నిక ప్రక్రియ జరిగింది. రిజర్వేషన్ ప్రకారం బీసీ మహిళ మంచాల అనసూయ ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. చింతల సాయి బాబా ప్రతిపాదించగా పత్తి ఆంజనేయులు బలపరిచారు. కేవలం ఒక్కరే నామినేషన్ వేయడంతో మంచాల అనసూయ కనక రాములను ఏకగ్రీవంగా ఎంపీపీగా ఎన్నిక అయ్యారని బాలకృష్ణ ప్రకటించారు. మాజీ ఎంపీపీ ర్యాగల సుగుణ, వైస్ ఎంపీపీ దేవీ రవీందర్, మంగోల్ ఎంపీటీసీ హరిత గైర్హాజరయ్యారు.

**గెలుపు ఒకరిది.. పెత్తనం మరొకరిది : నర్సారెడ్డి**

కాంగ్రెస్ పార్టీలో నాయకులకు, కార్యకర్తలకు అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరికి మాట్లాడే స్వేచ్ఛ ఉంటుందని ఆ స్వేచ్ఛ వల్లనే మంచాల అనసూయ కనక రాములు ఎంపీపీ అయ్యారని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. బుధవారం ఎంపీపీగా ఎన్నికైన మంచాల అనసూయను ఎంపీపీ స్థానంలో కూర్చోబెట్టి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడుసార్లు ఎమ్మెల్యేగా కేసీఆర్ ను ఈ ప్రాంత ప్రజలు గెలిపించినప్పటికీ ఇప్పటివరకు ఒకసారి కూడా ఈ ప్రాంతానికి రాలేదని, ఆయనను గెలిపించిన పాపానికి ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని పేర్కొన్నారు. కొండపాక మండల నాయకులను పట్టించుకోలేదని, ఇక్కడి ప్రాంత ప్రజల అభిప్రాయాలను ఏనాడు పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. ఇక్కడ ఎమ్మెల్యేగా ఒకరిని గెలిపిస్తే పెత్తనం మాత్రం మరొకరు చెలాయించారని, ఈ ప్రాంత ఎమ్మెల్యే గా కేసిఆర్ ఇక్కడి అభివృద్ధి గురించి పట్టించుకోవాలి కానీ మాజీ మంత్రి హరీష్ రావు పెత్తనం ఏంటని ప్రశ్నించారు. నూతనంగా ఎన్నికైన ఎంపీపీ మంచాల అనసూయ కనకరాములు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.

**సంబురాల్లో కాంగ్రెస్ శ్రేణులు**

కొండపాక ఎంపీపీ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోవడంతో పార్టీ శ్రేణులు బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. నూతనంగా ఎన్నికైన ఎంపీపీ అనసూయను హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, బిసి జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్యా తదితరులు శాలువాతో సన్మానించారు. బిఆర్ఎస్ నాయకుల ఆధిపత్యంతో ఈ ప్రాంతం ఇన్ని రోజులు అభివృద్ధికి నోచుకోలేదని, ఇతర నియోజక వర్గ నేతలు పెత్తనం చెలాయిస్తూ ఈ మండలానికి ద్రోహం చేశారని, కాంగ్రెస్ రావడంతో ఆ రోజులు పోయాయని నేతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షులు వాసరి లింగారావు, కొండపాక మాజీ సర్పంచ్ చిట్టి మాధురి ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు చింతల సాయిబాబా గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్రావు, మర్పడగ ఎంపీటీసీ పత్తి ఆంజనేయులు, ఎర్రవల్లి ఎంపీటీసీ ప్రణవి శ్రీనివాస్ రెడ్డి, కొండపాక ఎంపీటీసీ ఆరుట్ల లక్ష్మీ, బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్యా, ఉప సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు ఎర్రోళ్ల రమేష్, గౌడ సంఘం జిల్లా కార్యదర్శి పెద్దంకుల శ్రీకాంత్ గౌడ్ అడ్వకేట్ , మండల కోఆర్డినేటర్ పంజా చిరంజీవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున్ మాదిగ, సోషల్ మీడియా ఇన్చార్జ్ మెరుగు ప్రభాస్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీ ల్లో ప్రభుత్వ నిషేదిత గుట్కాలు లభ్యం, కేసు నమోదు

ప్రభుత్వ నిషేదిత గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు – దోమ ఎస్సై ఆనంద్ కుమార్

దోమ మే 29 ( ప్రజాజ్యోతి) :
వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని షాపుల్లో ప్రభుత్వ నిషేధిత గుట్కా అమ్ముతున్నారనే సమాచారం మేరకు దోమ పోలీసులు అన్ని



కిరాణా, పాన్ షాప్ లలో రైడ్ చేయగా, 2 కిరాణా షాపుల్లో, ఒక పాన్ షాప్ లో ప్రభుత్వ నిషేధిత గుట్కా లభ్యం కావడంతో అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది.అదేవిధంగా ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గుట్కా అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకోడునని ఎస్సై ఆనంద్ కుమార్ తెలిపారు.

## కాలని వాసుల సమస్య లకు పరిష్కారం..

పరిగి, మే 29: (ప్రజా జ్యోతి)
పరిగి మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు ఎన్టీఆర్ నగర్ కాలనీ, మసీదు రోడ్, మల్లెమోనిగుడ రోడ్, సాయిరాం నగర్ కాలనీలలో మురుగు



కాలువలు అపరిశుభ్రంగా వుండి దుర్వాసన తోపాటు దోమల వలన ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురి అవుతున్నామని ఆయా కాలనీవాసులు మూడోవ వార్డు కాంగ్రెస్ పార్టీని ఇంచార్జ్ ఎండి. ఎజాస్ కు తెలపారు. ఈ విషయం పై ఎండి. ఎజాస్ వెంటనే స్పందించి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ని సంప్రదించి వారి ఆదేశానుసారం ఆ సమస్య జేసెబి సహాయమంతో పరిష్కారం చేయడంతో కాలనీవాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రైట్స్ ఇష్యు ప్రారంభం


హైదరాబాద్, మే 29 (ప్రజా జ్యోతి) : వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకంతో పాటు కాంట్రాక్ట్ ఫార్మింగ్ సేవలను అందించే ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ వారి రూ.38.33 కోట్ల రైట్స్ ఇష్యూ ఈనెల 24 నుంచి సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభం అయిందని ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుటూ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, సాధారణ కార్పొరేట్ అవసరాలతో సహా కంపెనీ విస్తరణ ప్రణాళికలకు వినియోగించ నున్నట్లు చెప్పారు. మే 24న ఒక షేరు ముగింపు ధర రూ.7.50 తో పోలిస్తే కంపెనీ రైట్స్ ఇష్యూ ప్రతి షేరుకు రూ.3.58కే అందిస్తున్నారు. రైట్స్ ఇష్యూ జూన్ 11న ముగుస్తుందని తెలిపారు.

## చర్మ సంరక్షణ సమస్యల కోసం వీఎల్ సీసీ పరిష్కారం

హైదరాబాద్, మే 29 (ప్రజా జ్యోతి) : చర్మ సంరక్షణ సమస్యల కోసం ప్రీమియం ఆధారిత పరిష్కారాన్ని 'క్లినిక్ రేంజ్'ని వీఎల్ సీసీ ప్రారంభించిందని వీఎల్ సీసీ ఎండి, గ్రూప్ సీఈఓ వికాస్ గుప్తా బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 35 సం.ల నైపుణ్యంతో, 2 మిలియన్లకు పైగా భారతీయ మహిళల్లో సౌందర్య పరివర్తనలను ప్రభావితం చేయడంలో వీఎల్ సీసీ ముందుందని అన్నారు. ఈ క్లినిక్ శ్రేణి వృద్ధాప్యం, మొటిమలు, పిగ్మెంటేషన్, నీరసంగా ఉండటం వంటి సమస్యలను పరిష్కరించడానికి రూపొందించ బడిందన్నారు. ఇందులో క్లెన్సర్, మాయిశ్చరైజర్లు, సీరమ్‌ల నుండి సన్‌స్క్రీన్ వరకు ఉత్పత్తులు ఉన్నాయన్నారు. బ్రాండ్ ఫేషియల్ కిట్‌ల వంటి నిర్దిష్ట వర్గాల్లో కొత్త ఆవిష్కరణలను తీసుకువస్తోందన్నారు.

## దేశంలో ప్రతిష్టాత్మకంగా రేంజ్ రోవర్ తయారీ

హైదరాబాద్, మే 29 (ప్రజా జ్యోతి) : భారత్ లో 'రేంజ్ రోవర్ హౌస్'ను ఏర్పాటు చేసి రాబోయే రోజుల్లో లగ్జరీ కార్లను పూణేలోని జెఎల్ఆర్ ఫెసిలిటీలో తయారు చేయబోతున్నట్లు జేఎల్ఆర్ ఇండియా ఎండీ రాజన్ అంబ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుటూ పూనేలోని అలీబాగ్ పట్టణంలో రేంజ్ రోవర్ హౌస్ ని ఏర్పాటు చేశామన్నారు. భారత దేశంలో ఉత్పత్తి చేయబడే రేంజ్ రోవర్ వాహనాలతో పాటు ప్రత్యేకంగా భారతీయ మార్కెట్ కోసం రూపొందించిన కార్లను ఇక్కడ ప్రదర్శిస్తారని తెలిపారు. 'మేడ్ ఇన్ ఇండియా' లగ్జరీ వాహనాన్ని సొంతం చేసుకున్నందుకు భారతీయులకు గర్వకారణంగా నిలుస్తుందన్నారు.



## పార్లమెంట్ ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం

కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు రేపటి లోపు ఆర్డీవో కార్యాలయంలో సమర్పించాలి
-ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు

తాండూర్ మే 29 ప్రజా జ్యోతి :
పార్లమెంట్ మెంట్ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియ




ముగియడంతో ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధమైనట్లు ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి, తాండూర్ ఆర్డీవో యం శ్రీనివాసరావు వెల్లడించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల నాలుగున జరగనున్న పార్లమెంట్ అభ్యర్థుల ఓట్ల లెక్కింపు కు సర్వం సిద్ధమైందని చెప్పారు. ఎన్నికలు ముగిసిన తదుపరి ఈవీఎం యంత్రాలు భద్రపరిచిన విషయం తెలిసిందే అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా కౌంటింగ్ చేపట్టాలని ఆదేశాలు ఉన్నాయన్నారు. వచ్చేనెల జూన్ 4 న ఉదయం 5 గంటల లోగా కౌంటింగ్ సిబ్బంది అందరూ కూడ చేవెళ్లలోని కౌంటింగ్ కేంద్రానికి (



బిఎస్సిట్ కళాశాల )కు చేరుకోవాలన్నారు. ఎం.పి. గా పోటీలో ఉన్న 43 మంది అభ్యర్థులు అందరూ కూడ 56 తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు గురువారం సాయంత్రం 5.00 గంటల లోగా సమర్పించాలని కోరారు . అట్టి ఏజెంట్ల వివరాలను స్థానిక పోలీస్ శాఖకు పంపించిన తదుపరి నివేదిక ఆధారంగా ఐడి కార్డులు జారీ చేస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో తహసిల్దార్ లు మునిరుద్దీన్, కిషన్, వెంకటేష్, మాస్టర్ ట్రైనర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం చెరువు గ్రామంలో పలు శుభకార్యంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ హరిశంకర్

మోమిన్పేట్, మే 29( ప్రజా జ్యోతి )
మోమిన్పేట్ మండల్ దుర్గం చెరువు గ్రామంలో పల్లి శ్రీనివాస్ విజయ కూతుర్ల ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్



హరిశంకర్. తలారి చింటూ లావణ్య పెండ్లి రోజు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ హరిశంకర్ ఆయనతో పాటు గ్రామస్తులు ఈ శుభ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది శ్రీ చైతన్య యూత్ సభ్యులు బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆయనతో పాటు గ్రామస్తులు శ్రీ చైతన్య యూత్ సభ్యులు పెండ్లి రోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు కేక్ తినిపించడం జరిగింది ఇలాంటి సంతోషమైన శుభకార్యాలు మరవకుండా జరుపుకోవాలని మాజీసర్పంచ్ హరిశంకర్ ప్రతి ఒక్కరితో చెప్పడం జరిగింది ఎవరికైనా ఆర్థిక ఇబ్బంది ఉంటే నాకు చెప్తే నాకు తోచిన సహాయం చేస్తానని చెప్పడం జరిగింది
యూత్ సభ్యులు ఎంతో సంతోషపడ్డారు ఆయన సొంత సహాయంతో చింటూ లావణ్య పెండ్లి రోజు శుభకార్యాన్ని ఆయన సొంత సహాయంతో చింటూ లావణ్య పెండ్లిరోజు శుభకార్యాన్ని జరిపారు కులమత బేధాలు లేకుండా అందరూ ఐక్యత కలిగి ఈ కార్యక్రమాలను జరిపారు పల్లె శ్రీనివాస్ విజయవారి కూతుర్లను ఆయన ఆశీర్వదించడం జరిగింది ఎల్ మోహన్ (లావణ్య )వార్డ్ మెంబర్ ఎర్ర వెంకటేశు. పల్లె అంజి.పల్లె అశోక్. మైనార్టీ సభ్యులు ఎర్ర నవీన్. టి రమేష్. రావి చెట్టు శ్రీనివాస్. వెంకట్ రెడ్డి.గడ్డ వెంకటయ్య.నరేందర్ మహేందర్ కిందికేర్ రాజు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## అధిక దిగుబడి కోసం రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చెయ్యాలి

నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తాం
వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మే 29(ప్రజా జ్యోతి):
జిల్లాలో రైతులు నాణ్యమైన విత్తనాల కొనుగోలు చేసేందుకు నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో రైతులకు విత్తనాల కొనుగోలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించాలని



చర్యలు తీసుకోవాలని, రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి తమ పొలంలో నాటినప్పుడే మంచి పంట దిగుబడులు వస్తాయని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశం హాలులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో నకిలీ విత్తనాలు కొని రైతులు నష్ట పోకుండా వ్యవసాయ అధికారులు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని, సీడ్ పత్తి విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విడిగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, సంబంధిత కంపెనీ లేబుల్ ఉన్న ప్యాకెట్లను కొనాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకుంటే ఒకవేళ నకిలీ విత్తనాల కారణంగా దిగుబడి రానప్పుడు సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి గురించి రైతులు, ఇతర పౌరులు ఎవరైనా సరే సమాచారం ఇస్తే వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్ యంత్రాంగం సహాయంతో వారిపై చర్యలు తీసుకుంటామని, అందుకే ముందు జాగ్రత్తగా విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వ్యవసాయ అధికారులు అవగాహన కార్యక్రమాలు




తెలిపారు. ఈ సందర్భంగా మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పి కోటి రెడ్డి మాట్లాడుతూ, రైతులకు సమావేశాలు ఏర్పాటు చేసి విత్తనాల కొనుగోలు పై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, టాస్క్ ఫోర్స్ టీంల సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు. రైతుల దగ్గరకు వెళ్లి ఏ కంపెనీ విత్తనాలు కొన్నారని వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. చెక్ పోస్ట్ దగ్గర చెకింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వ్యవసాయ అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, ఆర్డిఓ లు వాసు చంద్ర, శ్రీనివాస్, ఎడిఎలు, ఎఓలు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ట్రాఫిక్ సమస్యలు పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి,మే29 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని విజయ నగర్ కాలనీ,నవోదయ కాలనీ లలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారాని కై తీసుకోవాల్సిన చర్యల పై ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, కాలనీ వాసులతో కలిసి కానీలలో పర్యటించి తీసుకోవాల్సిన చర్యల పై పలు సూచనలు సలహాలు ఇచ్చిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రచించాలని,కాలనీలలో నెలోకన్న ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అవసరం ఉన్న చోట విభాగిణి లు ఏర్పాటు చేయాలని, రోడ్డు మల్లింపు చర్యలను తీసుకోవాలని, రోడ్డు దాటే వద్ద సూచిక బోర్డులు పెట్టాలని ,వాహనాల రద్దీ వలన ఉదయం పూట,సాయంత్రం పూట రహదారులు నిత్యం రద్దీగా మారి కాలనీల వాసులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు అని , ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉంది అని ,పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,ఉద్యోగులు,ప్రజలు ట్రాఫిక్ వలన నరకయాతన అనుభవిస్తున్నారు అని , గంటల కొద్దీ రోడ్డు పైన ఉండలసి వస్తుంది అని, ట్రాఫిక్ సమస్య కు వెంటనే పరిష్కారం చూపాలని,ప్రత్యామ్నాయ మార్గాల పై దృష్టి పెట్టాలని, ప్రజలకు సాంత్వన చేకూరేల అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ గారు ట్రాఫిక్ సిబ్బందికి తెలియచేసారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ప్రజలకు ట్రాఫిక్ పైన అవగాహన కలిపించాలని ఎమ్మెల్యే గాంధీ గారు తెలియచేసారు. ప్రజలకు సుఖవంతమైన, ట్రాఫిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని




ఎమ్మెల్యే గాంధీ గారు తెలిచేయలని, కాలనీ వాసులు కూడా సహకరించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అందరి సహకారంతో ట్రాఫిక్ సమస్య కు పరిష్కారం చూపెట్టవచ్చు నాని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని ఎమ్మెల్యే గాంధీ గారు అధికారులకు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్, సత్యనారాయణ,నవీన్, స్వరూప, లావణ్య మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల పైన ఉక్కు పాదం మోపిన రెవిన్యూ అధికారులు

అమీన్ పూర్ సర్వే నంబర్ 1042 అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన రెవిన్యూ అధికారులు
ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసిల్దార్ హెచ్చరిక

ప్రజా జ్యోతి/పటాన్ చెరు
అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధి లోని టీచర్ కాలనీ అనుకోని ప్రక్కన ఉన్న ప్రభుత్వ సీలింగ్ భూమి సర్వే నంబర్ 1042 లో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను అమీన్ పూర్ తహశీల్దార్ రాధ



ఆదేశాల మేరకు రెవిన్యూ ఇన్స్ పెక్టర్ ఆధ్వర్యంలో కూల్చివేతలు నిర్వహించారు, జెసిబి ల సహాయంతో నిర్మాణాలను నేలమట్టం చేశారు, ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ తాము పార్లమెంట్ ఎన్నికల విధులలో ఉండడంతో ఇదే సమయాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అక్రమార్కులు రెచ్చిపోయి ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేశారని తెలిపారు, విషయం తమ దృష్టికి రాగానే అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపామని తెలిపారు, భవిష్యత్తులో ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చట్టపరమైన తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, అమీన్ పూర్ మండల పరిధిలోని గ్రామాల ల్లో ఎవరైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని తహసిల్దార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, మే 29(ప్రజాజ్యోతి):
తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ 2024 ను స్థానిక ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" లాంచనంగా ప్రారంభించారు.





ఈ సందర్భంగా నిర్వాహకులతో పాటు ఆయా జట్ల సభ్యులకు శుభాభినందనలు తెలిపారు. స్టేడియంలో మొదట బ్యాటింగ్ చేసి టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడాకారుల సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు. వేసవి సెలవుల సందర్భంగా విద్యార్థులకు, యువకులకు ఉపయోగపడే క్రీడలను ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ప్రభుత్వం క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తుందని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.

## సేవా రత్న అవార్డు'కు ఎంపికైన డా.జి.అనూహ్య రెడ్డి

జూన్ 22న లండన్ లో అందుకోనున్న అరుదైన పురస్కారం

హైదరాబాద్, మే 29 (ప్రజా జ్యోతి) :
యూకే పార్లమెంట్ వారు అందజేసే అరుదైన పురస్కారం 'సేవా రత్న అవార్డు-2024'కు కోవిద సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కళా బంధు, ప్రముఖ సంఘ సేవకురాలు డాక్టర్ జి.అనూహ్య రెడ్డి ఎంపికయ్యారు. ఫౌండే షన్ ద్వారా పేదలకు నిజాయితీగా అం దించిన సేవలను గుర్తించి హైదరాబాద్ నగరానికి చెందిన కళాబంధు అనూహ్య రెడ్డిని ఈ అరుదైన పురస్కారానికి ఎంపిక చేశారు. జూన్ 22వ తేదీన లండన్ పార్లమెంట్ వేదికగా హౌస్ ఆఫ్ లార్డ్స్ లో ఈ అరుదైన పురస్కారాన్ని ఆమె అందుకోనున్నారు.



2014 నుంచి కోవిద సహృదయ ఫౌండేషన్ ద్వారా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నిస్వార్థంగా ఆమె పేదలకు అందించిన సేవలను సోషల్ మీడియా ద్వారా, వివిధ ఎన్జీవోల ద్వారా, టెలిఫోనిక్ సర్వేల ఆధారంగా గుర్తించిన లండన్ పార్లమెంట్ వారు అనూహ్య రెడ్డిని ఈ అత్యున్నత పురస్కారంతో సత్కరించనున్నారు.

## పిట్లం రవీందర్ ముదిరాజ్ పదవి విరమణ వీడ్కోలు

హైదరాబాద్, మే 29 (ప్రజా జ్యోతి) : ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని ఆలిండియా రేడియో స్టేషన్ కేంద్ర ప్రభుత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఇంజనీరింగ్ శాఖ బలరాం యాదవ్ అన్నారు. నాంపల్లి ఏఐఆర్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్



టెక్నీషియన్ ఎలక్ట్రీషియన్ పిట్లం రవీందర్ ముదిరాజ్ 35 ఏళ్లుగా విధులు నిర్వహించి పదవి విరమణ చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రముఖ జానపద కళాకారుడు జీ.మల్లేష్, రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశమోని శ్యాంరావు ముదిరాజ్, పి.లావణ్య, ఎస్.విజయలక్ష్మి, దయానంద్, ఏఐఆర్ సిబ్బంది, యోగా గురువు ఎస్.రామకృష్ణ శాస్త్రిలు ఘనంగా సన్మానించారు. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ మెసేజ్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

## మానేరు పరివాహ ప్రాంతాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిది

### సహజ వనరులను పరిరక్షించుకుందాం: బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కుల సురేష్ రెడ్డి

సుల్తానాబాద్ మే 29 (ప్రజా జ్యోతి) మానేరు పరివాహక ప్రాంతమును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. పెద్దపెల్లి జిల్లాలో ఇసుక రీచ్ ల పేరుతో మానేరు విధ్వంసాన్ని అక్రమ తవ్వకాలను అక్రమ రవాణా గురించి సురేష్ రెడ్డి పోరాటం చేస్తూ వాటిని నిలిపివేయాలని చెన్నైలోని గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేసి విజయం సాధించిన సందర్భంగా సురేష్ రెడ్డిని సుల్తానాబాద్ మండలంలోని మానేరు పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు మంగళవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపెల్లి నియోజకవర్గం సహజ వనరుల సంపదతో కూడుకున్నదని ఇలాంటి సహజ వనరులు ఎక్కువగా ఉన్న నియోజకవర్గం రాష్ట్రంలో లేదని ఈ సహజవానులను భవిష్యత్ తరాల వారి కోసం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మానేరు వాగులో ఇసుక రీచ్ ల పేరుతో గత పాలకులు విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేస్తూ వందల లారీలకొద్దీ అక్రమంగా రవాణా చేస్తూ కోట్లాది రూపాయలను అక్రమంగా ఆర్జించారని అన్నారు, జీవనోపాధి కోసం మానేరు పరివాహ ప్రాంత గ్రామాల యువత ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తే అధికారులు ట్రాక్టర్లు పట్టుకొని 5000 జరిమానా అంటూ ట్రాక్టర్లు సీజేస్తామంటూ బెదిరించారని కానీ వారి కళ్ళముందే నిత్యం వందలాది లారీలు వెళ్తుంటే వాటిని వదిలేసారని దగ్గరుండి పంపించాలని అన్నారు ఇసుక రీచ్ పేరుతో జరిగిన మానేరు విధ్వంసం పెద్ద ఎత్తున ఇసుక తరలింపుతో భవిష్యత్తులో ఈ ప్రాంతంలో తాగు సాగునీటి కొరత తలెత్తబోతుందని వాటిని నివారించేందుకు రైతుల ప్రయోజనం కోసం తాను ఇలాంటి ప్రలోభాలకు లోగకుండా పోరాడి రైతులకు అనుకూలంగా న్యాయాన్ని తీసుకువచ్చానని అన్నారు, భవిష్యత్తులో కూడా మానేరు వాగులు రక్షించుకోవడానికి అందరూ తనకు అండగా నిలవాలని కోరారు అనంతరం వివిధ గ్రామాలకు చెందిన రైతులు యువకులు సురేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజి జెడ్పిటిసి గుర్రాల మల్లేశం, సత్యనారాయణ రెడ్డి, వేల్పుల రాజన్న పటేల్, కూకట్ల నాగరాజు, ఇగురం రామస్వామి, వడ్లకొండ మహేష్, సంతోష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు




## ప్రజాసేవలో అధికారులు విఫలం కాకూడదు

### – సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కథలాపూర్, మే 29(ప్రజాజ్యోతి): ప్రజలకు సేవ చేయడంలో అధికారులు విఫలం కాకూడదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జవ్వాజి రేవతి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మొట్టమొదటిసారి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే హోదాలో హాజరైన ఆది శ్రీనివాస్ కు ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రస్తుతం మరికొద్ది రోజుల్లో వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు విత్తన సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సాగు నీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని త్వరలోనే కలికోట సూరమ్మ చెరువుకు సంబందించిన పనులు ప్రారంభమవుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను పెంచాలని కోరారు. వర్షాకాలంలో మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ కి వెళ్ళే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పాఠశాల ఆవరణలో నీరు ఆగకుండా చర్యలు తీసుకోవాలని మహిళలకు స్వయం ఉపాధిలో భాగంగా కుట్టుమిషన్లు ద్వార ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతి, జెడ్పీటీసీ నాగం భూమయ్య, వైస్ ఎంపీపీ కిరణ్ రావు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు బొడ్డు బాలు, ఎంపిటిసిలు కొండ ఆంజనేయులు, వేముల గంగారాజం, కో ఆప్షన్ రఫీ, ఎంపిటిసిలు, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ ప్రవీణ్, ఎమ్మార్వో ముంతాబీజొద్దీన్, వివిధ శాఖల అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



## కొనాయపల్లిలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల ఉత్సవం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

వేములవాడ, మే 29, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణ పరిధిలోని కొనాయపల్లిలో లక్కామారు మున్నూరు కాపు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోచమ్మ బోనాల మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో సకాలంలో వర్షాలు పడి రైతులు, ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.



## హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర

వేములవాడ, మే 29, (ప్రజాజ్యోతి): జూన్ 1వ తేదీన జరగబోయే పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని వేములవాడ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నేడు గురువారం రోజున హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు ఉత్సవ సమితి సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ పట్టణంలోని భీమేశ్వరాలయం నుండి మొదలై పట్టణ పురవీధుల గుండా ఈ శోభాయాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి పట్టణ ప్రజలు, హనుమాన్ దీక్షాపరులు అందరూ హాజరై, విజయవంతం చేయాలని కోరారు.



## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం

ముస్తాబాద్ మే 29(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం రామలక్ష్మణ పల్లె గ్రామంలో గత మూడురోజుల క్రితం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి రేకులు ఎగిరి పోవడంతో మూడు కుటుంబాలు గూడును కోల్పోయాయని గూడెం వాస్తవ్యులు చిట్నేని మాధవి వెంకటేశ్వర రావు దంపతులకు తెలుపగానే బోయిని ఎల్లం,బోయిని లచ్చవ్వ,ఉబిది మల్లయ్య కుటుంబాలకు ఒక్కరికి 10,000 చొప్పున ముగ్గురికి ఆర్థిక సాయం అందించారు.ఆ నిరుపేద కుటుంబాలు మరియు రామలక్ష్మణ పల్లె మాజీ సర్పంచ్ దమ్మ రవీందర్ రెడ్డి మరియు గ్రామస్తులు మాధవి వెంకటేశ్వర్ దంపతులకు ధన్యవాదాలు తెలిపారు.



## పాఠశాలల్లో జూన్ 4లోగా పనులన్నీ పూర్తి కావాలి..

### రాత్రింబవళ్లు కష్టపడండి.. జాప్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు..

### ఎప్పటికప్పుడు ఎంబీలు రికార్డు చేయాలి..

### పనుల పురోగతిని ప్రతి రోజూ సమీక్షిస్తా..

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై స్పెషల్ ఆఫీసర్లతో సమీక్ష

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులన్నీ జూన్ 4వ తేదీ లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం రాత్రింబవళ్లు కష్టపడి పనులు చేయించాలని సూచించారు. బుధవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో చేపట్టిన పనుల పురోగతిపై స్పెషల్ ఆఫీసర్లు, ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతులకు సంబంధించిన పనులన్నీ సత్వరమే పూర్తి కావాలని సూచించారు. పనుల్లో జాప్యం జరిగితే ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేగవంతంగా పనులకు సంబంధించిన ఎంబీ రికార్డులను పూర్తి చేసి డీఈఓ ఆఫీస్ లో అందజేయాలని సూచించారు. స్వశక్తి మహిళల భాగస్వామ్యంతో పనులను చేపట్టాలని, వారు ముందుకు రానిచోట వేరే వారితో పనులు పూర్తి చేయించాలని పేర్కొన్నారు. పనులు చేయించిన వారికి మూడు శాతం అడ్మిన్ ఛార్జీలు చెల్లించాలని, చేయించాని వారికి చార్జీలు చెల్లించవద్దని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 345 పాఠశాలల్లో పనులు సాగుతున్నాయని వివరించారు. జూన్ 4లోగా పాఠశాలల్లో మౌలిక వసతులకు సంబంధించిన పనులన్నీ పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రతిరోజు పనులపై సమీక్ష జరుపుతానని, ఎంబీ రికార్డుల సంబంధించిన సమాచారాన్ని తీసుకుంటానని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పనులపై ఎవరు కూడా నిర్లక్ష్యంగా ఉండవ ద్దని, రాత్రింబవళు పనులు చేయించాలని సూచించారు. పాఠశాలలన్నీ కలరింగ్ తో సహా సిద్ధం చేసి ఉంచాలని పేర్కొన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో సైతం మౌలిక వసతులు కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విద్యుత్తు, తాగునీటి సరఫరా ఇతర వసతులు కల్పించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ స్పెషల్ ఆఫీసర్లు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని పేర్కొన్నారు. పనులన్నీ వేగవంతం చేసి సత్వరమే పూర్తి చేయించాలని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ శ్రీధర్, డీఈఓ జనార్ధన్ రావు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, పీఆర్ ఈఈ శ్రీనివాస్ రావు, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు.






## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### పరీక్షకు ముందుగానే అభ్యర్థులు కేంద్రానికి చేరుకోవాలి

### ఎలక్ట్రానిక్ పరికరాలకు పరీక్ష కేంద్రాలలోకి అనుమతి లేదు

### జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, మే 29, (ప్రజాజ్యోతి): వచ్చే నెల 9 వ తేదీన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. వచ్చే నెల 9 వ తేదీన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని మినీ మీటింగ్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్ తో కలిసి బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు జిల్లాలో 4699 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 15 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. ప్రిలిమ్స్ పరీక్షకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే, జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా నెలకొల్పిన కంట్రోల్ రూమ్ 9398684240 నెంబర్ కు ఫోన్ చేయవచ్చని సూచించారు.



పరీక్ష కేంద్రాలలో టేబుల్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రాలలో సిసి కెమరాలను ఏర్పాటు చేయాలని, ప్రశ్నపత్రాలను పంపిణి మొత్తం సిసి కెమరాల ద్వారా కెమరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలకు వచ్చే దివ్యంగులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రానికి అభ్యర్థులు ముందుగానే చేరుకోవాలని, అలస్యం అయిన వారిని పరీక్షకు అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతి పరీక్షా కేంద్రంవద్ద మంచినీరు, టాయిలెట్లు సక్రమంగా ఉండేలా చూడాలని, ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా ముందుగానే సరిచూసుకోవాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షను వ్రాసే వారితో పాటు ఇన్ విజిలేటర్లకు సైతం అనుమతిలేదని తెలిపారు. ఒక్క చీఫ్ సూపరిండెంట్ వద్ద తప్ప ఎవ్వరి మొబైల్ ఫోన్ లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆర్టీసీ అధికారులు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు నడిపించాలని, సెస్ అధికారులు విద్యుత్ సరఫరా లో ఎలాంటి లోపం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరీక్షకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్, డీఐఈఓ మోహన్, డీఈఓ రమేష్ కుమార్, డీటీఓ లక్ష్మణ్, సిరిసిల్ల వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సి 2020 ఎరీయర్స్ బిల్స్ ఎన్నిసార్లు సమర్పించాలో!

ప్రజాజ్యోతి,కరీంనగర్: గత రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు 2018 లో ప్రకటించవలసిన వేతన సవరణను అట్టహాసంగా ఉద్యోగులకు ఎంతో గొప్ప పిఆర్సి ఇస్తున్నామని రెండు సంవత్సరాలు ఆలస్యంగా 2020 ప్రకటిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు 51, 2021 మే నెలలో ప్రకటించారు. దాని ప్రకారం ఉద్యోగులకు వేతన సవరణ చేయవలసి ఉన్నది. అందులో భాగంగా పిఆర్సి ఏరియర్స్ 1.4.2021నుండి 31.5.2021 రెండు నెలల ఏరియర్స్ ను నగదు చెల్లిస్తామని ఉత్తర్వులు ఇచ్చారు.ఆ ఉత్తరువు ప్రకారము 18 వాయిదాల బిల్లులను స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వారి పరిధిలోని అందరూ ఉపాధ్యాయుల,ఉద్యోగుల బిల్లులు తయారుచేసి 2022లో ఎస్ టి ఓ కార్యాలయాల్లో సబ్మిట్ చేశారు. ఆనాటి నుండి ఫైనాన్షియల్ ఇయర్ మార్చి 2023 వరకు బిల్లులు చెల్లింపులు కాక ఆ బిల్లులను రిజెక్ట్ చేశారు. స్కూల్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని, హై స్కూల్ స్థాయిలోని సుమారు 60 మంది ఉపాధ్యాయుల బిల్లులు తిరిగి మళ్లీ చేసి చెల్లింపులకు ఎస్ టి ఓ కు సబ్మిట్ చేశారు. మార్చి 2024 ఫైనాన్షియల్ సంవత్సరము వరకు మళ్లీ చెల్లింపులు చేయక ఆ బిల్లులన్నింటినీ మళ్ళీ రిజెక్ట్ చేశారు. రెండు నెలల ఏరియర్స్ను మూడుసార్లు బిల్లులు చేసిన ఫలితం లేకుండా పోయింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆ బిల్లులను వెంటనే రీజనరేట్ చేస్తూ చెల్లింపులు చేయాలని రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జాలి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు కే తిరుపతి రెడ్డి

జమ్మికుంట,మే29( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ముఖ్యంగా హెల్త్ కార్డు, నివేషణ స్థలాలు, రైల్వే పాసులను పునరుద్ధించలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఫోర్త్ స్టేట్ అని చెప్పుకునే జర్నలిస్టులకే రక్షణ లేకుండా పోతుందని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే కలం కార్మికులకు గుర్తింపు లేకుండా పోతుందని అన్నారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి టిడబ్ల్యుజేఎఫ్ కృషి చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో హుజరాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్, ప్రధాన కార్యదర్శి అయిత రాదా కృష్ణ, భూపతి సంతోష్, అరికెళ్ల భానుచందర్ ఏబుసి సంపత్, సుధాకర్, ఖాజా ఖాన్,కొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు..




## చిన్నారులు ఏగోలపు జ్యోషిక ,ఏగోలపు కౌశిక్ లకు బంగారు నంది అవార్డు

సుల్తానాబాద్ మే 29 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ కరోన విపత్కర సమయంలో చేసిన సేవాకార్యక్రమాలగాను పుట్టినరోజు వేడుకలు, డిసెంబర్ 31 వేడుకలు వద్దని చేస్తున్న ఛాలెంజ్ ప్రోగ్రాంలకు గాను చిన్నారులు ఏగోలపు జ్యోషిక , ఏగోలపు కౌశిక్ లకు బంగారు నంది అవార్డు – 2024 ఇందిర ఫౌండేషన్ అధ్యక్షురాలు డా ఎన్ ఇందిర, ప్రధాన కార్యదర్శి డా"ఆలూరి విల్సన్ గార్ల ఆధ్వర్యంలో ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతి లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా సినీ నటులు, దర్శకులు నిర్మాత పంజాల జైహింద్ గౌడ్,ప్రముఖ దర్శకుడు ఎస్ వి కృష్ణరెడ్డి,ప్రముఖ నిర్మాత కె అచ్చిరెడ్డి, సినిమా నటులు చింతకుంట రామ్ మానిక్, జబర్దస్త్ ఆర్టిస్ట్ సునామీ సుధాకర్, సద్దాం హుస్సేన్,చిక్కడపల్లి సి ఐ ఏ. సీతయ్య,కళావేదిక పత్రిక ఎడిటర్ రాయవరపు భువన, దర్శిని సినిమా హీరోయిన్ దర్శిని గార్ల చేతుల మీదుగా ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ వారు ఏగోలపు జ్యోషిక ,ఏగోలపు కౌశిక్ లకు బంగారు నంది అవార్డు – 2024 అందజేశారు.ఈ సందర్భంగా చిన్నారులు జ్యోషిక, కౌశిక్ లు మాట్లాడుతూ కరోన విపత్కర సమయంలో చేసిన సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎన్ ఇందిర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆలూరి విల్సన్ కృతజ్ఞతలు తెలియజేశారు.




## రైతులకు అవగాహన సదస్సు

బీరుపూర్, మే 29 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండలంలోని తుంగూర్ చిత్రవేణిగూడెం తదితర గ్రామాల్లో వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. లైసెన్స్ ఉన్న షాప్ ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులు రశీదులు తప్పకుండ తీసుకోవాలని సూచించారు. విత్తనాల బ్యాగులపై గడువు తేదీలను గమనించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ అనూష, ఏఈఓలు సందీప్, శిరీష రైతులు పాల్గొన్నారు.



## ఎన్నికలప్రచారంలో ఖాజా గౌస్

ఇల్లందు, మే 29, ప్రజాజ్యోతి: పంజాబ్ రాష్ట్రంలోని లుధియానా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అమరేందర్ సింగ్ రాజా గెలుపు కోసం బుధవారం కో - అబ్జర్వర్ ఖాజా గౌస్ మోహినుద్దీన్ ప్రచారం నిర్వహించారు. యంపి ఆర్ఎస్ ఏఐసిసి మైనారిటీ విభాగ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ గర్హి, పంజాబ్ పీసీసీ కార్యదర్శి సుశీల్ మల్హోత్రా లతో కలిసి ముమ్మర ప్రచారం చేపట్టారు. ప్రచారానికి ముందుగా జరిగిన



కార్యక్రమంలో పంజాబ్ ఎన్నికల కో- అబ్జర్వర్ ఖాజా గౌస్ మోహినుద్దీన్ ను ప్రముఖులు వేదికపైకి సాధారణంగా ఆహ్వానించారు. పంజాబ్ రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థి అమరేందర్ సింగ్ రాజా గెలుపు కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశ ప్రజల కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు. పంజాబ్ రాష్ట్రంలో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. పంజాబ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల అక్కడి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు.

## పాఠశాలల విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందాలి...

### జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 29, ప్రజాజ్యోతి : బుధవారం కొత్తగూడెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద్ ఖని నందు గల బుక్స్ గోడౌన్ నందు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ పాఠ్యపుస్తకాల పంపిణీ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకి రావలసిన అన్ని




పాఠ్య పుస్తకాలు జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని, అక్కడి నుంచి అన్ని మండల కేంద్రాలకు అన్ని పాఠ్య పుస్తకాలు సరఫరా అవుతాయని, పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలను అందజేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేశామని తెలియజేశారు. మొత్తం 4,46,280 పాఠ్య పుస్తకాలను మండల కేంద్రాలకు చేరుకొని, అక్కడ నుండి అన్ని పాఠశాలలకు ఈ వారంలో చేరుకుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గారి చేతుల మీదుగా కొత్తగూడెం మండలానికి చెందిన పాఠ్య పుస్తకాలను మండల విద్యాధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి , జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఏ. నాగరాజ శేఖర్, యస్. కె. సైదులు, మండల విద్యాధికారి జుంకీ లాల్, బుక్స్ గోడౌన్ ఇంచార్జ్ రవి ప్రతాప్ మరియు విద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి..

### కలెక్టర్ ప్రియాంక అల..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 29, ప్రజాజ్యోతి : బుధవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి పాటించాల్సిన జాగ్రత్తల గురించి సంబంధిత అ ధికారులతో సమీక్ష




సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల నిర్వహించారు. ఇందులో భాగంగా పరిసరాల పరిశుభ్రత గురించి రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్, జిల్లా మరియు ప్రాథమిక వైద్య కేంద్రం స్థాయిలో పాటు చేయడం జరిగిందని అధికారులు కలెక్టర్ వివరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా కేసుల నివారణ గురించి ఇంటింటిని సందర్శించి చివర కేసులను గుర్తించి, తగిన వైద్యం అందించి ఆరోగ్య కేంద్రానికి పంపించాలని కారులను ఆదేశించారు. రాబోయ వర్షాకాలంలో ముందు జాగ్రత్తగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. మున్సిపాలిటీ పరిధిలో కాలువలు పూడిక తీయించాలని మున్సిపల్ కమీషనర్ లను ఆదేశించారు. గ్రామ పంచాయతీ లలో పారిశుద్ధ సిబ్బంది తో కాలువ ల లో గల బురద తీయించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ డెంగ్యూ మరణాలు జరగకుండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి శిరీష, డాక్టర్ రవి బాబు, డాక్టర్ రాధా మోహన్, డాక్టర్ రాకేష్ కుమార్, డాక్టర్ స్పందన, మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

సత్తుపల్లి, మే 29: (ప్రజా జ్యోతి) వేసవి తాపం ఎక్కువగా ఉండటంతో సత్తుపల్లి సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు ఉచిత మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ వెంకట రామ మాట్లాడుతూ సత్య సాయి సేవ సమితి నుండి నిరంతరం ప్రజలకు ఉచిత సేవలు అందిస్తున్నామని కాలానికి అనుగుణమైన అవసరాలు తీరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నామని అన్నారు. దాతలు సహకరిస్తే సత్యసాయి సేవా సమితిని మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ ఇంచార్జ్ సి.హెచ్ అనురాధ, సేవాదళ్ ఇంచార్జ్ ప్రతాప్, కోఆర్డినేటర్ రత్తయ్య, దాత కమల, నిరంతర సేవా విభాగం నరసింహారావు, రమ, పాల్గొన్నారు.



## గ్రూప్ -1 పరీక్ష ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం ..

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 29, ప్రజాజ్యోతి : బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జూన్ 9న జరగనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో మొత్తం 8875 మంది పరీక్షలు హాజరుకానున్నారని, ఇందు కుగాను జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోఅభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష జరిగే రోజు ఉదయం తగిన భద్రత మధ్య ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను తరలించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎటువంటి గందరగోళానికి గురి కాకుండా కాకుండా ఒక ప్రధాన గేటు ద్వారానే పరీక్షా కేంద్రం లోపలకు వెళ్ళు విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని తెలిపారు. జూన్ 9 న 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాలలోనికి అనుమతించాలని, 10 గంటలకి పరీక్ష కేంద్రాల ప్రధాన గేట్లు మూసివేయ్యాలని ఆదేశించారు. అభ్యర్థులు బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా నిర్వహించాలని సూచించారు. తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు అమర్చాలని సూచించారు. సెల్ ఫోన్లు మరియు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులు పరీక్ష కేంద్రాలలోనికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరీక్ష కేంద్రాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తే ఎలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పటిష్టమైన బందోబస్తు మధ్య ఉంచాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు వాటిని జాగ్రత్తగా తీసుకెళ్లాలని, కేంద్రాల వద్దకు ఇన్ టైంలో చేరేలా చూడాలని సూచించారు. పరీక్ష కేంద్రాల కిటికీలు వద్ద నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ఈ విధంగా ప్రహరీ గోడల వెంట చుట్టూరా తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షలకు సంబంధించి





ఎలాంటి మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజ్ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. రీజనల్ కోఆర్డినేటర్స్ చీఫ్ సూపర్డెంట్లు సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని, అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీందర్ నాథ్, టి జి పి ఎస్ సి రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ జగన్మోహన్ రాజు, డి.ఎస్.పి రెహమాన్, కలెక్టరేట్ సూపర్డెంట్ తిరుమల చారి, చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్పాట్ బృందాలు మరియు రూట్ ఆఫీసర్లు సంబంధిత అధికారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి హాస్పిటల్, క్లినిక్, డయాగ్నొస్టిక్ సెంటర్లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి..

### కలెక్టర్ ప్రియాంక అల..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 29, ప్రజాజ్యోతి : బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా






వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ మీటింగ్ నిర్వహించారు.

ఈ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్ మరియు క్లినిక్ మరియు డయాగ్నొస్టిక్ సెంటర్ ,ఆయుర్వేదిక్, యునాని ,హెూమియో, సిద్ధ, మరియు ఫిజియోథెరపీ క్లినిక్లు, తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడతాయి, మరియు ప్రతి హాస్పిటల్ ఐపి ,ఓపి, ఓటి, రిజిస్టర్స్, కేసు షీట్స్ మెయింటెన్ చేయాలి ,ప్రతి మూడు నెలలకి ఒకసారి జిల్లా వైద్యాధికారికి నమోదు ఐన వ్యాధులు పట్టిక పంపాలి, జిల్లాలో అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్స్ లో లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారి మీద కఠిన చర్యలు తీసుకొనబడును,జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యాధికారి డిస్టిక్ టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు, ఈ కమిటీ ద్వారా ప్రతి ఒక్క హాస్పటల్ ని తనిఖీ చేయాలని తెలియజేయడం జరిగినది, ప్రతి హాస్పిటల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్. జె .వి .ఎల్ శిరీష, డాక్టర్ .రవిబాబు డి .సి. హెచ్ .ఎస్. డాక్టర్ సుకృత, డాక్టర్ రాజకుమార్ ,డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ %ం% , ప్రోగ్రాం ఆఫీసర్స్ ఐ.ఎం.ఏ. ప్రెసిడెంట్స్ డాక్టర్. ఏ. భాస్కరరావు రంగారావు, సుదర్శన్ మరియు డాక్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## పలువురికి ఆదర్శంగా ఫ్యామిలీ గెట్ టుగెదర్

ప్రజాజ్యోతి - ఏన్కూర్. ప్రతి మనిషి జీవితంలో కుటుంబం అనేది ముఖ్యమైన భాగం.నవ నాగరిక ప్రపంచంలో రెండు కుటుంబాలు కాదు కదా రెండు మనసులు కూడా కలిసి జీవించ లేని పరిస్థితి నెలకొంది.డబ్బు



సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలకరించుకునే సమయం చిక్కడం లేదంటే మనకుటుంబాలు ఎంతగా విచ్ఛిన్నమయ్యాయో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసి మెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరు నాడే వేరుకాపురాలు పెట్టుకొని జంటలుగా ఒంటరై పోతున్నారు. దీంతో సలహాలిచ్చే పెద్ద దిక్కులు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు దూరం కావడం, కనీసం మనసులోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో మనకు నిత్యం కనిపించే దృశ్యం. కుటుంబంతో కలసి మనుగడ సాగించడంలోని గొప్పతనం ఏమిటంటే మనని మనం ఎవరికీ పరిచయం చేసుకోవలసిన అవసరం లేకుండా జీవితం గడపడమే, అంటే కుటుంబవ్యవస్థకు అంత ప్రాధాన్యత ఉంది. అలాంటి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కాకుండా కాపాడు కోవలసిన అవసరం ఎంతైనా ఉంది. మళ్లీ ఉమ్మడి కుటుంబాలకు జీవం పోయాల్చిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా ఈ రోజు ఏన్కూరు మండలం, నాచారం గ్రామానికి చెందిన స్వర్గీయ బానోతు కాగ్గి మరియు రక్లి కుటుంబానికి చెందిన సుమారు 180 మంది కుటుంబ సభ్యులు ఒకే చోట చేరి, పలువురికి ఆదర్శంగా నిలిచారు.వృత్తి రీత్యా పోలీసులుగా,డాక్టర్, లాయర్, టీచర్, వ్యాపారులుగా, సినిమా ఆర్టిస్టులుగా, వ్యవసాయదారులుగా దేశ విదేశాలలో పలురంగాల్లో స్థిరపడ్డారు. అయినప్పటికీని కుటుంబం కోసం ఏడాదిలో రెండు రోజులపాటు సమయాన్ని కేటాయించి తమ పిల్లలు, పెద్దలు, కుటుంబ సభ్యులతో ఒకచోట చేరి, తమ అనుభవాలను పంచుకున్నారు. ముందుగా పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి బంధాలకు ఉన్నటువంటి గొప్పతనాన్ని గురించి పిల్లలకు వివరించారు.ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఒకరి కష్టసుఖాలను మరొకరు పంచుకుంటూ మీకు ఆపద వచ్చినప్పుడు అండగా మేమున్నాము అని ధైర్యాన్ని ఇస్తూ కలిసిమెలిసి సుఖసంతోషాలతో జీవించడమే వసుదైక కుటుంబం అని నిరూపించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించిన ప్రముఖులు కొందరు ప్రశంసలతో అభినందించారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలో ఫీజులు నియంత్రించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ డిమాండ్

ముదిగొండ మే 29(ప్రజా జ్యోతి) అనుమతులు లేకుండా అడ్మిషన్ చేస్తున్న ప్రవేట్ పాఠశాలపై తగినచర్యలు తీసుకొని ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ముదిగొండ ఇన్చార్జ్ తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం వినతపత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 విద్య హక్కు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ, బిసి విద్యార్థులకు 25% ఉచిత విద్యను అందించాలన్నారు.వచ్చే నెలలో విద్యా ను ం వ తు ్సం ం ప్రారంభమవుతుందని,ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టే విధంగా ఫీజులలో నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చే అమలు చేయాలన్నారు. మండలంలో అనుమతులు లేకుండా కొన్ని ప్రవేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అడ్మిషన్ చేయడమే కాకుండా రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం,భారీ



మొత్తంలో వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫీజులు వసూలు చేయటంలో ప్రైవేటు విద్యాసంస్థలు అడ్డు అదుపు లేకుండా పేచ్చిమీరి పోతున్నారన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులను జలగల పిడుస్తున్నారని ఆయన విమర్శించారు. ఈసంవత్సరం పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థుల దగ్గర నుండి స్టడీస్ సర్టిఫికెట్,టిసి ఇవ్వటానికి అధిక శాతం ఫీజు వసూలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విద్య హక్కు చట్టాన్ని అమలు చేయని,నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ప్రైవేటు పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాలలో యూనిఫామ్,,నోట్ బుక్స్ విక్రయాలను నిషేధించాలని పోనుకుల సుధాకర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు: జిల్లా కమిటీ సభ్యుడు బోడ వెంకట్, మండల నాయకులు బోళ్ల నాగరాజు,నాగచైతన్య, టి చరణ్,జాకీర్ హుస్సేన్,గురుబ్రహ్మాచారి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు

కూసుమంచి మే 29 ప్రజా జ్యోతి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం కూసుమంచి మండల వనరుల కేంద్ర లో బుధవారం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లయ్య పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడక ముందు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ గా ఉన్న మన సంఘం రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ గా అవతరించి ఈనాటితో పది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు. ఉపాధ్యాయులకు తొమ్మిది సంవత్సరాల నుండి ప్రమోషన్లు, ఆరు సంవత్సరాల నుండి బదిలీలు లేక తీవ్ర అసంతృప్తితో ఉన్నారని టీచర్స్ బదిలీలు, ప్రమోషన్లు షెడ్యూల్ను వెంటనే ప్రకటించి, హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం టెట్ లేకుండా ప్రమోషన్స్ టీచర్ల బదిలీలు




జరపాలని డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న డిఏలు, పి.ఆర్.సి అరియర్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని.పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు ,మన ఊరు మనబడి పాఠశాలల కింద మంజూరైన గ్రాంట్లను వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయ ఖాళీలను డీఎస్సీలో నింపేంత వరకు విద్యా వాలంటీర్లను నియమించలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు ప్రతినెల 01న చెల్లించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా బాధ్యులు రాంకోటి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవేందర్, శంకర్ మండల నాయకులు వీరన్న, యాకయ్య ,బాబురావు, భద్రు నాగేందర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన కొనుగోలుపై రైతులకు అవగాహన

### కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర

కూసుమంచి మే29 ప్రజా జ్యోతి కూసుమంచి మండలంలోని గురువాయిగూడెం పోచారం గ్రామాలలో రైతులకు నకిలీ విత్తనాల అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ విత్తనాలను తప్పనిసరిగా లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద నుండి మాత్రమే



తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలను విక్రయిస్తున్నట్లయితే అటువంటి సమాచారాన్ని వెంటనే మండల వ్యవసాయ అధికారికి లేదా పోలీసు శాఖ వారికి తెలియజేయాలని సూచించారు. రైతులు విత్తనాలు కొన్న బిల్లును కాళీ ప్యాకెట్లను పంట కలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని సూచించారు. అదేవిధంగా పత్తి గింజలు విత్తుకోవాలంటే తగిన వర్షపాతం అనగా 60 మిల్లీమీటర్ల వర్షపాతం వచ్చిన తర్వాత మాత్రమే పత్తి గింజలను విత్తుకోవాలని లేదంటే భూమిలోని వేడికి గింజలు సరిగా మొలకెత్తవని సూచించారు. అనంతరం పచ్చి రొట్టె ఎరువుల వలన కలిగే ప్రయోజనాలు, వరి పత్తి మరియు మిరప సాగులో మెళకువలు, ఎరువుల యజమాన్యం మొదలగు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి, ఏఈవోలు ప్రియాంక సాయిరాం ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన విత్తనాలే కొనుగోలు చేయాలి

### కూసుమంచి మండలం వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి

కూసుమంచి మే29 ప్రజా జ్యోతి వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన విత్తనాలే కొనుగోలు చేయాలని కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి



తెలిపారు. బుధవారం ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో రైతుల విత్తనాలు కొనుగోలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానాకాలం సీజన్ ప్రారంభమైనందును రైతులు విత్తనాలు ఎంపిక విత్తనాలు కొనేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు. రైతులు విత్తనాలను వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు డీలర్ వద్ద విత్తనాలకు సంబంధించిన రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి .విత్తన్న ప్యాకెట్లు బిల్లును భద్రంగా దాచుకోవాలి .లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలు కొనుగోలు చేయరాదని రైతులకు సూచించారు.

## సొసైటీ ద్వారా రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు.

### ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి.

ముదిగొండ మే 29(ప్రజా జ్యోతి) సొసైటీ ద్వారా రైతులకు పచ్చిరొట్టె విత్తనాలను పంపిణీ చేస్తున్నామని ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి చెప్పారు. ముదిగొండ సొసైటీ కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వము అందిస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ముదిగొండ సొసైటీలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు



అందుబాటులో ఉన్నాయన్నారు.పచ్చిరొట్ట విత్తనాలు జీలుగు,జనుము విత్తనాలు పంట భూముల భూసారం పెంచుకునేందుకు రైతులు ఉపయోగించుకోవాలన్నారు.జీలుగు 30 కేజీల బస్తా రూ1116 ,జనుము,40 కేజీల బస్తా రూ1448 ధర ఉందని,పచ్చిరొట్ట విత్తనాలు కావాల్సిన రైతులు తమ పొలం పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ తో,స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి కూపన్ తీసుకొని సొసైటీలో విత్తనాలను పొందవచ్చున్నారు. ప్రభుత్వం రైతులకు అవసరమైన విత్తనాలను అందజేస్తుందని,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సొసైటీ చైర్మన్ యలగొండస్వామి అన్నారు.

## మోడీ ప్రచారంలో జిల్లా నాయకులు

మహబూబ్నగర్, ప్రజా జ్యోతి (ప్రతినిధి)మే 29
మహబూబ్నగర్ జిల్లా మరియు తెలంగాణ రాష్ట్రం బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు అందరూ మోడీకి సంఘీభావంగా ఎన్నికల ప్రచారంలో



వారణాసి లోక్ సభ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగి నియోజకవర్గం వికారాబాద్ జిల్లా మిట్ట పరమేశ్వర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ నియోజకవర్గం మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి %ఌ% విక్రం రెడ్డి మాజీ రైల్వే బోర్డు నెంబర్ ఉమ మహబూబ్ నగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు పి .తిరుపతిరెడ్డి (ఎక్స్ ఆర్మీ ) మహ్మదాబాద్ మండల్ మరియు రాష్ట్ర నాయకులు మరియు సీనియర్ నాయకులు తెలంగాణ బిజెపి నాయకులు ఇట్టి ప్రచారంలో పాల్గొనడము జరిగింది.

## జడ్చర్ల ప్రజా నాయకుల గుప్పిట్లో బాలనగర్ మండల ప్రభుత్వ భూమి

ప్రజా జ్యోతి (ప్రతినిధి )మే 29
మహబూబ్నగర్ జిల్లా బాల్ నగర్ మండలం చింతకుంట గ్రామపంచాయతీ ఎర్రకుంట తండా గ్రామ వాసవిలు చింతకుంట వాసులు కేతిరెడ్డిపల్లి గ్రామ శివారులో గల భూమి సర్వే నెంబర్ 270 /4/2/2/2. 270/45 లో చెరువు కుంట ఏ టు-03 గుంటలో పట్టాదారుడు జడ్చర్ల ఎమ్మెల్యే అనుచరుడు తూడి అనిల్ రెడ్డి తండ్రి పుల్లారెడ్డి నివాసము జడ్చర్ల వారు మట్టితో పూజ చేసి ఏ టు-03 గుంటల ప్రభుత్వ భూమి కి ఫ్రీ కాస్ట్ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసి ఇతరులకు అమ్మడం జరిగింది ఇరిగేషన్ అధికారులు మరియు మైనింగ్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోగలరు మైనింగ్ అధికారులకు గతంలో కంప్లీట్ చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు కాబట్టి దయచేసి మైనింగ్ అధికారులను మూడు మీటర్ల మట్టి అక్రమంగా ఏ 6-28 గుంటలలో నింపినందుకు మైనింగ్ చట్టం ప్రకారం పెనాల్టీ వేసి అనిల్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోగలరు రెవెన్యూ అధికారులు వెంటనే చెరువు సర్వే చేసి ప్రభుత్వ భూమి ఏ 2-03 గుంటల ఫ్రీ కాస్ట్ కాంపౌండ్ వాల్ తొలగించి ఇట్టి ప్రభుత్వ స్థలానికి ముఖ్యులైన వారిపై రెవెన్యూ చట్టం ప్రకారం చర్య తీసుకోగలరని మనవి అని మండల వాస్తవ్యులు చుట్టుప్రక్కల గ్రామా ప్రజలు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.


# ఇబ్రహీంపల్లి లో సమస్యలను పరిష్కరించండి

- గ్రామంలో సమస్యలను పట్టించుకోని అధికారులు
- మిషన్ భగీరథ నీళ్ల,అండర్ డ్రైనేజీల సమస్య అని చెప్పిన చూద్దాం అనే సమాధానం
- ఇంటి టాక్స్ లు ప్రతి సంవత్సరం నాలుగు లక్షల రూపాయలకు పైగా వసూళ్లు
- గ్రామానికి నా సొంత డబ్బులు 70 వేల రూపాయలు పెట్టాను నేనేం చేయాలి అంటున్న సెక్రెటరీ
- వెంటనే అధికారులు స్పందించి ఉన్న సమస్యలు పరిష్కరించాలంటున్న కాలనీవాసులు

చేవెళ్ల మే 29(ప్రజా జ్యోతి):
చేవెళ్ల మండలం ఇబ్రహీంపల్లి గ్రామానికి అనుబంధమైన జాజుగుట్ట కాలనీలో అనేక సమస్యలు అనే విషయాన్ని కాలనివాసులు ప్రజా జ్యోతి ప్రతినిధి మాట్లాడుతూ.....మిషన్ భగీరథ ఇంటింటికి నల్ల కనెక్షన్లు ఇచ్చినప్పటి నుండి ఎన్నడు కూడా సరిగా నీళ్లు రావడం లేదని,ఎని సార్లు వాటర్ మెన్ ను అడిగిన ఆ డిపార్ట్ మెంట్



లో పని చేసే అధికారులను అడిగిన ఇక్కడ ప్రాబ్లం ఉంది అక్కడ ప్రాబ్లం ఉంది ఈ కాలనీ గడ్డ పైన ఉంది కాబట్టి నీళ్ళు సరిగ్గా ఎక్కడం లేదని ఏదో ఒక సమాధానం చెప్పి తప్పించుకుంటున్నారే తప్ప నీళ్ల సమస్యను పరిష్కరించడం లేదని,ఏమి చేయలేని పరిస్థితిలో ఇండ్లలో బోర్లు ఉన్న వారిని బ్రతిమలాడుకోని కాలం వెళ్ళదీస్తున్నామని,అండర్ డ్రైనేజీలు నిండి అక్కడక్కడ లీకై కంపు కొడుతుంటే ముక్కు మూసుకొని నడవవలసిన పరిస్థితి ఉందని,స్తంభాలకు ఉన్న లైట్లు ( వీధి దీపాలు ) గత 15 రోజుల కిందట భారీ ఈదురుగాలులతో వీయడంతో కొన్ని స్తంభాల లైట్లు తెగిపడి స్టార్ కనెక్షన్ వైర్ల మీద వేలాడుతున్నాయని,అవి ఎప్పుడు కింద పడతాయో ఎవరి మీద పడతాయో అనే భయంతో దూరం నుంచి



నడుస్తున్నామని,గ్రామ కార్యదర్శి ని అక్కడికి పిలిపించి చూపించామని ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఎలాంటి కంచె ఏర్పాటు చేయకుండా అలాగే గాలికి వదిలేశారని,ప్రతి సంవత్సరం ఇంటి టాక్స్లుగా వసులు చేసిన డబ్బులు ఏం చేస్తున్నారని, రాజకీయ నాయకులు మా కాలనీ కి ఎన్నికల సమయంలో వచ్చినప్పుడు సమస్యల కోసం చెప్తే ఏవేవో పేకుడు మాటలు చెప్పి ఓట్లు వేయించుకుంటారు తప్ప సమస్యలు పరిష్కరించడం లేదని మండి పడుతున్నారు.వెంటనే మా సమస్యలను పై అధికారులు రాజకీయ నాయకులు పరిష్కరించాలని కోరారు.ఈ విషయంపై గ్రామ సెక్రెటరీ వివరణ కోరగా.... గ్రామానికి ఇన్చార్జిగా ఉన్న ఎమ్మార్వో దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లారా అని అడగగా లేదు అనే సమాధానం ఇచ్చాడు.ఈ గ్రామంలో ఇప్పటికే నేను నా సొంత డబ్బులు 75 వేల రూపాయలు ఖర్చు పెట్టాను ఇంకా నా డబ్బులు నాకే రాలేవు స్తంభంపై వేలాడుతున్న లైట్లను తీయాలంటే పెద్ద నిచ్చెన కావాలి ఆ నిచ్చెనకు పదిహేను వందల రూపాయలు నా దగ్గర లేవు,అండర్ డ్రైనేజీ వాటర్ ఎక్కడ లీక్ అవుతుందో ఫోటో పెట్టమనండి చూస్తా,ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఒక బుడ్డి కాలిపోయింది దానికి పదివేల రూపాయలు ఖర్చు అవుతుందని విద్యుత్ డిపార్ట్మెంట్ వారు అంటున్నారు అంటూ వారి వివరణగా తెలిపారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేక అర్ధవార్షిక సమావేశం

హైదరాబాద్ మే 29, (ప్రజా జ్యోతి)
బ్యాంక్ నగర అధికారిక భాషా అమలు సమితి (బ్యాంక్ %ఌ% ఇన్సూరెన్స్), 2024-25 సంవ



త్సరానికి హైదరాబాద్ మొదటి అర్ధ సంవత్సరం సమావేశం మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్థానిక ప్రధాన కార్యాలయం, హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ సమావేశా నికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమా ర్ అధ్యక్షత వహించారు. అని ర్బన్ కుమార్ బిస్వాస్, డిప్యూ టీ డైరెక్టర్ (ఇంప్లిమెంటేషన్), హోం మంత్రిత్వ శాఖ, రాజేష్ మహానా జనరల్ మేనేజర్ - రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డా. కె.వి.ఎస్. ప్రసాద్ జనరల్ మేనేజర్, నాబార్డ్ (ఆంధ్రప్రదే శ్), శ్రీ ఓం నారాయణ శర్మ, చీఫ్ జనరల్ మేనేజర్-స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్థానిక ప్రధాన కార్యాలయం, అమరావతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టిఓఎల్ఐసి సభ్య కార్యదర్శి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (అధికారిక భాష)అజయ్ కు మార్ తివారీ స్వాగత ప్రసంగం తో సమావేశం ప్రారంభమైంది. ముఖ్యఅతిథికి, ప్రముఖులకు, సభ్యులకు స్వాగతం పలికి స భా ఎజెండాను సమర్పించారు. గత అర్ధసంవత్సర సభ నుంచి జరిగిన కార్యక్రమాలను ఆయ న సవివరంగా వివరించారు. ఈ క్రమంలో సభ్యుల కార్యాల యాల్లో అధికార భాష అమలు తీరుపై సమీక్షించారు. రాజేష్ కుమార్, చీఫ్ జనరల్ మేనేజర్ %ఌ% బ్యాంక్ టాలిక్ ప్రెసిడెంట్ అన్ని సభ్య కార్యాలయాలకు మార్గనిర్దేశం చేశారు. రాజా భాషా అమలులో వేగాన్ని కొన సాగించడానికి, నిరంతర పురో గతిని సాధించడానికి వారిని ప్రేరేపించారు. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ హిందీ అమలు కో సం మన ఆలోచనలు, ఆలోచ నా ధోరణిని మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు. వచ్చే అర్ధ సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై చర్చించి, గత అర్ధ సంవత్సరంలో సభ్యుల కార్యా లయాల్లో టాలిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ హిందీ పో టీల్లో విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులతో సత్కరించా రు. ఈ క్రమంలో రాజా భాషా షీల్డతో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు సభ్యుల కా ర్యాలయాలను సత్కరించారు. దీని కింద రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (అమరావతి), లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, నేషనల్ హౌసింగ్ బ్యాంక్, ఎస్ఐడిబిఐ, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బ రోడా, యూనియన్ బ్యాంక్ ఆ ఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, నాబార్డ్- తెలంగాణ హిందీలో ఉత్తమ ప్రదర్శనకు అవార్డు పొందాయి. డిప్యూటీ డైరెక్టర్ బిస్వాస్ తన ప్రసంగంలో అధి కార భాషా అమలుకు సంబం ధించిన రికార్డుల నిర్వహణ గురించి సభ్యుల కార్యాలయా లు తెలుసుకోవాలని సూచిం చారు. అధికార భాషకు సంబం ధించిన డేటా విషయంలో సీరి యస్ గా ఉండాలన్నారు.

## బిజెపిని ఓడించేందుకే కాంగ్రెస్‌తో పొత్తు

మొదటిపేజీ తరువాయి..



దీనికి చరమ గీతం జజపాడడం కోసమే కాంగ్రెస్ పార్టీతో ఆప్ పొత్తు పెట్టుకుందని ఆయన తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీతో ఆప్ పొత్తు శాశ్వతంగా ఉండదని ఈ సందర్భంగా కేజ్రీవాల్ కుండ బద్దలు కొట్టారు. బుధవారం మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో కేజ్రీవాల్ మాట్లాడారు. జూన్ 4వ తేదీన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో వెలువడ నున్నాయని.. అందులో ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తుందని కేజ్రీవాల్ ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు ఢిల్లీలోని 7 లోక్‌సభ స్థానాల్లోనే కాంగ్రెస్ పార్టీతో తమ పార్టీ పొత్తు పెట్టుకుందని గుర్తు చేశారు. పక్కనే ఉన్న పంజాబ్‌లో మాత్రం ఆప్, కాంగ్రెస్ పార్టీలు ప్రత్యర్థి పార్టీలుగానే బరిలో నిలిచామని ఆయన వివరించారు. దేశాన్ని రక్షించడం కోసం.. బీజేపీని ఓడించడం కోసమే కాంగ్రెస్, ఆప్‌లు కలిసి ఒక అభ్యర్థిని బరిలో దింపామని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. అయితే పంజాబ్‌లో బీజేపీకి మనుగడ లేదన్నారు. అలాగే ఢిల్లీ మద్యం కేసు.. మనీ లాండరింగ్ వ్యవహారంలో తాను డిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదన్నారు. అయితే తాను సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ మాత్రమే కోరుకుంటుందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇక బీజేపీ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తే మాత్రం దేశంలో ప్రముఖ రాజకీయ నేతలంతా జైళ్లలోకి వెళ్లడం ఖాయమన్నారు. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే పుతిన్ సారథ్యంలో రష్యాలో పరిస్థితి ఎలా ఉందో.. దాదాపు అదే పరిస్థితి భారత్‌లో వస్తుందన్నారు. రోవైపు తన పార్టీ నేతలు సత్యంద్ర జైన్, మనీష్ సిసోడియాలు బీజేపీలో చేరితే వెంటనే బెయిల్ లభిస్తుందంటూ ఆ పార్టీ నేతల నుంచి సందేశాలు వెళ్లినట్లు తన వద్ద సమాచారం ఉందన్నారు. ఇక సీఎం కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ ఘటనపై స్పందించేందుకు కేజ్రీవాల్ నిరాకరించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే మాత్రం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ రాజకీయ జీవితం ముగిసిపోతుందని కేజ్రీవాల్ పునరుద్ఘాటించారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే అమిత్ షా ప్రధాని అవుతారని.. అలాగే యూపీ సీఎం పోస్ట్ నుంచి యోగి ఆదిత్యనాథ్ దిగిపోతారంటూ వివిధ వేదికల మీద నుంచి కేజ్రీవాల్ ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే.

## ఫోన్‌ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ

మొదటిపేజీ తరువాయి..

సంచలనాత్మక విషయాలు బయట పడుతున్నాయని.. ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. తప్పు చేస్తే జైలుకు పంపిస్తామని రేవంత్ చెప్పారని.. ఇన్ని సంచలన విషయాలు బయటకు వస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్‌పై దర్యాప్తు, విచారణ అన్నారు.. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పత్రాల లీక్‌పై చర్యలు అన్నారు.. డ్రగ్స్‌పై చర్యలన్నారు.. ఏవీ పట్టించుకోవడం లేదని రేవంత్ సర్కార్ తీరును లక్ష్మణ్ తూర్పారబట్టారు.పోలీసు అదికారులు కేసీఆర్ ప్రమేయంతోనే జరిగిందని చెప్పారని.. వాంగ్మూలంలో స్పష్టంగా పేర్కొన్నారని లక్ష్మణ్ గుర్తు చేశారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఒక మాఫియాను నడిపించారని వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రయోజనాల కోసం నాయకులు, ఇతర వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేశారని లక్ష్మణ్ విమర్శించారు. చివరికి జడ్జిల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు అరెస్ట్ అయిన అధికారులు చెబుతున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితుడిగా ఉన్న సీఎం రేవంత్.. ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని లక్ష్మణ్ ప్రశ్నించారు. ఢిల్లీ ఒత్తిళ్లకు లొంగిపోయారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అక్రమ సంపాదన డబ్బులను తరలించేందుకు పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేశారంటూ లక్ష్మణ్ విమర్శించారు. కేసీఆర్, ఆయన అల్లుడు హరీష్ రావుల పేర్లను పోలీసు అధికారులు తమ వాంగ్మూలంలో చెప్పారని లక్ష్మణ్ ఉటంకించారు. వామపక్ష తీవ్రవాదానికి సంబంధించిన డేటాను కూడా ధ్వంసం చేశారన్నారు. దేశ భద్రతకు విఘాతం కలిగించేలా చేశారని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి తమ పార్టీ హై కమాండ్ ఒత్తిడికి లొంగారా? అందుకే ఫోన్ ట్యాపింగ్‌పై చర్యలు తీసుకోవడం లేదా? అని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడేనని.. ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందన్నారు బీజేపీ ఎంపీ. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం ఫేక్ సినిమా డ్రామా అని తాను ముందే చెప్పానన్నారు. లిక్కర్ కేసులో కవితను గట్టెక్కించేందుకు ఎమ్మెల్యేల కేసు బయటకు తీసుకొచ్చారన.. దారుణమైన స్థితికి కేసీఆర్ దిగజారాడని లక్ష్మణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర పాటగా అందె శ్రీ పాటను స్వాగతిస్తున్నామని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రకటించారు. అందె శ్రీ పాట విషయంలో తమకు ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు. ఒక గొప్ప పాటను అందె శ్రీ రాశారని కొనియాడారు. కేసీఆర్ అరాచకాలు ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయని.. ఎంపీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ డబుల్ డిజిట్ వస్తుందని లక్ష్మణ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాల తరువాత తెలంగాణ రాష్ట్రంలో అనేక రాజకీయ మార్పులు రాబోతున్నాయన్నారు. ఐదేళ్లు కాంగ్రెస్ కొనసాగాలని ప్రజాస్వామ్య వాదిగా కోరుకుంటున్నానని.. సీఎం రేవంత్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లక్ష్మణ్ అన్నారు.

### వికసిత భారత్.. వికసిత బెంగాల్ కూడా
## ముఖ్యమే

మొదటిపేజీ తరువాయి..

ఒడిశా, పంజాబ్ వెళ్తున్నాను. గురువారం సాయంత్రంతో ప్రచారం ముగుస్తుంది. ఇవాళ మీ నుంచి వచ్చిన స్పందన చూస్తుంటే మీ ఆశీస్సులు నావెంటే ఉన్నాయని బలంగా నమ్ముతున్నాను' అని ప్రజలను ఉద్దేశించి మోదీ అన్నారు. 'వికసిత్ భారత్' దిశగా ఇండియా పయనం సాగిస్తోందని, అందుకోసం వికసిత్ బెంగాల్



చాలా కీలకమని చెప్పారు. ఇది సాధ్యం కావాలంటే ఇదే విజన్ ఉన్న ఎంపీలను గెలిపించుకోవాలని, తద్వారా తమకు ఆశీస్సులు అందించాలని ప్రధాని కోరారు. బుజ్జగింపు రాజకీయాల కోసం తృణమూల్ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగంపై దాడి చేస్తోందని ప్రధాని మండిపడ్డారు. ఓబీసీల హక్కులను ఊడలాక్కుని ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలనుకుంటోందనన్నారు. ఓబీసీ సర్టిఫికెట్లను కోల్‌కతా కోర్టు రద్దు చేసిందని, జూన్ 1న వికసిత్ బెంగాల్‌కు ప్రజల ఓట్లే కీలకమని చెప్పారు. బెంగాల్ ప్రజలకు ఉద్దేశించిన అవకాశాలను చొరబాటుదారుల పరం కానున్నాయని మోదీ హెచ్చరించారు. సీఏఏను టీఎంసీ ఎందుకు టీఎంసీ వ్యతిరేకిస్తోందని ప్రశ్నించారు. చొరబాటుదారులకు ఇక్కడ సుస్థిరస్థానం కల్పించాలనే ఆలోచనే ఇందుకు కారణమని మోదీ వివరించారు.

## తిరిగి జైలుకే..

మొదటిపేజీ తరువాయి..

అర్థమైనది కాదు. ఇప్పుడు సీఎం కేజ్రీవాల్ జూన్ 2న లొంగిపోవాల్సి ఉంటుంది. మే 10న జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. జూన్ 2న తీహార్ జైలులో లొంగిపోవాలని కోరారు. మే 17న పీఎంఎల్ఏ కేసులో అతని అరెస్టు చట్టబద్ధత పై సవాలు చేస్తూ ఈడీపై ధర్మాసనం తన తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం, సుప్రీంకోర్టులోని మరో బెంచ్ కూడా కేజ్రీవాల్ పిటిషన్‌ను విచారించడానికి నిరాకరించింది. సీజేఐ డీవై చంద్రచూడ్‌ను సంప్రదించాలని కోరింది. అరవింద్ కేజ్రీవాల్ అకస్మాత్తుగా ఆరేడు కిలోల బరువు తగ్గినందున అనేక వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్ వ్యవధిని ఏడు రోజులు పొడిగించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. తిరిగి జైలుకు వెళ్లేందుకు కోర్టు నిర్దేశించిన జూన్ 2న కాకుండా జూన్ 9న లొంగిపోవాలని కేజ్రీవాల్ మే 26న దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. అతని బరువు ఆరేడు కిలోల వరకు తగ్గిందని, అతని కీటోన్ స్థాయి చాలా ఎక్కువగా ఉందని, ఇది తీవ్రమైన కిడ్నీ, గుండె జబ్బులు, క్యాన్సర్‌కు కూడా సూచిక అని పిటిషన్‌లో పేర్కొంది. ముఖ్యమంత్రికి పీఈటీ-సీటీ స్కాన్‌తోపాటు కొన్ని వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. మే 10న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జూన్ 1వ తేదీ వరకు అంటే 21 రోజుల వరకు కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దాని ప్రకారం జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. ఎక్సైజ్ పాలసీ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. జూన్ 2న కేజ్రీవాల్ లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. దీనికి ఒకరోజు ముందుగా ఏడో, చివరి దశ ఓటింగ్ జరగనుంది. ఢిల్లీలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో ఈడీ కేజ్రీవాల్ పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీని నిందితుడిగా చేర్చింది. ఈ కుంభకోణంతో ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు, పార్టీకి సంబంధం ఉందని ఈడీ కోర్టుకు తెలిపింది. ఈ కుంభకోణంలో ప్రధాన కుట్రదారు అరవింద్ కేజ్రీవాల్ అని, ఇందులో ఇతర ఆప్ నేతలు, ప్రైవేట్ వ్యక్తులు కూడా ఉన్నారని ఈడీ ఆరోపించింది.

## నేటితో ముగియనున్న చివరిదశ ఎన్నికల ప్రచారం

మొదటిపేజీ తరువాయి..


వారణాసి కూడా ఉంది. ఈ క్రమంలో ప్రచారం ముగిసిన వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ కన్యాకుమారిలో సేదదీరనున్నారు. మోడీ సందర్శనను పురస్కరించుకుని కన్యాకుమారిలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి.
ఆయన భద్రత కోసం 2,000 మంది పోలీసులు, వివిధ భద్రతా ఏజెన్సీలతో మోహరించనున్నారు. స్వామి వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేసేందుకు ప్రధాని మోడీ గురువారం కన్యాకుమారి రానున్నారు. 2019లో కూడా ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం ప్రధాని మోడీ కేదార్‌నాథ్ గుహలో ధ్యానంలో కూర్చున్నారు. మే 30న లోక్‌సభ ఎన్నికల ప్రచారం పరిసమాప్తం అయిన సందర్భంగా ప్రధాని మోడీ వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేస్తారని బిజెపి నాయకులు తెలిపారు. మే 30 సాయంత్రం నుంచి జూన్ 1వ తేదీ సాయంత్రం వరకు ధ్యాన మండపం వద్ద 45 గంటల పాటు ధ్యానం చేస్తారని వారు తెలిపారు. ప్రఖ్యాత హిందూ ధర్మ ప్రచారకుడు, సాధువు స్వామి వివేకానంద ఈ ధ్యాన మండపంలోనే భారత మాత గురించి తన దార్శనికతను పొందారని ప్రజలు విశ్వసిస్తారు. మోడీ కన్యాకుమారి సందర్శనను పురస్కరించుకుని భద్రతను కట్టుదిట్టం చేశారు.
రాక్ మెమోరియల్, బోట్ జెట్టీ, హెలిప్యాడ్, ప్రభుత్వ అతిథి గృహం వద్ద భద్రతా ఏర్పాట్లను తిరునల్వేలి రేంజ్ డిఐజి ప్రవేష్ కుమార్, ఎస్పి ఇ సుందరవదనం బుధవారం పర్యవేక్షించారు. ప్రధానికి చెందిన ప్రత్యేక భద్రతా బృందం కూడా ధ్యాన మండపం చేరుకుని భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేసింది. హెలికాప్టర్ ల్యాండింగ్ పరీక్షలను కూడా జరిపింది. అంతర్జాతీయ పర్యాటక పటంలో ఉన్న కన్యాకుమారి, చుట్టుపక్కల దాదాపు 2,000 మంది పోలీసు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను చేపట్టారు.



### సుమారు 1200 మంది
## ఫోన్లట్యాప్

మొదటిపేజీ తరువాయి..

పాల్పడినట్టు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ పర్యవేక్షణ కోసం 17 కంప్యూటర్లను వినియోగించామని, 56 మంది ఎస్‌వోటీ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ట్యాపింగ్ ఆపేయాలని ప్రభాకర్‌రావు నుంచి ఆదేశాలు అందినట్లు చెప్పారు. ఆయన రాజీనామా చేసే ముందు రికార్డులన్నీ ధ్వంసం చేయాలని సూచించినట్లు తెలిపారు. రికార్డులు ధ్వంసం చేసి కొత్తవాటిని అమర్చామని పేర్కొన్నారు. ధ్వంసం చేసిన ఆధారాలను నాగోలు, మూసారాంబాగ్ వద్ద మూసీ నదిలో పడేసినట్లు వెల్లడించారు. సీడీఆర్, ఐడీపీఆర్ డేటా మొత్తం కాల్చేసినట్లు పేర్కొన్నారు. ఫార్మాట్ చేసిన ఫోన్లు, పెన్‌డ్రైవ్‌లను బేగంపేట నాలాలో పడేసినట్లు తెలిపారు.

## ప్రజ్వల్ రేవణ్ణ ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ

బెంగళరూరు,మే29: అత్యాచారం కేసులో పలువురు మహిళలపై లైంగిక దాడి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న హాసన్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను బెంగళూరులోని ప్రత్యేక కోర్టు తిరస్కరించింది. ప్రజ్వల్ తరుపున న్యాయవాది అరుణ్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది .ఈ పిటిషన్లపై అభ్యంతరాలను దాఖలు చేయాలని కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ను కోర్టు కోరింది. కాగా ప్రజ్వల్‌ని బెంగళూరు విమానాశ్రయానికి రాగానే అరెస్టు చేస్తామని కర్ణాటక హోంమంత్రి జి పరమేశ్వర తెలిపారు. . జర్మనీలోని మ్యూనిచ్ నుంచి ÷÷-లట్ టికెట్ బుక్ చేసుకున్న ప్రజ్వల్ శుక్రవారం తెల్లవారుజామున బెంగళూరుకు చేరుకుంటారు. ప్రజ్వల్‌పై ఇప్పటి వరకు రెండు లైంగిక వేధింపుల కేసులు నమోదయ్యాయి. ప్రజ్వల్ రేవణ్ణపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలపై సిట్ విచారణ జరుపుతోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967